శ్రీకాళహస్తీశ్వర శతకము
రూ॥40/-
పేజీలు:48

నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిలిప్రసాద్ భవన్, బండ్లగూడ (నాగోల్),
హైదరాబాద్-68. ఫోన్: 040-29884453/54
E-mail: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
బ్యాంక్ స్ట్రీట్(అబిడ్స్),హిమాయత్‌నగర్,
కొండాపూర్, బండ్లగూడ(నాగోల్)- హైదరాబాద్
హన్మకొండ.

www.prajapaksham.in

ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★

శనివారం | 25-05-2024 | మహబూబ్‌నగర్ | సంపుటి 07, సంచిక: 174 | Published from: Mahabubnagar, Hyderabad, Khammam, Karimnagar | పేజీలు: 8+8 | వెల రూ. 5.00

పార్టీల భవిష్యత్తు నిర్ణయంలో 'బీహార్' కీలకం

మనేకాగాంధీకి ఈసారి కష్టమే

పట్టభద్రుల ఓట్ల కోసం పార్టీలు కుస్తీ

పాలస్తీనాపై యుద్ధం ఆపండి

లోపలి పేజీల్లో...

ప్రధాని మోదీకి అధికార పిచ్చి

- వందేళ్ల వయసు వరకు అధికారంలో ఉండాలనుకుంటున్నారు
- పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు ఇండియాకే అనుకూలం
- 'వరి' వద్దన్న కెసిఆర్‌కు వ్యవసాయంపై మాట్లాడే హక్కు లేదు
- దొడ్డు వడ్లకు రూ.500 బోనస్‌ను రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించాలి
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

ప్రజాపక్షం/హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన పదేళ్ళు అవుతున్నా విభజన హామీలు, ఎన్నికల హామీలో ఏ ఒక్కటీ కూడా కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అమలు చేయలేదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్‌ఎ కూనంనేని సాంబశివరావు విమర్శించారు. రాష్ట్రానికి మోదీ ప్రభుత్వం చేసిందేమీ లేదని, అందుకే ఎన్నికల ప్రచారంలో ప్రజలలో ఆవేశాలను రెచ్చగొట్టేందుకు ప్రయత్నించారని మండిపడ్డారు. పార్లమెంట్ ఎన్నికల ఫలితాల తర్వాత బిఆర్ఎస్‌కు చెందిన 25 ఎంఎల్‌ఎలు కాంగ్రెస్‌లో చేరనున్నారని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బి.కిషన్ రెడ్డి ప్రకటించడమంటేనే తెలంగాణలో కాంగ్రెస్ గెలుస్తుందని, బిజెపి ఓడిపోతుందని అంగీకరించినట్టేనని అన్నారు. హైదరాబాద్‌లోని మగ్ధూంభవన్‌లో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి, పశ్యపద్మతో కలిసి శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కూనంనేని సాంబశివరావు మాట్లాడారు. దేశంలో మోదీ అనుకున్నట్టు ఎన్నికల ఫలితాల పరిస్థితి కనిపించడం లేదని, దేశవ్యాప్తంగా పార్లమెంట్ ఫలితాలు ఇండియా కూటమికి అనుకూలంగా ఉంటాయని సాంబశివరావు ధీమా వ్యక్తం చేశారు. ప్రధాని మోదీకి అధికార పిచ్చి పట్టిందని, అందుకే 75 ఏళ్ల వయసు ఉన్న ప్రధాని మోదీ వందేళ్ల వరకు తాను అధికారంలో ఉంటానని పరోక్షంగా చెబుతున్నారని అన్నారు. 2047 తరువాయి 2లో

రాష్ట్ర ప్రభుత్వం అందరి సలహాలు స్వీకరించాలి

రాష్ట్రంలోని ఆర్థిక భారమంతా బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే పెరిగిందని, విద్యుత్, ఇతర బకాయిలు చెల్లించే పరిస్థితులు లేవని, కనీసం జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితిలో ఆర్థిక వ్యవస్థ ఉన్నదని కూనంనేని అన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో మేధావులు, రాజకీయ పార్టీల సలహాలు, సూచనలతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళ్లాలని సూచించారు. కాళేశ్వరం కు ప్రత్యామ్నాయంగా తుమ్మడిహెట్టి వద్ద ప్రాజెక్ట్‌ను, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్‌లు, ఎస్ఎల్‌బిసి యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలన్నారు.

ఆరో విడతకు అంతా సిద్ధం



- 8 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని 58 నియోజకవర్గాల్లో నేడు పోలింగ్
- బరిలో 889 మంది అభ్యర్థులు అభ్యర్థుల భవితవ్యం నిర్దేశించనున్న 11 కోట్ల మంది ఓటర్లు

న్యూఢిల్లీ: ఏడు దశల సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఆరో దశ పోలింగ్ ఈనెల 25వ తేదీ, శనివారం, దేశ వ్యాప్తంగా 7 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 58 నియోజకవర్గాల్లో జరగనుంది. 889 మంది అభ్యర్థులు పోటీలో ఉండగా, 11 కోట్ల మంది ఓటర్లు వారి భవిత వ్యాన్ని నిర్దేశించనున్నారు. కాగా, ఈ పోలింగ్ దేశ రాజకీయ దృశ్యాన్ని రూపొందించడంలో కీలక పాత్ర పోషించనుంది. ఈ పోలింగ్‌లో కీలకమైన రాష్ట్రాలలో ఉత్తరప్రదేశ్ ఒకటి. పెద్ద సంఖ్యలో సీట్లు ప్రమాదంలో ఉన్నందున, అనేక రాజకీయ పార్టీల భవిష్యత్తును నిర్ణయించే రాజకీయ యుద్ధభూమిగా ఉత్తరప్రదేశ్‌ను పేర్కొంటారు. రాష్ట్రంలో విభిన్న జనాభా, పట్టణ మరియు గ్రామీణ ఓటర్ల సమ్మేళనం ఉంది. ప్రజాభిప్రాయాన్ని తమకు అనుకూలంగా మార్చుకోవడం రాజకీయ పార్టీలకు సవాలుగా మారింది. నిరుద్యోగం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, శాంతిభద్రతల పరిస్థితి వంటి అంశాలు ఉత్తరప్రదేశ్ ఎన్నికల ఫలితాలను రూపొందించడంలో కీలక పాత్ర పోషించే అవకాశం ఉంది. ఆరో దశలో గమనించాల్సిన మరో రాష్ట్రం బీహార్. ఇది సాంప్రదాయకంగా భారత రాజకీయాల్లో ముఖ్యమైన రాష్ట్రంగా ఉంది. కులఆధారిత రాజకీయాల చరిత్రతో, బిహార్ వివిధ వర్గాలలో మద్దతును పొందేందుకు రాజకీయ పార్టీలకు ఒక ప్రత్యేకమైన సవాళ్లను విసురుతున్నది. ఇటీవలి సంవత్సరాలలో రాష్ట్రం గణనీయమైన అభివృద్ధిని సాధించింది, అయితే ఈసారి ఎన్నికల చర్చలో పేదరికం, విద్య, ఆరోగ్య సంరక్షణ వంటి అంశాలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. బిహార్‌లో ప్రాంతీయ పార్టీలు, పొత్తుల పనితీరు రాష్ట్రంలోని మొత్తం ఎన్నికల ఫలితాలపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతుంది. పశ్చిమ బెంగాల్, ఒడిశా, ఢిల్లీ వంటి రాష్ట్రాలు కూడా 6వ దశ పోలింగ్‌లో కీలకంగా వ్యవహరించనున్నాయి. రాజకీయ హింస, ప్రాంతీయవాద చరిత్ర కలిగిన పశ్చిమ బెంగాల్‌లో అధికారాన్ని తరువాయి 2లో

మేడిగడ్డ మరమ్మతు పనులకు తాత్కాలిక బ్రేక్

- బ్యారేజ్ వద్ద భారీ గుంత

ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి/మహాదేవపూర్

గత ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మాణం చేపట్టి అనతి కాలంలోనే పూర్తి చేసిన కాళేశ్వరం ప్రాజెక్టులో ప్రధాన భాగమైన మేడిగడ్డ బ్యారేజీ గత సంవత్సరం ఎన్నికల ముందు కుంగిపోవడం దేశవ్యాప్తంగా చర్చనియాంశంగా తరువాయి 2లో

రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు గ్రీన్ సిగ్నల్

- ఇసి అనుమతితో ఏర్పాట్లపై ఉన్నతాధికారులతో సిఎస్ శాంతి కుమారి సమీక్ష

ప్రజాపక్షం / హైదరాబాద్

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలి సారిగా నిర్వహించే రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల నిర్వహణకు గ్రీన్ సిగ్నల్ వచ్చేసింది. జూన్ 2న జరిపే రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల నిర్వహణకు కేంద్ర ఎన్నికల సంఘం అనుమతి ఇచ్చింది. దీంతో జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి శుక్రవారం ఉన్నతాధికారులతో సచివాలయంలో సమావేశమై సమీక్షించారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించేందుకు కేంద్ర ఎన్నికల కమిషన్ ప్రభుత్వానికి అనుమతి ఇవ్వడంతో అందుకు తరువాయి 8లో

బూత్‌ల వారీగా ఓటింగ్ డేటా ఇసితో కాదు

ఎడిఆర్ విజ్ఞప్తిని త్రోసిపుచ్చిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ : ప్రస్తుతం కొనసాగుతున్న లోక్‌సభ ఎన్నికలలో పోలింగ్ కేంద్రాల వారీగా ఓటింగ్ గణాంకాలను వెబ్‌సైటులో 48 గంటల వ్యవధిలో పోస్టుచేసేలా భారత ఎన్నికల సంఘానికి ఆదేశాలు ఇచ్చేందుకు సుప్రీంకోర్టు తిరస్కరించింది. పోలింగ్ కేంద్రాలవారీగా ఎంతమేరకు ఓటింగ్ జరిగిందో ప్రతి దశలోనూ గణాంకాలను పోలింగ్ పూర్తయిన 48 గంటల వ్యవధిలోనే వెబ్‌సైటు ద్వారా తెలియజేసేవిధంగా ఎన్నికల సంఘానికి మార్గదర్శకాలు జారీ చేయాలని స్వచ్ఛంధ సంస్థ 'అసోసియేషన్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫామ్స్' (ఎడిఆర్) చేసిన విజ్ఞప్తిని సుప్రీంకోర్టు శుక్రవారం తిరస్కరించింది. ఈ సమాచారాన్ని అందించేందుకు అవసరమైన మానవ వనరులను సమీకరించడం ఎన్నికల సంఘానికి చాలా కష్టతరమైన విషయమని జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ సతీశ్ చంద్ర శర్మలతో కూడిన వేసవికాల ధర్మాసనం స్పష్టం చేసింది. ఎడిఆర్ రెగ్యులర్ బెంచ్ ఎదుట దాఖలు చేసిన ఇంటాక్యుటర్ పిటిషన్ (ఐఎ) ఎన్నికల తర్వాత విచారణకు వచ్చేవిధంగా వాయిదా వేశారు. ఐతే 2019లో దాఖలు చేసిన ఒక పిటిషన్ ధర్మాసన వద్ద పెండింగ్‌లో ఉంది. ఈ రెండూ ఒకేవిధంగా ఉన్న విషయాన్ని ధర్మాసనం ప్రత్యేకంగా ప్రశ్నించింది.

ఈ ఇంటర్ లాక్యుటర్ పిటిషన్‌కు అనుగుణంగా ఏ మాత్రం ఉపశమన చర్యలు ఇచ్చినా పెండింగ్‌లో ఉన్న ప్రధానమైన పిటిషన్‌లో ఉన్న అంశాలకు అనుగుణంగా ఉపశమనం కలిగించినట్లే కాగలదని కూడా ఈ విచారణ సందర్భంగా ధర్మాసనం స్పష్టం చేసింది. 'అసోసియేషన్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫామ్స్' సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌పై వారం రోజుల్లోగా సమాధానం చెప్పాలని ఈనెల 17వ తేదీన సుప్రీంకోర్టు ఆదేశించడంతో ఎన్నికల సంఘం 225 పేజీలతో అఫిడవిట్ దాఖలు చేసింది. ఎడిఆర్ కోరినవిధంగా గణాంకాలను అనుమతిస్తే న్యాయపరమైన సమస్యలు రావడ మే కాకుండా ఎన్నికల యంత్రాంగంలో కూడా గందరగోళం చెలరేగుతుందని ఎన్నికల సంఘం తన అఫిడవిట్‌లో తెలియజేసింది. ఎడిఆర్ చెప్పినవన్నీ తప్పుడు ఆరోపణలని తరువాయి 2లో

మగ్ధూంభవన్‌లో..

నిర్మాణదక్షుడు కామ్రేడ్ గిరిప్రసాద్

- ఎలాంటి సమస్య వచ్చినా పరిష్కరించే గొప్ప విజ్ఞానవంతుడు
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, నవచేతన విజ్ఞాన సమితి అధ్యక్షులు పల్లా వెంకట్‌రెడ్డి
- మగ్ధూంభవన్, నవచేతన విజ్ఞాన సమితి కార్యాలయంలో గిరిప్రసాద్ 27వ వర్ధంతి

ప్రజాపక్షం/హైదరాబాద్

కమ్యూనిస్టు పార్టీ పట్ల అంకితభావం, నిబద్ధత కలిగి, ఎలాంటి సమస్య వచ్చినా పరిష్కరించే గొప్ప విజ్ఞానవంతుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి, పోరాట యోధుడు కామ్రేడ్ నల్లమల గిరిప్రసాద్ అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆయన పోరాట స్ఫూర్తితో రానున్న నాలుగేళ్ల కాలంలో కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం, అధ్యయనం, పోరాటంపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉన్నదన్నారు. ప్రజా సమస్యలపై మిలిటెంట్ ఉద్యమాలకు శ్రీకారం చుట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రముఖ కమ్యూనిస్టు సిపిఐ మాజీ ఉప ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, రాజ్యసభ మాజీ సభ్యులు గిరిప్రసాద్ 27వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం సిపిఐ రాష్ట్ర కార్యాలయం మగ్ధూంభవన్‌లో వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నల్లమల గిరిప్రసాద్ చిత్రపటానికి కూనంనేని సాంబశివరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి, పశ్య పద్మలు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కూనంనేనిసాంబశివరావు మాట్లాడుతూ గిరిప్రసాద్ సైద్ధాంతిక, అంతర్జాతీయ వ్యవహారాలపై మంచి విశ్లేషకుడని అన్నారు. గిరిప్రసాద్ మరణం కమ్యూనిస్టు పార్టీ, ప్రజా ఉద్యమాలకు తీరని లోటన్నారు. అతి చిన్న వయసులోనే అడవిలోకి వెళ్ళి పోరాటం చేశారని, పనిఒత్తిడితో చిన్నపాటి ఆరోగ్య సమస్యలను ఆయన సీరియస్‌గా తీసుకునేవారు కాదని, అతి తక్కువ వయసులోనే దూరమయ్యారన్నారు. గిరిప్రసాద్‌కు అంశాలను లోతుగా అధ్యయనం చేసే తత్వం ఉన్నదని, సరైన సమయంలో సరైన పద్ధతిలో విశ్లేషణ చేసేవారని, నాడు ఎన్‌టి రామారావుకు వ్యతిరేకంగా, పెద్ద పోరాటం చేశారని గుర్తు చేశారు. గిరిప్రసాద్ ప్రకటన కోసం నాడు అన్ని వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు ఎదురుచూసే పరిస్థితులు ఉండేవన్నారు. కమ్యూనిస్టు పార్టీ చీలిక సమయంలో ఆయన గుడ్డిగా సిపిఐలో చేరలేదని, సుందరయ్యకు సన్నిహితుడైనప్పటికీ సిపిఐ, సిపిఐ(ఎం) సిద్ధాంతం ఏమిటని కొంత కాలం అధ్యయనం చేసిన తర్వాత సిపిఐలో కొనసాగారన్నారు. గిరిప్రసాద్ ముందే సిపిఐలో కొనసాగాలనే నిర్ణయం తీసుకుని తరువాయి 2లో

గిరిప్రసాద్‌భవన్‌లో..

ఎంఎల్‌సి ఉపఎన్నికలు ప్రచారానికి నేటితో తెర

ఓటు వేసేందుకు 27న ఉద్యోగులకు సెలవు : సిఇసి

ప్రజాపక్షం / హైదరాబాద్

వరంగల్ , ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎంఎల్‌సి ఉప ఎన్నిక ప్రచారం నేడు శనివారం సాయంత్రం 4.00 గంటలతో ముగియనుంది. ఈ నెల 27న పోలింగ్ జరుగనుండడంతో పోలింగ్‌కు 48 గంటల ముందే అభ్యర్థులు తమ ఎన్నికల ప్రచారం నిలిపివేయాల్సి ఉంది. నేడు చివరి ఒక్క రోజు మాత్రమే తరువాయి 8లో

'ప్రియాంక'కేసులో మరో ట్విస్ట్

ఈ నెల 30న రిటైర్ కానున్న బ్యాంక్ జిఎం ఈ లోపే భర్తతో కలిసి పరార్

ప్రజాపక్షం/హైదరాబాద్

ఖాతాదారులకు రూ.200 కోట్ల కుచ్చుటోపి పెట్టిన ప్రియాంక ఎంటర్ ప్రైజెస్ కేసులో మరో కొత్త ట్విస్ట్ బయటపడింది. ఈ కేసులో ప్రధాన నిందితురాలిగా ఉన్న 'తెలంగాణ స్టేట్ కోఆపరేటివ్ బ్యాంక్' జనరల్ మేనేజర్ నిమ్మగడ్డ వాణిబాల ఈ నెల 30న పదవీ విరమణ చేయాల్సి ఉంది. ఇంతలోనే తన భర్త మేక నేతాజీతో కలిసి పారిపోయింది. నేతాజీ ప్రియాంక ఎంటర్ ప్రైజెస్‌ను 35 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసి తరువాయి 2లో

గెలిచే ఆశ లేదు...

కానీ, కమ్యూనిస్టు నిబద్ధతతో ఎన్నికల బరిలో...

తూర్పు యుపిలోని 'లాల్‌గంజ్'లో పోటీ చేస్తున్న సిపిఐ అభ్యర్థి గంగా దిన్

'టైమ్స్ ఆఫ్ ఇండియా' ఆంగ్ల దినపత్రికలో స్ఫూర్తిదాయక ప్రత్యేక కథనం

ఉత్తర్‌ప్రదేశ్ : అది 2015 సంవత్సరం. గ్రామ సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గంగా దిన్ ఒక అగ్రవర్ణ వ్యక్తి ఇంటికి వెళ్ళాడు. అక్కడ ఆయనకు చాలా కాలం పాటు వాడని , దుమ్ము దూళి ఉన్న గ్లాసులో మంచి నీళ్లు ఇచ్చారు. ఆ గ్లాసు ఎందుకు శుభ్రంగా లేదనేది స్వీయానుభవంలో గంగా దిన్‌కు అర్థమైంది. సాంఘిక దురాచారాలను పాటించే కుటుంబాలలో షెడ్యూల్టు కులాల(దళిత) వ్యక్తులకు విడిగా గ్లాసును పెడతారు. అప్పుడు గంగా దిన్ 'నాకు మీ నీళ్ళు వద్దు, ఓటూ వద్దు...' అంటూ ఆ ఇంటి నుండి బైటికి వచ్చేశాడు. ఆ ఘటన జరిగిన సుమారు దశాబ్దం తరువాత అదే గంగా దిన్ తూర్పు ఉత్తర్‌ప్రదేశ్‌లోని లాల్‌గంజ్ లోక్‌సభ నియోజకవర్గం నుండి భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) అభ్యర్థి అయ్యాడు. ' అందరూ ఒకే కుండలో నీళ్ళు తాగరనే పద్ధతికి నేను అలవాటు పడిపోయాను. అయితే, 30 ఏళ్ళ క్రితం ఒకసారి ఆజాంగఢ్‌లో వామపక్ష విద్యార్థుల నిరసనకు వెళ్ళాను. అప్పుడు మొదటి సారిగా పార్టీలో మంచినీటి కుండ దగ్గర కులం పట్టింపు విధానం లేదని అర్థమైంది. మేమందరం అన్నదమ్ములలాగా సమానంగానే ఉంటామ'ని చెప్పాడు. తెల్ల షర్ట్, జీన్స్, బూట్లు ధరించిన గంగా దిన్ వేసవి కాలం ఎండపడకుండా వేప చెట్టు కింది కుర్చీలో కూర్చున్నాడు. సన్నకారు రైతు కుమారుడైన ఆయన ఎనిమిదవ తరగతి వరకు చదువుకున్నాడు. కానీ, అతని మాటల్లో నిబద్ధత కలిగిన రాజకీయ కార్యకర్తల్లో ఉండే నిజాయితీ, ఆత్మవిశ్వాసం కనపడింది. మొబైల్ ఫోన్ మోగినప్పుడల్లా 'లాల్ సలామ్' అనే మాటలతో అవతల వారితో సంభాషణను ప్రారంభిస్తున్నాడు. స్థానిక తెహసిల్‌లో టైపిస్టుగా పని చేస్తున్న గంగా దిన్‌కు తాను గెలవబోనని తెలుసు. నిజానికి డిపాజిట్ మొత్తాన్ని తిరిగి దక్కించుకోక పోవచ్చు. ఆయనకు తరువాయి 8లో

జూన్ 20 నుంచి పాలీసెట్ కౌన్సెలింగ్

ప్రజాపక్షం/హైదరాబాద్

పాలిసెట్ కౌన్సిలింగ్ ప్రక్రియ జూన్ 20 నుంచి ప్రారంభం కానుంది. ఈ మేరకు పాలిసెట్ 2024 కన్వీనర్, విద్యాశాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశం షెడ్యూల్‌ను శుక్రవారం విడుదల చేశారు. ఎస్ఎస్‌సి మెమో, 6వ తరగతి నుంచి ఎస్ఎస్‌సి సర్టిఫికెట్లు, టిసి,కుల, ఆదాయ, ఇడబ్ల్యుఎస్ ధ్రువీకరణ పత్రాలను సిద్ధంగా పెట్టుకోవాలని సూచించారు.

షెడ్యూల్ : జూన్ 20 నుంచి పాలిసెట్ కౌన్సిలింగ్ ప్రారంభం, జూన్ 22 నుంచి తొలి విడత వెబ్ ఆప్షన్లు, జూన్ 30న మొదటి విడత సీట్ల కేటాయింపు, జులై 7 నుంచి ఫైనల్ విడత కౌన్సిలింగ్, జులై 9న రెండో విడత వెబ్ ఆప్షన్లు, జులై 13 న రెండో విడత సీట్ల కేటాయింపు, జులై 21 నుంచి పాలిసెట్ ఇంటర్నల్ స్లైడింగ్‌కు అవకాశం, జులై 24లోపు పాలిసెట్ సీట్ల కేటాయింపు, జులై 23న స్పాట్ అడ్మిషన్లకు మార్గదర్శకాల విడుదల.

తక్షణం యుద్ధం ఆపండి

ఇజ్రాయిల్‌కు అంతర్జాయ కోర్టు ఆదేశం

రఫా నుండి 9 లక్షలమంది వలస



హేగ్ : యుద్ధం ఆపాలన్నదే అంతర్జాతీయ న్యాయస్థానం తీర్పు. తక్షణం యుద్ధం ఆపాలని ఐక్యరాజ్యసమితి అధీనంలోని అంతర్జాతీయ న్యాయసానం (ఐసిజె) శుక్రవారం నాడు ఇజ్రాయిల్‌కు ఆదేశించింది. ఈ మేరకు 15 మంది న్యాయమూర్తులలో 13 మంది న్యాయమూర్తులు ఏకాభిప్రాయం వ్యక్తం చేసి ఉత్తర్వు ఇచ్చారు. ఈ ఉత్తర్వులను దక్షిణ ఆఫ్రికా, హమాస్ ఆహ్వానించాయి. హర్షం ప్రకటించాయి. దక్షిణ గాజాలో, రఫాలో తక్షణం యుద్ధం ఆపాలని, ఇజ్రాయిలల్ సైన్యం వెంటనే అక్కడి నుండి వైదొగాలనీ ఐసిజె ఉత్తర్వులు జారీ చేసింది. నిర్ణీత ప్రకారం ఐసిసిలో శుక్రవారం సాయంత్రానికి ఐసిసి ఉత్తర్వు రావాల్సి ఉండగా రాత్రి 8 గంటల వరకూ విచారణ కొనసాగింది. ఇజ్రాయిల్ వెంటనే యుద్ధం ఆపాలని దక్షిణాఫ్రికా పట్టుపట్టింది. ఈ మేరకు తక్షణం ఎమర్జెన్సీ ఉత్తర్వులు జారీ చేయాలని దక్షిణాఫ్రికా తరపు న్యాయవాదులు ఐసిసిలో వాదిస్తుండగా ఇజ్రాయిల్ తరపు న్యాయవాదులు ఈ వాదనలను నిర్ద్వంద్వంగా తిరస్కరిస్తున్నారు. అసలు గాజాలో ఊచకోతే జరగడంలేదని, ఇజ్రాయిల్ తన హక్కులను కాపాడుకుంటోందనీ, శత్రువు దాడి చేసినప్పుడు తమ ఆత్మరక్షణ అవసరమనీ, ఆ హక్కులే తాము ఉపయోగించుకుంటున్నామనీ వాదిస్తున్నది. ఇజ్రాయిల్ డిప్యూటీ అటార్నీ జనరల్ (ఇంటర్నేషనల్ కోర్ట్ లా) గిలాడ్ నోయమ్ శుక్రవారంనాడు ఐసిసి న్యాయమూర్తుల ఎదుట వాదనలు వినిపిస్తూ, హమాస్ ఉగ్రవాదానికి వ్యతిరేకగా తమదేశం పెద్ద పోరాటం చేస్తోందనీ, గాజాలో ఎక్కడా ఇసుమంతైనాగానీ సామూహిక హత్యాకాండ జరగలేదనీ బుకకాయించారు. అమెరికా కూడా ఇజ్రాయిల్‌కు ఈ విషయంలో పూర్తి మద్దతు ఇస్తున్నది.

మరో ముగ్గురు బందీల మృతదేహాలు స్వాధీనం

అక్టోబరు 7న హమాస్ దాడిలో బందీలు తీసుకుపోయిన 250 మందిలో మరో ముగ్గురు మృతదేహాలను గాజా నుండి వెలికి తీసినట్లు ఇజ్రాయిల్ సైన్యం శుక్రవార ప్రకటించింది. గత అక్టోబరులో హమాస్ దాడిలో 1,200 మంది ఇజ్రాయిల్ ప్రజలు మరణించారు. ఆ దేశంలో నివసించే వివిధ దేశాల సంతతికి చెందిన మరో 250 మందిని హమాస్ ఉగ్రవాదులు బందీలుగా తీసుకుపోయారు. వీరికోసమే ఇజ్రాయిల్ సైన్యం గాజాపై యుద్ధం ప్రారంభించింది. ఇంకా 100మంది హమాస్ వద్ద బందీలుగా ఉన్నారని ఇజ్రాయిల్ చెబుతున్నది.బందీలలో 30మృతదేహాలను ఇప్పటివరకూ స్వాధీనం చేసుకున్నట్లు ఇజ్రాయిల్ సైన్యం ప్రకటించింది. కాగా ఇజ్రాయిల్ యుద్ధంలో ఎనిమిది నెలలుగా ఈనాటి వరకూ మరణించిన పాలస్తినా ప్రజల సంఖ్య 35,800కు చేరుకోగా, గాయపడినవా80,011 దాటింది. ఇజ్రాయిల్ రఫాపై దాడులు ప్రారంభించినప్పటినుండీ నేటివరకూ 9,00,000 మంది పాలస్తినా ప్రజలు రఫా ప్రాంతాన్ని వదిలి పారిపోయారు. అన్నివైపుల నుండి ఇజ్రాయిల్ సైన్యం తన దాడులను ముమ్మరం చేయడంతో ప్రతిరోజూ కనీసం 50,60 మంది పాలస్తినా ప్రజలు దాడుల్లో మరణిస్తున్నారు. మరోవైపు అల్ అక్సా మార్టర్స్ ఆసుపత్రిలో ఇంధనం కొరత ఏర్పడింది. వైద్యపరమైన సామాగ్రికి కూడా కొరత ఏర్పడింది.

ముదిరిన వివాదం

తైవాన్‌ను చుట్టుముట్టిన చైనా ఆర్మీ, నౌకల విన్యాసం

బీజింగ్ : చైనా – తైవాన్ మధ్య వివాదం చినుకు చినుకు గాలివానగా మారుతున్నది. గడచిన రెండు రోజులుగా పూర్తిగా తైవాన్ పైనే దృష్టిపెట్టిన చైనా నౌకలు తైవాన్ దీవిని చుట్టుముట్టాయి. తైవాన్ దేశాధ్యక్షుడుగా లీ ఛింగ్ తే (64) ఈనెల 20న బాధ్యతలు చేపట్టారు. తైవాన్ సార్వభౌమాధికారం గురించి ప్రస్తావించి తమదేశం స్వతంత్ర్య దేశమని చెప్పడంతో సమ స్య ముదిరిపాకాన పడింది. తైవాన్‌కు చైనా యుద్ధ హెచ్చరికలు చేసిందని పాశ్చాత్య మీడియా పేర్కొంది. తైవాన్ చుట్టూ చైనా నౌకలు సైనిక విన్యాసా లు చేయడం ప్రారంభించాయని చైనా అధికార మీడియా వెల్లడించింది. వేర్పాటువాద శక్తులకు బుద్ధి చెప్పడంకోసం చైనా రంగంలోకి దిగిందనీ, ఈ సమస్య పరిష్కారమయ్యేదాకా దీనిపైనే దృష్టి పెడతామని చైనా పేర్కొన్నట్లు పాశ్చాత్య మీడియా పేర్కొంది. చైనా సైనిక బెదిరింపులు తక్షణం ఆపేయాలని, సైన్యంతో తమ దేశాన్ని చుట్టుముట్టి భయపెట్టే పద్ధతులు విడనాడాలని, చైనాతో తమ దేశం శాంతి, సుస్థిరతలను కోరుకుంటున్నదని తొలి ప్రసంగంలో లీ ఛింగ్ తే చెప్పారు. ''చైనా వాస్తవాలు గుర్తించాలి, తైవాన్ ప్రజల మనోభిప్రాయాలను గుర్తించాలి, తైవాన్ స్వతంత్ర్య జీవన విధానాన్ని గుర్తించాలి, వివాదాలు ఏమైనా ఉంటే చర్చల ద్వారా పరిష్కారానికి ముందుకు రావాలి, సైనిక బెదిరింపులు ఆపాలి, చైనా చొరబాట్లు, ఇతర బెదిరింపులను ఎదుర్కొంటాం, దేశ ప్రజాస్వామ్యాన్ని, స్వాతంత్ర్యాన్ని కాపాడుకుంటాం'' అని లీ ఛింగ్ చెప్పడంతో చైనా తీవ్రఆగ్రహం వ్యక్తం చేసింది. చైనా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ, యుద్ధ నౌకలు, వైమానిక దళం ఉమ్మడిగా తైవాన్‌ను చుట్టుముట్టి విన్యాసాలు చేస్తున్నాయి. 2022ఆగస్టులో అమెరికా హౌస్ స్పీకర్ నాన్సీపెలోసీ తైవాన్‌లో ఆకస్మిక పర్యటన చేయడంతో చైనా తీవ్రంగా స్పం దించింది. వన్ చైనా విధానాన్ని పునరుద్ఘాటించింది. అప్పటినుండీ తైవాన్ సమస్య తరచు వార్తల్లోకి వస్తున్నది. ఇప్పటివరకూ అనేకసార్లు చైనా నౌకలు తైవాన్‌ను చుట్టుముట్టి సైనికవిన్యాసాలు చేస్తూ హెచ్చరికలు చేశాయి.

ఉక్రేన్ ప్రోత్సాహంతోనే ఉగ్రదాడి

శిక్ష తప్పదని రష్యా హెచ్చరిక

మాస్కో : మాస్కో శివారు ప్రాంతంలోన క్రోకస్ సిటీ హాల్‌పై ఉగ్రవాదులు జరిపిన దాడిలో ఉక్రేన్ మిలిటరీ ఇంటిలిజెన్స్ జోక్యం ఉందని రష్యా ప్రకటించింది. రష్యా ఫెడరల్ సెక్యూరిటీ సర్వీసెస్ డైరెక్టర్ అలెగ్జాండర్ బోర్ట్నికోవ్ శుక్రవారం ఈ విషయం వెల్లడించారు. కిర్గిస్థాన్ భిష్కెక్‌లో జరిగిన కామన్వెల్త్ ఇండిపెండెంట్ స్టేట్స్ స్పెషల్ సర్వీసెస్, భద్రతా ఏజన్సీల మండలి అధిపతుల సమావేశంలో బోర్ట్నికోవ్ ఈ విషయం చెప్పారు. ఉగ్రవాదులతో ఉక్రేన్ మిలిటరీ ఇంటిలిజెన్స్ సంబంధాలు పెట్టుకుని వారిని రెచ్చగొట్టి ఈ దాడులు చేసిందని విమర్శించారు. ఈ విషయంలో ఇంకా పూర్తిస్థాయి దర్యాప్తు జరుగుతున్నదనీ, ఐతే ఉక్రేన్ సైన్యానికి చెందిన ఇంటిలిజెన్స్ మాత్రం ఉగ్రవాదులతో ప్రత్యక సంబంధాలు, ప్రత్యక్ష జోక్యం చేసుకోవడంవల్లనే మాస్కోపై ఉగ్రదాడి జరిగిందన్నారు. దీనికి సంబంధించిన సాక్ష్యాలన్నీ ఉన్నాయనీ, వారు శిక్షనుండి తప్పించుకోలేరనీ బోర్ట్నికోవ్ హెచ్చరించారు. మాస్కో క్రోకస్ సిటీ హాలుపై మార్చి 22న ఉగ్రవాదుల దాడి జరిగింది. ఈభీకర దాడిలో 144మంది మరణించారు. మరో 551మంది తీవ్రంగా గాయపడ్డారు.

ఖార్కీవ్‌పై క్షిపణుల దాడి ఏడుగురు మృతి...ఈశాన్య ఉక్రేన్ నగరం కీవ్‌లో రష్యా వరుసగా ప్రయోగించిన క్షిపణి దాడుల్లో ఏడుగురు మరణించారు. అనేకమంది గాయపడ్డారు. ఖార్కీవ్ రీజియన్ గవర్నర్ ఓలెడ్జ్ సైనెగ్యుబోవ్ ఒక ప్రకటన చేస్తూ రష్యా కీవ్‌పై వరుసగా 15 క్షిపణులు ప్రయోగించిందని పేర్కొన్నారు. మరణించినవారంతా ఒక ప్రింటింగ్ హౌస్‌కు చెందిన ఉద్యోగులే. క్షిపణి దాడి సమయంలో భవంతి లోపల 50 మందికిపైగా ఉద్యోగులు పని చేస్తున్నారని గవర్నర్ ఆ ప్రకటనలో తెలియజేశారు. ఈ మే నెలలో రష్యా తాజాగా తన దాడులు ముమ్మరం చేయడంతో ఖార్కీవ్ ప్రాంతంలో ఉద్రిక్తతలు మొదలయ్యాయి. ప్రజలు తీవ్ర భయాందోళనలో ఉన్నారు.

ఐఎన్‌సిబి అధ్యక్షుడిగా జలాల్ తౌఫిక్ తిరిగి ఎన్నిక

వియన్నా : ఇంటర్నేషనల్ నార్కొటిక్స్ కంట్రోల్ బోర్డ్ (ఐఎన్‌సిబి) అధ్యక్షుడుగా జలాల్ తౌఫిక్ తిరిగి ఎన్నికయ్యారు. ఇంతవరకూ ఏడాదిపాటు ఆయన ఐఎన్‌సిబి అధ్యక్షుడుగా బాధ్యతలు నిర్వహించగా తిరిగి ఆయనను మరో ఏడాదికాలంపాటు అధికారంలో కొనసాగేలా ఎన్నుకున్నట్లు బోర్డు వర్గాలు తెలియజేశాయి. అంతర్జాతీయస్థాయిలో మాదకద్రవ్యాల రవాణా, విస్తరణ విపరీతంగా పెరిగిపోతున్న తరుణంలో ఐఎన్‌సిబి ఐక్యరాజ్యసమితి తరపున కీలక పాత్ర నిర్వహిస్తున్నది. ప్రపంచ ఆరోగ్యసంస్థ తరపున ఈ బోర్డు ఒక స్వతంత్ర విభాగంగా బాధ్యతలు నిర్వహిస్తుంది. ఐక్యరాజ్యసమితి తరపున ఉన్న నాలుగుముఖ్యమైన స్వతంత్ర బోర్డులలో ఈ ఐఎన్‌సిబి కూడా ఒకటి. బుధవారం ఐఎన్‌సిబి 140 వ సమావేశంలో తౌఫిక్‌ను తిరిగి అధ్యక్షుడుగా ఎన్నుకున్నారు. ఐక్యరాజ్యసమితి నిర్వహించే అంతర్జాతీయస్థాయి మాదకద్రవ్యాల వ్యతిరేక సదస్సు తీర్మానాలను ఈ బోర్డు అంతర్జాతీయ స్థాయిలో వివిధ దేశాలతో సమన్వయం చేసుకుంటూ అమలు చేసేందుకు కృషిచేస్తుంది. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నియంత్రణ చట్టం కింద పనిచేసే నాలుగు బోర్డులలో ఇదే కీలకమైనది. కమిషన్ ఆన్ నార్కొటిక్ డ్రగ్స్ (సిఎన్‌డి), ఐక్యరాజ్యసమితికి చెందిన డ్రగ్స్ అండ్ క్రైమ్ కార్యాలయం (యున్‌ఓడిసి) కూడా ఈ చట్టం కింద బాధ్యతలు నిర్వర్తిస్తూ ఉంటాయి.

సందేహాస్పద అంశాంలేమీ లేవు

ఇరాన్ అధ్యక్షుడు రైసీ దుర్మరణంపై తొలి నివేదిక

టెహ్రాన్ : ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ దుర్మరణం కేసులో సందేహాస్పదమైన అంశాలేమీ ఘటనాస్థలం వద్ద కనిపించలేదని దర్యాప్తు కమిటీ తన మొట్టమొదటి నివేదికలో తెలియజేసింది. గడచిన ఆదివారం మే 19వ తేదీన తూర్పు అజర్‌బైజాన్ సమీపంలోని ఒక డ్యామ్ ప్రారంభోత్సవ కార్యక్రమం నుండి తిరిగి వస్తున్న దేశాధ్యక్షుడు రైసీ, విదేశాంగ మంత్రి సహా పదిమంది ప్రయాణిస్తున్న హెలికాప్టర్ కుప్పకూలిపోయింది. వారందరూ మరణించారు. ఈ ఘటనపై ఇరాన్ ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది. ఈ బృందం ఐదు రోజులుగా ఘటనాస్థలంలో క్షుణ్ణంగా పరిశీలనలు చేస్తూ తొలి నివేదిక విడుదల చేసింది. ఈ నివేదిక ప్రకారం అధ్యక్షుడు ప్రయాణిస్తున్న హెలికాప్టర్ పైలట్ వెనుకా ముందూ వెళుతున్న రెండు ఎస్కార్ట్ హెలికాప్టర్ పైలట్లతో సంప్రదింపులు చేశాడు. హెలికాప్టర్‌కు నిర్దేశించిన మార్గం నుండి తప్పుదోవ పట్టలేదు. హెలికాప్టర్ కుప్పకూలిపోయిన తర్వాత పేలిపోయి మంటల్లో దగ్ధమైంది. హెలికాప్టర్‌పై ఎలాంటి కాల్పులూ జరిగిన ఆనవాళ్ళులేవు. ఎలాంటి తూటాలూ లభించలేదు. పైలట్లు మాట్లాడుకున్న మాటల్లో కూడా ఎలాంటి సందేహాస్పదమైన సంభాషణలుగానీ, భయాలు వ్యక్తం చేయడం గానీ లేదని మొట్టమొదటి దర్యాప్తు నివేదిక తెలియజేసింది.

కొండచరియలు విరిగిపడి 100 మంది మృతి

పపువా న్యూ గినియాలో ఘటన

పోర్ట్ మోరెస్బై : ఆస్ట్రేలియాకు ఉత్తరంగా పసిఫిక్ మహాసముద్రంలో ఉన్న అతిపెద్ద దీవి దేశం పపువా న్యూ గినియాలో కొండల చరియలు విరిగిపడి డజన్లసంఖ్యలో ప్రజలు మరణించారు. శుక్రవారంనాడు ఈ ఘటన జరిగింది. మట్టిపెళ్ళలకింద కప్పడిపోయిన వారిని వెలికి తీసేందుకు సహాయ కార్యక్రమాలు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఎంగా రాష్ట్రంలోని ఆరు గ్రామాలలో ఈ ప్రకృతి విలయం సంభవించింది. రాజధాని పోర్ట్ మోరెస్బైకి 600 కి.మీ దూరంలో ఉన్న ఎంగా రాష్ట్రంలోని కయోకాలం గ్రామంలో చరియలు విరిగిపడి చాలా తీవ్ర ప్రాణ నష్టం వాటిల్లిందని ఆ ప్రాంత గవర్నర్ పీటర్ ఇపాటస్ ఎఎఫ్‌పికి చెప్పారు. ఆస్ట్రేలియా బ్రాడ్ కాస్టింగ్ కార్పొరేషన్ చెప్పిన ప్రాథమిక సమాచార ం ప్రకారం కనీసం 100 మంది మరణించనట్లు గుర్తించారు. ఇంకా చాలామంది మట్టిలో కూరుకుపోయి ఉన్నారు. ఈ దేశంలో తరచు ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తున్నాయి. మార్చినెలలో వరదల కారణంగా 23 మంది మరణించగా, భూకంపం కారణంగా అనేక మంది మరణించారు. 1000 ఇళ్ళు ధ్వంసమయ్యాయి. మరోవైపు గిరిజన తెగలమధ్య ఘర్షణలు జరిగి 64 మంది మరణించారు. దేశంలో అల్లర్ల కారణంగా అనేమంది మరణించారు.

అంతా సిద్ధం (మొదటి పేజీ తరువాయి)

చేజిక్కించుకోవడం రాజకీయ పార్టీలకు సులభం కాదు. పారిశ్రామికీకరణ, పర్యావరణ పరిరక్షణ, సాంస్కృతిక వారసత్వం వంటి అంశాలు కూడా ప్రాధాన్యతను సంతరిచుకున్నాయి. ఒడిశాలో వ్యవసాయ ఆర్థిక వ్యవస్థతోపాటు గిరిజన జనాభా కూడా తనదైన ప్రభావం చూపనుంది. భూమి హక్కులు, నీటి నిర్వహణ. ఆరోగ్య సంరక్షణ వంటి అంశాలపై ఓటర్లు దృష్టి పెడుతున్నారు. ఈ సమస్యలను పరిష్కరించడంలో రాజకీయ పార్టీల పనితీరు సమీక్ష లేదా అంచనాలే ఒడిశాలో ఆయా పార్టీల విజయాన్ని నిర్ణయిస్తాయి. మొత్తం మీద ఆరో విడత పోలింగ్ అన్ని రకాలుగానూ, అన్ని పార్టీలకూ కీలకంగా మారనుంది. ఏ పార్టీకి, ఎక్కడ అనుకూల గాలి వీస్తుందో, ఎక్కడ ప్రతికూలత ఎదురవుతుందో చెప్పడం కష్టం. ఓటర్ల నాడి ఎవరికీ అందడం లేదన్నది వాస్తవం.

పోలింగ్ జరిగే రాష్ట్రాలు ఇవే..

బీహార్ 8: వాల్మీకి నగర్, పశ్చిమ్ చంపారన్, పూర్వీ చంపారన్, షెయోహర్, వైశాలి, గోపాల్‌గంజ్, సివాన్, మహారాజ్‌గంజ్.

హర్యానా 10 : అంబాలా, కురుక్షేత్ర, సిర్సా, హిస్సార్, కమల్, సోనీపట్, రోహతక్, భివానీ మహేంద్రగఢ్, గుర్‌గావ్, ఫరీదాబాద్.

జార్ఖండ్ 4: గిరిడి, ధన్‌బాద్, రాంచీ, జంషెడ్పూర్

ఒడిశా 6 : సంబల్పూర్, కియోంజర్, ధెంకనల్, కటక్, పూరి, భువనేశ్వర్

ఉత్తరప్రదేశ్ 14 : సుల్తాన్పూర్, ప్రతాప్‌గఢ్, ఫుల్పూర్, అలహాబాద్, అంబేద్కర్ నగర్, శ్రావస్తి, దోమరియాగంజ్, బస్తీ, సంత్ కబీర్ నగర్, లాల్‌గంజ్, అజంగఢ్, జౌన్పూర్, మచ్లిషహర్, భదోహి.

పశ్చిమ బెంగాల్ 8 : తమ్లుక్, కంఠి, ఘటల్, ఝార్‌గ్రామ్, మేదినీపూర్, పురూలియా, బంకురా, బిష్ణుపూర్.

ఢిల్లీ 7 : చాందనీచౌక్, ఈశాన్య ఢిల్లీ, ఉత్తర ఢిల్లీ, న్యూఢిల్లీ, వాయువ్య ఢిల్లీ, పశ్చిమ ఢిల్లీ, దక్షిణ ఢిల్లీ.

జమ్మూకశ్మీర్ 1 : జమ్మూకశ్మీర్.

ఇసితో కాదు

(మొదటి పేజీ తరువాయి)

పేర్కొంది. ఈ లోక్‌సభ ఎన్నికల్లో మొదటిదశ పోలింగ్ జరిగిన 11 రోజుల తర్వాత ఎన్నికల సంఘం ఏప్రిల్ 30న గణాంకాలను విడుదల చేసింది. మొదటి దశ పోలింగ్ ఏప్రిల్ 19న రెండో దశ పోలింగ్ ఏప్రిల్ 26న జరిగాయి. పోలింగ్ జరిగినరోజు రాత్రి ఏడుగంటలకు విడుదల చేసిన గణాంకాలకంటే కూడా ఏప్రిల్ 30 న ఎన్నికల సంఘం విడుదల చేసిన గణాంకాల్లో ఈ రెండు దశల్లో పోలింగ్ శాతం గణాంకాలలో 5.6 శాతం మేరకు పెరుగుదల సంభవించింది. దీనినే ఎడిఆర్ తన పిటిషన్‌లో ప్రశ్నించింది.

మతపరమైన రిజర్వేషన్లను తీసివేస్తానని మోడీ ఎలా చెపుతారు?

ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్ అలీ

ప్రజాపక్షం/హైదరాబాద్ : మతపరమైన రిజర్వేషన్లను తీసివేస్తానని ప్రధాని నరేంద్ర మోడీ ఎలా చెపుతారు? అని ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్ అలీ ప్రశ్నించారు. హిందూ ,ముస్లింల మధ్య రిజర్వేషన్ల చిచ్చు పెడుతున్నారని, ఇది సరికాదని అన్నారు. ఈ మేరకు శుక్రవారం గాంధీ భవన్‌లో మీడియా సమావేశంలో షబ్బీర్ అలీ మాట్లాడుతూ ముస్లింలలో అందరికీ రిజర్వేషన్లు లేవని , కేవలం వెనుకబడిన తరగతుల వాళ్లకు మాత్రమే రిజర్వేషన్లు ఉన్నాయన్నారు. ముస్లింల రిజర్వేషన్ల మీద మళ్ళీ ఒక సారి మోడీ మాట్లాడితే డిఫర్మేషన్ కేసు వేస్తానని షబ్బీర్ అలీ హెచ్చరించారు. సుప్రీం కోర్టు లో పెండింగ్ లో ఉన్న సబ్జెక్ట్ పై మోడీ ,అమిత్ షా ఎలా మాట్లాడుతారని నిలదీశారు. ప్రజలకు అభిమానం ఉంటే గత పది ఏండ్లలో బిజెపి చేసిన అభివృద్ధి ఏమిటో, గతంలో కాంగ్రెస్ చేసిన అభివృద్ధి ఏమిటో చర్చకు రావాలని పేర్కొన్నారు.

మోదీకి అధికార పిచ్చి

(మొదటి పేజీ తరువాయి)

నాటికి వికసిత్ భారత్ లక్ష్యం నెరవేర్చే వరకు దేవుడు తనను పైకి పిలవడని విశ్వాసం ఉందని మోదీ అన్నారని, తనకు తాను దైశాంశ సంభూతుడు అని చెప్పకనే చెబుతున్నారని వ్యాఖ్యానించారు. ఇటీవల ఒరిస్సాలో బిజెపి అభ్యర్థి సంబిత్ పాత్ర ఏకంగా పూరి జగన్నాథుడే మోదీ భక్తుడు అన్నాడని, దీనిపై ఇప్పటి వరకు మోదీ స్పందించ లేదన్నారు. శ్రీరాముని కళ్యానం జరగకుండానే శ్రీరామ నవమికి ముందే తలంబ్రాలు పంచడం పాపం అని కూనంనేని సాంబశివ రావు అన్నారు. ముందే తలంబ్రాలు పంచడం ఓట్ల కోసం కాదా? అని ప్రశ్నించారు. మోదీ శిష్యులు, కేంద్రంలో ఉన్న వారు బిజెపికి నాలుగువందల సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తామని చెబుతుంటే, మోదీ మాత్రం రాజ్యాంగాన్నిమార్చబోమని చెబుతున్నారన్నారు. ముస్లిం రిజర్వేషన్లు తొలగించడం రాజ్యాంగ వ్యతిరేకం కాదా అని ప్రశ్నించారు. ఇష్టానుసారంగా మాట్లాడుతున్న ప్రధాని మోదీపై ఎన్నికల సంఘం ఎటువంటి చర్యలు తీసుకునే పరిస్థితుల్లో లేదని, పరిస్థితులు మరింత తీవ్రం కావడంతోనే ఏదో మొక్కుబడిగా నోటీసులు జారీ చేశారన్నారు.

తెలంగాణకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి...

ఎపి పునర్విభజన చట్టంలోని తెలంగాణకు ఇచ్చి హామీలలో బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ, వరంగల్ కోచ్ ఫ్యాక్టరీ, గిరిజన విశ్వ విద్యాలయం, ఐఐఎం,షెడ్యూల్ 9లో సంస్థల విభజన పూర్తి కాలేదని సాంబశివరావు విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేళ్ల కాలంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పాత వాగ్దానాలను అమలు చేయకపోగా, కొత్తవి ఒక్కటీ కూడా అమలు చేయలేదన్నారు. ఎన్నికల సందర్భంగా పసుపు బోర్డ్ ఏర్పాటు హామీని కూడా అమలు చేయలేదని మండిపడ్డారు. ఎపికి ఇచ్చిన హామీలు కూడా అమలు చేయలేదన్నారు.

ఓడిపోయి కెసిఆర్ అదృష్టవంతుడయ్యాడు...

రాష్ట్రంలో ఆర్థిక భారానికి కెసిఆర్ పాపాలే కారణమని కూనంనేని సాంబశివరావు అన్నారు. అధికారం నుంచి కెసిఆర్ దిగిపోయి అదృష్టవంతుడయ్యారని, రాష్ట్ర ఆర్థిక బరువును కాంగ్రెస్ ప్రభుత్వంపైన వేశారని విమర్శించారు. వరి వేస్తే ఊరి అని చెప్పిన కెసిఆర్‌కు వ్యవసాయం అంశంలో మాట్లాడే హక్కు లేదన్నారు. సన్న వడ్లు క్వింటాకు రూ.500ల సబ్సిడీ ఇవ్వాలనే రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. సన్నం బియ్యం పండించేందుకు అన్ని భూములకు అనుకూలంగా ఉండబోవని, అందుకే దొడ్డు వడ్లపై వేస్తారని, కాబట్టి దొడ్డు వడ్లకు కూడా బోనస్ ఇచ్చే అంశంపై ఆలోచన చేయాలన్నారు.

మరో ట్విస్ట్

(మొదటి పేజీ తరువాయి)

వందకు రూపాయిన్నర వడ్డీ ఇస్తానని నమ్మించి భార్య వాణిబాల సహకారంతో కోట్లాది రూపాయల డిపాజిట్లను వసూలు చేశాడు. 35 సంవత్సరాల నుంచి డిపాజిట్ దారులకు చెప్పిన ప్రకారం వడ్డీ ఇస్తూ వచ్చారు. ఈ ఏడాది ఫిబ్రవరి వరకు డిపాజిట్‌దారులకు సక్రమంగానే వడ్డీలు చెల్లించారు. ఆ తరువాత ప్రియాంక సంస్థ మూసి వేసి బిచాణ ఎత్తివేయాలని దంపతులిద్దరు ఒక నిర్ధారణకు రావడంతో ఫిబ్రవరిలోనే పక్కా పథకం పన్నారు. సైదాబాద్‌లోని విలాసవంతమైన ఇంట్లో ఉంటున్న వాణిబాల ఏడాది క్రితమే తన కుమారుడు శ్రీహర్ష వివాహం చేసింది. పథకంలో భాగంగానే ఫిబ్రవరిలోనే కొడుకుకోడలును ఇళ్లు దాటించింది. ఆ తరువాత రెండు నెలల క్రితం వంటమనిషిని, పనివాళ్లను కూడా ఇంటికి రావద్దని చెప్పింది. ఆ తరువాత తాను అనారోగ్యానికి గురైనానని బ్యాంక్‌కు రాలేనని ఎప్రిల్ 22 నుంచి మే ఒకటి వరకు మెడికల్ లీవ్ పెట్టింది. లీవ్ పెట్టిన రోజునే ఇంటికి తాళం వేసి దంపతులిద్దరు పరారయ్యారు. రోజులు గడుస్తున్నా డిపాజిట్ దారులకు ఎలాటి అనుమానం రాకుండా మెసలుకున్నారు. ఆ తరువాత తన మెడికల్ లీవ్‌ను మే రెండు నుంచి 16 తేదీకి పొడిగించాలని బ్యాంక్ అధికారులుక లేఖ పంపింది. అయితే తాము లీవ్ పొగించమని, వెంటనే డ్యూటీలో చేరాలని బ్యాంక్ ఉన్నతాధికారులు వాణిబాల ఇంటికి నోటీసులు అంటించారు. ఆమె నుంచి ఇప్పటి వరకు ఎలాంటి సమాచారం రాలేదని బ్యాంక్ ఉన్నతాధికారులు తెలిపారు.సైదాబాద్‌లోని ఇంటిని ఆమె రెండేళ్ల క్రితమే రూ.3 కోట్లకు ఖరీదు చేసినట్లు స్థానికులు చెబుతున్నారు. బాధితులు ఆమె ఇంటికి వచ్చి ఆరా తీస్తున్నారు. ప్రియాంక సంస్థపై కేసు నమోదు చేసుకున్న సిసిఎస్‌కు శుక్రవారం కూడా బాధితులు వచ్చి తమ గోడు వెళ్లబోసుకున్నారు. బాధితుల్లో 250 మంది వరకు బ్యాంక్ ఉద్యోగులే ఉండడం గమనార్హం.

పనులకు తాత్కాలిక బ్రేక్

(మొదటి పేజీ తరువాయి)

మారింది. కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో మేడిగడ్డ బ్యారేజీకి మరమ్మత్తులు చేపట్టి యధావిధిగా నీటిని విడుదల చేయడానికి మరమ్మత్తులు చేపట్టిన క్రమంలో అధికారులకు ప్రతికూల పరిస్థితులు ఎదురౌతున్న క్రమంలో ప్రాజెక్టులో పాలు ఒకక్కొక్కటిగా బయట పడుతున్నాయి.రాబోయే వర్షాకాలంలో రైతులకు నీరందించేందుకు క్రమంలో బ్యారేజీలో ఎలాంటి ప్రమాదం ఏర్పడకుండా బ్యారేజీ ఎడవ బ్లాక్‌లోని15 వ గేటు నుండి 22 వ గేటు వరకు చేస్తున్న మరమ్మత్తు పనుల్లో భాగంగా 16 గేటు ఎత్తే క్రమంలో భారీ శబ్దం వచ్చినట్టు బ్యారేజీ వద్ద ఏర్పాటు చేసిన సెన్సర్ల ద్వారా అప్రమత్తమైన అధికారులు పనులను తాత్కాలికంగా నిలిపివేసారు.కాంగ్రేస్ ప్రభుత్వం మేడిగడ్డ కుంగుబాటును సీరియస్ గా తీసుకుని ఎన్ డిఎస్ఏ కమిటీ నివేదిక ప్రకారం అధికారులకు ఆదేశించడంతో ప్రాజెక్టు 7 వ బ్లాక్‌లోని 18,19,20,21 పిల్లర్లు కుంగాయని నిర్ధారించారు.దిద్దుబాటు చర్యలకు పూనుకున్న రాష్ట్ర ప్రభుత్వం నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ రిపోర్టు ప్రకారం ఇరిగేషన్ ఇంజనీర్లతో పాటు ఎల్‌అండ్‌టీ బృందం రంగంలోకి దిగింది. ఈ నేపథ్యంలో బ్యారేజికి సంబందించిన 16 వ గేట్ ఎత్తే క్రమంలో భారీ శబ్దాలతో ప్రకంపనలు చోటు చేసుకున్నాయని ఇంజినీరింగ్ అధికారులు తమ ప్రయత్నాలను విరమించుకున్నారు.భారీగా ఉన్న గేట్లను ఎత్తే క్రమంలో పునాది పై ఒత్తిడి పడి పిల్లర్లు మరింతగా కుంగే అవకాశం ఉందని అధికారులు అంచనాకు వచ్చినట్లు సమాచారం.గతంలో వచ్చిన వరదల కారణంగా బ్యారేజీ దిగవన నీటి అడుగులో పెద్ద ఎత్తున ఇసుక కొట్టుకు పోయినట్లు గుర్తించారు మరోవైపు భారీ గుంత ఏర్పడడంతో గ్రౌటింగ్ పనుల ద్వారా గుంతను పూడ్చే ప్రయత్నం చేస్తున్నారు.ఏడవ బ్లాక్ వద్ద కుంగిన పిల్లర్ల వద్ద ఇసుక బస్తాలతో మరమ్మత్తులు చేపట్టగా పిల్లర్ల దిగువ భాగంలోని నీటిని మోటార్లతో ఎత్తి పోస్తున్నారు.ఇప్పటి వరకు బ్యారేజీ కుంగుబాటుకు గురైన లోపాలను గుర్తించాల్సిన అవసరం ఉంది.ఇంజనీర్లు చేస్తున్న ప్రయత్నం సఫలమైతే రా బోయో రోజుల్లో పనులను పూర్తి చేసి ఎలాంటి ప్రమాదం లేకుండా గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేసే అవకాశం ఉంది.ఇదిలా ఉంటే ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్ర

18వ లోక్‌సభ ఎన్నికల సమరం 2024

పోలింగ్	ఏప్రిల్ 19	ఏప్రిల్ 26	మే 7	మే 13	మే 20	మే 25	జూన్ 1	ఓట్ల లెక్కింపు
సీట్లు	102	89	94	96	49	57	57	జూన్ 4

పెరుగుతున్న ఏనుగుల దాడులు

పరిష్కారం కోరుతున్న స్థానికులు... బిష్ణుపూర్ ఎన్నికల్లో ఇదే కీలకాంశం

ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో, చాలా ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు, ఉపాధి కల్పన వంటి స్థానిక సమస్యలు కీలక పాత్ర పోషిస్తుండగా, బోర్జోరా ప్రాంత వాసుల సమస్య మాత్రం వేరుగా ఉంది. బిష్ణుపూర్ నిజయోకవర్గం పరిధిలోని ఈ అటవీ ప్రాంతంలో ఏనుగుల దాడులు ఇటీవల కాలంలో పెరుగుతున్నాయి. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు. ఈ దాడుల్లో పంట నష్టంతోపాటు, కొన్ని సమయాల్లో ప్రాణ నష్టం కూడా జరుగుతున్నదని వాపోతున్నారు. తరచు నవంబర్ నుంచి మార్చి మధ్య కాలంలో ఏనుగులు సమీపంలోని గ్రామాల్లోకి గుంపులుగుంపులుగా వస్తున్నాయని అంటున్నారు. ఈ ఏడాది మార్చి మాసంలో ఏనుగుల దాడిలో తన తండ్రి కలిపాద బొరీ (59) మృతి చెందాడని అతని కుమారుడు చందన్ శుక్రవారం పిటిఐతో మాట్లాడుతూ చెప్పాడు. మొత్తంగా ఈనెలలో చోటు చేసుకున్న మూడు వేరువేరు ఘటనల్లో ముగ్గురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారని తెలిపాడు. అటవీ శాఖ నుంచి నష్టపరిహారంగా ఐదు లక్షల రూపాయలు లభించాయని, అయితే, హామీ ఇచ్చిన విధంగా తనకు ఇంకా ఉద్యోగం ఇవ్వలేదని అన్నాడు. కాగా, బాన్సోల్, దక్షిసిని, పబోయా, కాల్పయిని గ్రామాల్లోనూ ఏనుగుల బెడద ఎక్కువగా ఉందని అటవీశాఖ అధికారులు కూడా ధ్రువీకరిస్తున్నారు. ఒక్కోసారి 40 వరకూ ఏనుగులు గుంపుగా వచ్చి, పొలాలను ధ్వంసం చేస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు. రాజకీయ నాయకులు ఇచ్చిన హామీలు నెరవేరడం లేదని, తమ సమస్యలు రోజురోజుకూ పెరుగుతున్నాయే తప్ప తగ్గడం లేదని అంటున్నారు. ఏనుగుల బెడదను తప్పిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చిన వారికే ఓటు వేస్తామని తేల్చి చెప్తున్నారు. శనివారం నాటి పోలింగ్‌లో గిరిజనుల ఓట్లు ఎటువైపు పడతాయన్నది ఉత్కంఠ రేపుతున్నది. బర్జోరా,ఒన్డా,బిష్ణుపూర్, కతార్‌పూర్, ఇండాస్, సోనాముఖి, ఖండోఘోష్ అసెంబ్లీ నియోజకవర్గాలతో కూడిన ఈ లోక్‌సభ స్థానం నుంచి తృణమూల్ కాంగ్రెస్ (టిఎంసి) తరపున సుజాతా మండల్, సిపిఎం తరపున శీతల్ కోయిబ్, బిజెపి అభ్యర్థిగా సిట్టింగ్ ఎంపి సౌమిత్ర ఖాన్ బరిలో ఉన్నారు. 2019 ఎన్నికల్లో సౌమిత్ర ఖాన్ తన సమీప ప్రత్యర్థి, టిఎంసి అభ్యర్థి శ్యామ్‌లాల్ సాంత్రపై గెలిచారు.

ఎస్‌టి హోదా కోసం కుర్మీల పట్టు

పశ్చిమ బెంగాల్‌లోని ఝార్‌గ్రామ్ లోక్‌సభ నియోజకవర్గంలో అభ్యర్థులకు ఈసారి కుర్మీల సెగ పెరిగింది. ఒబిసిలుగా ఉన్న తమను ఎస్‌టి జాబితాలో చేర్చాలని అక్కడి కుర్మీలు ఎంతోకాలంగా డిమాండ్ చేస్తున్నారు. ఈ డిమాండ్‌పైనే కొంత కాలం క్రితం రైల్వే ట్రాకులు, జాతీయ రహదారులపై బైఠాయించి ప్రదర్శనలు జరిపారు. కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని తృణమూల్ కాంగ్రెస్ (టిఎంసి) తమ డిమాండ్‌ను ఆమోదించాలని కోరారు. తమ వర్గానికే చెందిన కొంత మంది స్వార్థపూరిత వైఖరి కారణంగా నష్టపోతున్నామని ఝార్‌గ్రామ్ నియోజకవర్గంలోని కుర్మీలు విమర్శిస్తున్నారు. ఎస్‌టి జాబితాలో చేర్చాలన్న డిమాండ్‌కు తమ వర్గానికి చెందిన వారే అడ్డుపడుతున్నారని ఆరోపిస్తున్నారు. ఇప్పుడు తామంతా ఐకమత్యంతోనే ఉన్నామని వారు అంటున్నారు. తమ డిమాండ్‌ను పరిష్కరించకుంటే తీవ్రస్థాయిలో ఆందోళనకు దిగుతామని హెచ్చరిస్తున్నారు. ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో తమకు ఎస్‌టి హోదా కల్పించేందుకు సానుకూలంగా ఉన్న పార్టీకే ఓటు వేస్తామని స్పష్టం చేస్తున్నారు.

పార్టీల భవిష్యత్తు నిర్ణయంలో

బీహార్ పాత్ర కీలకం!

పాట్నా: గత ఎన్నికలతో పోలిస్తే, ఈసారి సార్వత్రిక ఎన్నికలు తీవ్ర ఉత్కంఠ రేపుతున్నాయి. బిజెపి నేతృత్వంలోని అధికార ఎన్‌డిఎ, కాంగ్రెస్ కీలకంగా వ్యవహరిస్తున్న ప్రతిపక్షాల 'ఇండియా' కూటమి మధ్య పోటీ తీవ్రంగా ఉంది. కనీసం 400 సీట్లు గెలిచితీరుతామని ప్రధాని నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేస్తుంటే, అధికారం తమదేనని 'ఇండియా' నాయకులు బలంగా విశ్వసిస్తున్నారు. ఉత్తరప్రదేశ్ వంటి పెద్ద రాష్ట్రాలు ఎన్నికల్లో ప్రధాన భూమికను పోషించడం ఖాయం. అయితే, మహారాష్ట్ర మాదిరి ఎప్పుడూ రాజకీయ కుదుపులతో వార్తల్లో ఉండే బీహార్ ఫలితాలే పార్టీల భవిష్యత్తును నిర్ణయించడంలవో కీలక భూమిక పోషిస్తాయని అంటున్నారు. జాతీయ మీడియా కథనాలను అనుసరించి, ఈ ఎన్నికల్లో అధికార ఎన్‌డిఎ కూటమికి బీహార్‌లో గెలవడం అత్యవసరంగా మారింది. 'అబ్ కీ బార్ 400 పార్' నినాదంతో లోక్‌సభ ఎన్నికలకు ఎన్‌డిఎ వెళ్లగా, ఆ ఆశలు నెరవేరుతాయా? లేదా? అన్నది అనుమానమే. చాలా ప్రాంతాల్లో ఎక్కువ సీట్లు గెల్చుకోవడంతోపాటు, గతంలో సంపాదించుకున్న స్థానాలను సైతం కాపాడుకోవడం ఎన్‌డిఎకు కూటమికి చాలా కీలకం. మోదీ తన లక్ష్యాన్ని చేరుకోవాలంటే, బీహార్‌లో సానుకూల పవనాలు ఉండాలి. ఆ రాష్ట్రంలో మొత్తం 40 లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. 2019 సార్వత్రిక ఎన్నికల్లో ఎన్‌డిఎ కూటమి ఏకంగా 39 చోట్ల విజయం సాధించింది. అది ముమ్మాటికీ సంచలనమే. అయితే, నాడు భారీ విజయాన్ని అందించిన బీహార్ ఇప్పుడు బిజెపికి ఏమాత్రం సాయం చేస్తుందో చూడాలి. ఎందుకంటే.. బీహార్‌లో ఎన్‌డిఎ కొత్తగా పెంచుకోవాల్సిన బలం ఏమీ లేదు. తగ్గకుండా చూడడమే అతి పెద్ద సవాలు. దేశ రాజకీయాల్లో హైఓల్టేజ్ రాజకీయ పరిణామాలు కనిపించే రాష్ట్రాల జాబితాలో బీహార్ ముందు వరుసలో నిలుస్తుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ ఎప్పుడు ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారో, ఎప్పుడు ఎవరి పక్షాన ఉంటారో ఎవరికీ అర్థంకాదు. 2015 నుంచి 2023లో ఏకంగా 4సార్లు బిజెపి, విపక్షాల మధ్య ఆయన ఊగిసలాడడాన్ని రాజకీయ పరిశీలకులేకాదు... ప్రజలు కూడా అర్థం చేసుకోలేకపోతున్నారు. 2015 ఎన్నికల్లో లాలూ ప్రసాద్ యాదవ్ ఆర్‌జెడితో కలిసి పోటీ చేసిన ఆయన, 2017లో బిజెపి చెంత చేరారు. 2022లో మళ్లీ ఆర్‌జెడి తలుపు తట్టారు. అంతే హఠాత్తుగా, 2023లో మళ్లీ బిజెపికి జై కొట్టారు. ప్రధాని నరేంద్ర మోదీని గద్దె దింపాలన్న ఏకైక లక్ష్యంతో ఏర్పడిన 'ఇండియా' కూటమిలో అత్యంత క్రియాశీలకంగా వ్యవహరించిన నితీశ్ కుమార్ మళ్లీ ఎన్‌డిఎలో చేరడం చర్చనీయాంశంగా మారింది. రెన్యువల్ చేసుకున్న పాత మిత్రత్వం ఆర్‌జెడికి, తత్ఫలితంగా బిజెపికి విజయాన్ని అందిస్తుందా అన్నది ప్రశ్న. జెడియుతో మళ్లీ కలవడాన్ని బిజెపి శ్రేణులు కూడా జీర్ణించుకోలేకపోతున్నాయని సమాచారం. కింది స్థాయి నేతలంతా జెడియు పట్ల వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారని అంటున్నారు. 40 సీట్లలో బిజెపి 17 స్థానాలకే పరిమితం కావడంతో, వివిధ నియోజకవర్గాల నుంచి టికెట్ ఆశించిన వారు భంగపడ్డారు. వారంతా పైకి అసంతృప్తిని వ్యక్తం చేయకపోయినా, జెడియుతో కలిసి, ఆ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తారనుకోవడం అత్యాశే అవుతుంది. జెడియు విడిచిపెట్టిన స్థానాల్లో, ఆ పార్టీ శ్రేణులు బిజెపిని గెలిపించడానికి సర్వశక్తులు ఒడ్డడం కూడా అనుమానంగానే కనిపిస్తున్నది. 2019లో 17 సీట్లల్లో గెలిచిన బిజెపి, ఈసారి ఎన్నింటిని సాధిస్తుందో చూడాలి. జాతీయ స్థాయిలో బీహార్ కీలక పాత్ర పోషిస్తుందా? లేదా? అనే ప్రశ్న కంటే జెడియు పరిస్థితి ఏమిటనే విషయమే హాట్‌టాపిక్‌గా మారింది. 2019 ఎన్నికల్లో ఆర్‌జెడి 16 సీట్లు కైవసం చేసుకుంది. అయితే, ఇప్పుడు మారిన పరిస్థితుల నేపథ్యంలో, అదే బలం ఆ పార్టీకి లేదు. 2020 బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో 243 స్థానాలకుగాను నితీశ్ పార్టీ కేవలం 43 స్థానాలను మాత్రమే సాధించగలిగింది. అయితే, ఏ పార్టీకీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే బలం లేకపోవడంతో, నితీశ్‌దే పైచేయి అయింది. ఆయన రాజకీయాలు పనిచేశాయి. తిరిగి అలాంటి పరిస్థితే వస్తుందనిగానీ, నితీశ్ అదే విధంగా చక్రం తిప్పుతాడనిగానీ గ్యారంటీ లేదు. జెడియు ఓట్లు ఆర్‌జెడికి మారినా ఆశ్చర్యం లేదని రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. బలహీన పడిన జెడియు ఒక రకంగా బిజెపికి భారమే తప్ప లాభం లేదు. పైగా 'ఇండియా' కూటమి బలంగా ఉన్న రాష్ట్రాల్లో బీహార్ ఒకటి. చాలా కాలంగా అక్కడ ఆర్‌జెడికి పట్టు ఉంది. అంతేగాక, 2019 లోక్‌సభ ఎన్నికలు, 2020 అసెంబ్లీ ఎన్నికల సమయంలో జైల్లో ఉన్న ఆ పార్టీ సుప్రీమో, బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూప్రసాద్ యాదవ్ ఇప్పుడు బెయిల్‌పై బయటే ఉన్నారు. ఆరోగ్య సమస్యల కారణంగా ఆయన లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయలేకపోతున్నప్పటికీ, ఆయన సందేశాలు ప్రజల్లోకి బలంగానే వెళుతున్నాయి. వచ్చే ఏడాది జరగబోయే బీహార్ అసెంబ్లీ ఎన్నికల కోసం ఆర్‌జెడి ఇప్పటి నుంచి కసరత్తు చేస్తున్నది. ఈ అంశం కూడా బిజెపికి వ్యతిరేకంగా పని చేయవచ్చు. ఏదిఏమైనా, 400 సీట్లపై కన్నేసిన బిజెపికి బీహార్ చేయూతనిస్తుందో లేక ఎదురు దెబ్బ తీస్తుందో చూడాలి.

మనేకాకు కష్టమే!

ఉత్తరప్రదేశ్‌లోని సుల్తాన్‌పూర్ లోక్‌సభ నియోజవర్గం నుంచి బిజెపి అభ్యర్థిగా పోటీలో ఉన్న కేంద్ర మాజీ మంత్రి మనేకా గాంధీ విజయం ఈసారి అనుకున్నంత సులభం కాదన్న అభిప్రాయం వ్యక్తమవుతున్నది. ఇప్పటి వరకూ ఎనిమిది పర్యాయాలు ఎంపిగా గెలిచిన మనేక, తొమ్మిదోసారి ఆ అవకాశం కోసం బరిలోకి దిగారు. అయితే, ఆమె కుమారుడు, పిలిబిత్ సిట్టింగ్ ఎంపి వరుణ్ ఫిరోజ్ గాంధీకి ఈసారి బిజెపి టికెట్ ఇవ్వలేదు. అతని స్థానంలో అనూహ్యంగా జితిన్ ప్రసాద్‌కు అవకాశం ఇచ్చింది. ఈ ఘటనతో మనేకాను మానసిక ఆందోళనకు గురిచేసి ఉండవచ్చు. అందుకే, ఆమె కీలక నేతల సాయం లేకుండా, ఒంటరిగానే ప్రచారం చేయడం కనిపించింది. వరుణ్ గాంధీ కొన్ని సమావేశాల్లో ఆమె వెంట ఉన్నారు. అయితే, స్థానిక నేతలు ఆమె అభ్యర్థిత్వానికి వ్యతిరేకిస్తున్నారని సమాచారం. అందుకే, ఎవరూ లేకుండా ఆమె సొంతంగా ప్రచారం చేసుకున్నారని కూడా చెప్తున్నారు. కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు, ఆ తర్వాత కూడా మనేక పర్యావరణ పరిరక్షణ కోసం ప్రయత్నిస్తున్నారు. ఒక సామాజిక కార్యకర్తగా ఆమె సేవలు అందిస్తున్నారు. పార్టీ బలం కంటే తనకు వ్యక్తిగతం ఉన్న మంచి పేరుతోనే గెలుస్తానన్న ధీమా ఆమెలో ఉంది. ఆమెకు సమాజ్‌వాది పార్టీ నుంచి రామ్ భువల్ నిషాద్, బహుజన సమాజ్ పార్టీ నుంచి ఉదయ్ రాజ్ వర్మ నుంచి గట్టి పోటీ తప్పకపోవడుచ్చు. మొత్తం మీద ఉత్తరప్రదేశ్‌లో శనివారం 14 లోక్‌సభ స్థానాలతోపాటు, గైసరీ అసెంబ్లీ నియోజకవర్గానికి ఉప ఎన్నికల జరగనుంది.

కెటిఆర్ క్షమాపణ చెప్పాలి: మంత్రి జూపల్లి

ప్రజాపక్షం / హైదరాబాద్: కొల్లాపూర్ నియోజకవర్గంలో బిఆర్‌ఎస్ నేత శ్రీధర్ రెడ్డి హత్య ఉదంతంపై కెటిఆర్ చేసిన వ్యాఖ్యలపై ఆయన వెంటనే క్షమాపణలు చెప్పాలని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పరువునష్టం దావా వేస్తామని హెచ్చరించారు. కొల్లాపూర్ నియోజకవర్గం చిన్నంబావి మండలం లక్ష్మిపల్లి గ్రామంలో జరిగిన శ్రీధర్ రెడ్డి హత్యను మంత్రి తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు శుక్రవారం గాంధీభవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలోఆయన మాట్లాడుతూ.. హత్య బాధకరం అని, శ్రీధర్ రెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. బిఆర్‌ఎస్ నేత శ్రీధర్ రెడ్డి హత్యను కూడా రాజకీయ హత్యగా చిత్రీకరించే ప్రయత్నం కెటిఆర్ చేస్తున్నారన్నారు. పూర్తి వివరాలు తెలియదు, ఏం జరిగిందో తెలియదు అంటూనే కెటిఆర్ నాపై ఆరోపణలు చేసిందని ఆయన ఆరోపించారు. పూర్తి వివరాలు తెలియకుండా నా ప్రోద్బలంతో హత్య జరిగిందని ఎలా మాట్లాడుతారని ఆయన కెటిఆర్‌ను ప్రశ్నించారు.శ్రీధర్ రెడ్డి కుటుంబంలో తగదాలు ఉన్నాయని, ఆస్తి, కుటుంబ తగదాలే హత్యకు దారి తీసి ఉంటుందని, మాజీ ఎమ్మెల్యేతో ఆయనకు ఆర్థిక పరమైన సంబంధాలు ఉన్నాయని తెలిపారు. హంతకులను వదిలిపెట్టం కఠిన శిక్ష పడేలా చూస్తాం అని అన్నారు.పిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి మాట్లాడుతూ..జూపల్లి కృష్ణారావు జరిగిన కడిగిన ముత్యం అని జూపల్లి కృష్ణారావుకు నేరచరిత్ర లేదు..ఆయన మంత్రి పదవి త్యాగం చేసిన త్యాగ ధనుడని తెలిపారు. లక్ష్మి పల్లిలో జరిగిన ఘటనను ఖండించారు. మంత్రి జూపల్లి కృష్ణారావు పై హత్య రాజకీయ, తప్పుడు ఆరోపణలు చేసిన వారందరూ ఆయనకు బహిరగ క్షమాపణ చెప్పాలన్నారు.

కాంగ్రెస్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా మారిన కిషన్‌రెడ్డి

25 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరుతారనే కిషన్ వ్యాఖ్యలను స్వాగతిస్తున్నం: టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

ప్రజాపక్షం / హైదరాబాద్ : బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ బ్రాండ్ అంబాసిడర్‌గా మారారని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. 25 మంది బిఆర్‌ఎస్ ఎంఎల్‌ఎలు కాంగ్రెస్ పార్టీలో చేరుతారని కిషన్‌రెడ్డి అన్నారని, కిషన్‌రెడ్డి వ్యాఖ్యలను సంతోషంగా స్వాగతిస్తున్నానని తెలిపారు. ప్రభుత్వ పాలన బాగుందని కిషన్ రెడ్డి ఒప్పుకున్నందుకు సంతోషమని ప్రశంసించారు. గాంధీభవన్‌లో శుక్రవారం మీడియాతో జగ్గారెడ్డి మాట్లాడుతూ దివంగత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పాయ్ వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న వ్యక్తి కిషన్‌రెడ్డి అని అన్నారు. నిండు పార్లమెంట్‌లో దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీని వాజ్‌పాయ్ దుర్గామాతతో పోల్చాడన్నారు. అధికార పార్టీలు మంచి చేస్తే మెచ్చుకునే గుణం వాజ్‌పాయ్ లాగే కిషన్‌రెడ్డికి వచ్చిందన్నారు. వరి గురించి కిషన్‌రెడ్డికి అవగాహన లేదన్నారు. ధాన్యం మద్దతు ధర కేంద్రం నిర్ణయిస్తుందనే కనీస అవగాహన కిషన్‌రెడ్డికి లేదన్నారు. ఎన్ని ప్రయోగాలు చేసిన బిజెపికి తెలంగాణలో స్థానం లేదన్నారు. ఐదేళ్లు సిఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం సేఫ్ అన్నారు. రంజాన్ రోజు ముస్లింలు తమ ఇంటికి బిర్యానీ పంపించే వాళ్ళు అని మోదీ చెప్పారన్నారు. ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో వేషం, బాషా మార్చి మోదీ వంగి వంగి దండాలు పెడుతున్నాడని విమర్శించారు. మోదీ ఏ రాష్ట్రానికి వెళ్తే ఆ రాష్ట్రం బట్టలు, టోపీలు పెట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు. మీరు చేశారు కాబట్టి మేము కూడా చేశాం అనుకుని భ్రమ పడుతున్నారని కెటిఆర్, హరీశ్‌రావులపై జగ్గారెడ్డి విమర్శలు గుప్పించారు. కెటిఆర్ ఏదో ఒకటి మాట్లాడాలి కాబట్టి మాట్లాడుతున్నాడని అన్నారు. కెటిఆర్ మాట్లాడినా, హరీశ్ మాట్లాడినా రేవంత్ మీద బురద జల్లడమే అన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు మీరు కూడా దందా చేశారా? అని ప్రశ్నించారు. మీరు చేశారు కాబట్టి, మేము కూడా చేస్తాం అనుకుని కెటిఆర్ మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. తెలంగాణలో హత్యా రాజకీయాలు లేవని, కాంగ్రెస్ పార్టీ హత్యా రాజకీయాలను ప్రోత్సహించదని జగ్గారెడ్డి అన్నారు. ప్రభుత్వం దాన్ని ప్రోత్సహించదన్నారు. కెటిఆర్, జూపల్లి జూపల్లి మీద అబండాలు వేస్తున్నాడన్నారు. రాజకీయ విలువల గురించి కెటిఆర్ మాట్లాడుతుంటే నవ్వొస్తుందన్నారు. గతం మీరు వ్యాపారస్తులను బెదిరించలేదా అని ప్రశ్నించారు. మహిళల్ని అపహరించుకుని పోలేదా అని ప్రశ్నించారు. పోలీసులతో వేధింపులు కాంగ్రెస్ ప్రభుత్వం చేయదన్నారు.

పట్టభద్రుల ఓట్ల కోసం పార్టీలు కుస్తీ

ఉమ్మడి వరంగల్ జిల్లాలో 1,73,413 మంది ఓటర్లు
కాంగ్రెస్, బిఆర్‌ఎస్ మధ్యే ప్రధాన పోటీ
ప్రతి ఓటరు వద్దకు పార్టీ లీడర్లు

ప్రజాపక్షం / జనగామ ప్రతినిధి: పట్టభద్రుల ఎన్నికల్లో పార్టీలు పట్టువీడడం లేదు. ఓట్ల కోసం కుస్తీ పడుతున్నాయి. నువ్వా.. నేనా... అన్నట్లు అభ్యర్థులు ప్రచారం చేస్తున్నారు. ప్రతి ఓటరు వద్దకు పార్టీల నాయకులు వెళ్తున్నారు. తమకే ఓటు వేయాలని అభ్యర్థితిం చడంతో పాటు తమ అభ్యర్థి మంచి, చెడులు చెబుతున్నారు. విజయం మాదే అంటు నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. ప్రతి ఓటు కీలకం కావడం, ఈ ఎన్నిక పార్టీల పరువు ప్రతిష్టకు కొలమానంగా మారడంతో పట్టువీడకుండా రాత్రిభవళ్లు ఓటర్ల వద్దకు వెళ్తూ ఓటు కోసం కుస్తీ పడుతున్న పరిస్థితి. వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఉప ఎన్నికల ఈ నెల 27న జరగనుంది. 52 మంది పోటీలో ఉండగా మూడు పార్టీల నుండి ప్రధాన అభ్యర్థులు ఉన్నారు. వారిలో ఒకరు నల్లగొండ జిల్లాకు చెందిన వ్యక్తి తీర్మార్ మల్లన్న కాంగ్రెస్ నుండి పోటీ చేస్తున్నారు. మరో ఇద్దరిలో బిజెపి నుండి పోటీ చేసే అభ్యర్థి ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన వ్యక్తి కాగా బిఆర్‌ఎస్ నుండి పోటీ చేసే వ్యక్తి కూడా వరంగల్‌కు చెందిన వ్యక్తియే ఇక మూడు జిల్లాల్లో నాలుగు లక్షలకు పైగా ఓట్లు ఉండగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో మాత్రం లక్షా 73వేల 413 ఓట్లు ఉన్నాయి. అందులో పురుషులు లక్షా 8వేల 349 ఉండగా మహిళా ఓటర్లు 65వేల 63 మంది ఉన్నారు. ఇతడు ఒకరు ఉండగా వారు జనగామ జిల్లాకు చెందిన ఓటరు. పట్టభద్రుల ఎన్నికల్లో 52 మంది పోటీ చేస్తుండగా ప్రధాన పార్టీల నుండి ముగ్గురు పోటీ పడుతున్నారు. వారిలో కాంగ్రెస్, బిఆర్‌ఎస్ మధ్యనే ప్రధాన పోటీ కనిపిస్తుంది. కాంగ్రెఎస్ అభ్యర్థి గెలుపుకోసం ఆ పార్టీ నాయకత్వం పూర్తిగా కష్టపడుతుంది. దీనికి తోడు తీన్మార్ మల్లన్న అభిమానులు ఊరూరా తిరిగి ప్రచారం చేస్తున్నారు. యూట్యూబ్ ఛానల్ నిర్వయించిన మల్లన్న అన్ని రాజకీయ పార్టీలను చీల్చి చెండాడిన ప్పటికీ ప్రధానంగా కేసీఆర్‌పై ఎక్కుపెట్టి బిఆర్‌ఎస్ ప్రభుత్వంలో అవినీతిని బయటపెట్టారు. నల్లగొండ జిల్లాకు చెందిన వ్యక్తి కావడంతో ఆ జిల్లాల్లో పూర్తిగా తీన్మార్ మల్లన్నకు బలం పెరుగుతుంది. ఇక ఖమ్మం, వరంగల్ లోనూ తీన్మార్ మల్లన్న వైపే ఓటర్లు చూస్తున్నట్లు కనిపిస్తుంది. బిఆర్‌ఎస్ నుండి ఏనుగుల రాకేష్‌రెడ్డి పోటీ చేస్తున్నారు. ఈయన గతంలో బిజెపిలో పనిచేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో వరంగల్ పశ్చిమ టిక్కెట్టు రాకపోవడంతో బిఆర్‌ఎస్‌లో చేరారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి తో సన్నిహితంగా ఉంటూ ఆయన వెంటే ఉండి ప్రచారం చేశారు. ఎనుగుల రాకేష్‌రెడ్డి బిట్స్ పిలానీలో చదివారంటు బిఆర్‌ఎస్ ప్రచారం చేస్తుంది. అయితే ఆయన బిజెపిలో పనిచేయడం మైనస్‌గా ఉంది. బిట్స్ ఫిలానీలో చదివినా సామాజిక అవగాహన, రాజకీయాల్లో స్టెబిటిలీ లేదన్న ప్రచారం జరుగుతుంది. ఇక ఆ పార్టీలోనే అంతర్గత పోరు నడుస్తుంది, ఉద్యమకారులు, సీనియర్లను కాదని ఎనుగుల రాకేష్ రెడ్డికి టిక్కెట్టు ఇవ్వడాన్ని పార్టీ నాయకులు జీర్ణించుకోలేక పోతున్నారు. కేయూ జాక్‌తో సహా అందరు వ్యతిరేకించడం తో పాటు పార్టీలోని సీనియర్లు కూడా అంతగా స్పందించకపోవడంతో ఓటర్లు కూడా పెద్దగా ఆదర్శించే అవకాశాలు కనిపించడం లేదు. గత రెండు పర్యాయాలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపొందారు. ఓట్లు రాబట్టడంతో దిట్ట. తాను పోటీ చేసినప్పుడు పనిచేసినట్లే ఇప్పుడు పనిచేస్తున్నారు. ఒక విధంగా చెప్పాలంటే బిఆర్‌ఎస్ అభ్యర్థి ఎనుగుల రాకేష్‌రెడ్డికి టిక్కెట్టు ఇప్పించడంలో సఫలమైన పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రచారంలోనూ తన ఎత్తుగడలతోనే ముందుకు వెళ్తున్నారు. నియోజకవర్గ, మండల స్థాయి సభలు నిర్వయించారు. కేటీఆర్, హరీష్‌రావు, ఆర్‌ఎస్ ప్రవీన్‌కుమార్‌తో జిల్లా స్థాయి సభలు నిర్వయిస్తున్నారు. బిఆర్‌ఎస్ నాయకులు ప్రతి ఓటరు వద్దకు వెళ్లి విధంగా ప్లాన్ చేశారు. అయితే ఆయన ఒంటెద్దు పోకడలపై పార్టీ నాయకులు సీరియస్‌గా ఉన్నారు. పల్లా వ్యవహారంపై గుర్రుగా ఉన్న వారంతా ప్రచారానికి దూరంగా ఉన్నారు. ఇది బిఆర్‌ఎస్ అభ్యర్థిపై ఎక్కువ ప్రభావం చూపే అవకాశాలు ఉన్నాయి. ఇక మూడు ఉమ్మడి జిల్లాల పరిధిలో బిఆర్‌ఎస్ ఎంఎల్ఏ పల్లాతో పాటు మరొకరు ఉన్నారు. ఎక్కువ అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ ఎంఎల్‌ఎలు గెలుపొందారు. ఇలా పలు కారణాలు బిఆర్‌ఎస్ అభ్యర్థికి మైనస్‌గా ఉన్నాయి. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక పోలింగ్‌కు మరో రెండు రోజుల సమయం మాత్రమే ఉంది. దీనితో ప్రచారంలో మరింత స్పీడ్ పెంచారు. ప్రతి ఓటరు వద్దకు నాయకులు వెళ్తున్నారు. వారి పోన్ నెంబర్లు తీసుకొని మాట్లాడుతూ తమ అభ్యర్థికి ఓటు వేయాలని కోరుతున్నారు. ఓటర్ల వారిగా క్యాంపియన్ చేస్తుంది కాంగ్రెస్, బిఆర్‌ఎస్ మాత్రమే. ఇతర అభ్యర్థులు చేస్తున్నా అంత లోతైన ప్రచారం చేయడం లేదు. ఎవరు ఎన్ని చెప్పినా పట్టభద్రులు మాత్రం ఆలోచించి ఓటు వేయడానికి సిద్ధమైనట్లు కనిపిస్తుంది.

ఎమ్మెల్సీగా గోల్డ్ మెడలిస్టా... బ్లాక్ మెయిలరా?

పట్టభద్రులూ మోసపోకండి.. పోరాడే బిఆర్‌ఎస్ అభ్యర్థిని గెలిపించండి
చౌటుప్పల్‌లో మునుగోడు నియోజకవర్గ సమావేశంలో పాల్గొన్న కెటి రామరావు

ప్రజాపక్షం / చౌటుప్పల్ : వరంగల్ ఖమ్మం నల్లగొండ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో మీ తరుపున గోల్డ్ మెడలిస్ట్ కావాలా.. లేక నిత్యం బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేసే వ్యక్తి బూతు పురణాలు మాట్లాడేవారు,ఆడపిల్లలను అగౌరవ పరిచే వ్యక్తి కావాలా మీరే ఆలోచించాలని మాజీ మంత్రి బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి రామారావు అన్నారు. ఉప ఎన్నికల్లో పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఏనుగుల రాకేష్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ శుక్రవారం మునుగోడు నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశాన్ని చౌటుప్పల్ మండలం దామెర గ్రామ పరిధిలోని బాలాజీ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అబద్ధపు మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందని అన్నారు. దేశంలోనే అత్యధిక ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చిన రాష్ట్రం తెలంగాణానేనని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 5 నెలలు గడుస్తున్న ఒక్క నోటిఫికేషన్ అయినా ఇచ్చారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప

ప్రజాపక్షం
శనివారం, మే 25

గుబులుపుట్టిస్తున్న కాలుష్య సమస్య

ఉత్తర భారతంతో ఎండలు మండుతుంటే, దక్షిణ భారతంలో ఉపరితర ఆవర్తనాలు.. వర్షాలు... అఫ్గానిస్థాన్, పాకిస్తాన్, కెన్యా వంటి దేశాలను ముంచెత్తుతున్న వరదలు. దక్షిణాఫ్రికాలో గత అర్ధ శతాబ్దంలో ఎన్నడూ లేనంతగా నమోదవుతున్న ఉష్ణోగ్రతలు.. ధ్రువ ప్రాంతాల్లో కరుతున్న మంచు.. వెనెజులాలో పూర్తిగా కనుమరుగైన హిమానీ నదాలు.. ప్రకృతి కన్నెర్రకు మనిషి సృష్టిస్తున్న కాలుష్యమే కారణం. ప్రపంచ వ్యాప్తంగా విస్తారంగా చర్చిస్తున్న అంశం కాలుష్యం. సదస్సులు, సమావేశాలు, తీర్మానాలకే పరిమితమవుతున్న సమస్య కూడా కాలుష్యమే. భూమి నెమ్మదిగా వేడెక్కుతోంది. గ్లోబల్ వార్మింగ్ ముప్పు సంక్షోభమై వెంటాడుతున్నది. విధ్వంసం సృష్టిస్తున్నది. మంచు పర్వతాలు కూడా కరిగిపోతున్నాయి. సముద్ర మట్టాలు పెరుగుతున్నాయి. సాగరాలు వేడెక్కడం మరో సమస్య. తుఫాన్లు, ఉప్పెనలు ముునుపెన్నడూ లేనంత బలంగా ఉన్నాయి. ప్రకృతి వైపరీత్యాలు క్రమం తప్పకుండా మన తలుపు తడుతునే ఉన్నాయి. శిలాజ ఇంధనాల దహనం భూగోళంపై తీవ్ర ప్రభావం చూపిస్తున్నది. నష్టాలకు కారణమవుతున్నది. కర్బన ఉద్గారాలు గాలిని నింపేస్తున్నది. ఎక్కడా చూసినా కాలుష్యమే. ఎటు వెళ్లినా ప్రకృతి ప్రకోపమే. అటవీ నిర్మూలన వేగాన్ని పుంజుకుంది. అడవుల్లో ఆవాసాలు కోల్పోతున్న వన్యప్రాణాలు జనావాసాలపై పడుతున్నాయి. కేరళ, ఒడిశా, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలే ఇందుకు ఉదాహరణ. మన మార్గాలను సరిదిద్దుకోవడానికి, విధానాలను మార్చుకోవడానికి ఇప్పటికైనా ప్రయత్నం మొదలుకావాలి. ఉద్గారాలను తగ్గించడానికి, పునర్వినియోగ వస్తువుల వాడకానికి, రీసైక్లింగ్ ప్రక్రియకు ప్రోత్సాహకాలు అందించాలి. భవిష్యత్ తరాలను భూతాపం నుంచి కాపాడడం ప్రధాన లక్ష్యం కావాలి. ఇప్పటికే జాప్యం జరిగింది. సమస్య మరింత ముందరక ముందే... భూమిపై బతుకులు దుర్భరం కాకముందే మేలుకోవాల్సి ఉన్నప్పటికీ, యావత్ ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యను ఎవరికివారు పక్కవారిపై నెట్టివేసే ప్రయత్నం చేస్తున్నారే తప్ప, పరిష్కారానికి చేపడుతున్న చర్యలు మృగ్యం. పరిస్థితి ఇదే విధంగా కొనసాగితే, భవిష్యత్ తరాలకు విపత్కర పరిణామాలు తప్పవు. వాతావరణ మార్పుల ప్రభావాలను నివారించడానికి, కనీసం తగ్గించడానికి, ప్రభుత్వాల నుంచి వాపార సంస్థల వరకూ, అధికారుల నుంచి సామాన్యుల వరకూ ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయకపోతే, భూగోళం అగ్నిగోళమవుతుంది. అంతర్జాతీయ సమాజం మొత్తం ఏక మొత్తంగా నిర్ణయాత్మక చర్యలు తీసుకోవడం అత్యవసరం. గ్రీన్ హౌస్ వాయు ఉద్గారాలను తగ్గించడం అనివార్యం. సౌరశక్తి వంటి పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగాన్ని ప్రోత్సహించడం ప్రస్తుతావసరం. గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలను తగ్గించకపోతే, వాతావరణ మార్పులకు కళ్లెం వేయడం అసాధ్యం. భవన నిర్మాణాల నుంచి రవాణా వరకూ వివిధ రంగాల్లో శక్తి సామర్థ్యాన్ని పెంచడం, కర్బన ధరల విధానాన్ని అమలు చేయడం వంటి మార్గాలు అనుసరణీయం. కర్బన వ్యాప్తి ఎంత తగ్గితే, పర్యావరణానికి అంత మేలు. వాతావరణంలో హఠాత్తుగా వస్తున్న మార్పులు మనిషి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నప్పటికీ చలనం లేకపోడం వినాశనాన్ని కొనితెచ్చుకోవడమే. వాతావరణ మార్పులను నిరోధించడానికి ముఖ్యమైన వ్యవసాయం, పరిశ్రమలు, ఇతర రంగాలలో స్థిరమైన పద్ధతులను ప్రోత్సహించడం. అటవీ నిర్మూలనను తగ్గించడం అత్యవసరం. వాతావరణ మార్పుల ప్రభావాలను ఎదుర్కోవడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి. విపరీతమైన వాతావరణ సంఘటనలకు తట్టుకోగల మౌలిక సదుపాయాలను నిర్మించడం, సహజ రక్షణను అందించే పర్యావరణ వ్యవస్థలను పునరుద్ధరించడం అవసరం. యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టకపోతే, రాబోయే తరాలకు అగ్ని గుండాన్ని.. ప్రళయ విధ్వంసాన్ని మాత్రమే అందించగలుగుతాం. ఇప్పటికే ప్రకృతి మోగిస్తున్న ప్రమాద ఘంటికలను నిర్లక్ష్యం చేస్తే, పొరపాట్లు సరిదిద్దుకునే అవకాశం ఎప్పటికీ దొరకదుగాక దొరకదు.

ఎన్నికల కమిషన్ దిగజారుడుతనం

డి.రాజా
సిపిఐ ప్రధాన కార్యదర్శి

స్వతంత్ర భారతదేశం ప్రజాతంత్ర గణతంత్ర రాజ్యం (రిపబ్లిక్)గా తన ప్రస్థానం ప్రారంభించింది. ఈ విశాలమైన, మతపరంగా భిన్నత్వంతో కూడిన, అల్పాదాయ దేశంలో ప్రాతినిధ్య ప్రజాస్వామ్యం మనజాలదని చాలామంది సందేహాలు వ్యక్తంచేశారు. పశ్చిమ దేశాల్లో ఈ అనుమానాలు వ్యక్తమవుతూవుండగా, మనదేశంలోని గ్రూపులు కూడా ప్రాతినిధ్య పార్లమెంటరీ ప్రజాస్వామ్యం పట్ల సందేహాలు వ్యక్తం చేశారు. మెజారిటీ మతాన్ని అధికారిక మతంగా ప్రకటించి, ఇతర పౌరులందరినీ రెండవ తరగతి ప్రతిపత్తితో పరిగణించే మతరాజ్యాన్ని వారుకోరుకున్నారు. మన రిపబ్లిక్, రాజ్యాంగం స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే మూడు భావాల సమ్మేళనాన్ని ప్రతిపాదించాయి. కాగా నిమ్నోన్నతాలు, పితృస్వామ్యం, మెజారిటీ ఆధిపత్య భారతదేశాన్ని కొందరు కోరుకున్నారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ నాయకత్వంలోని ఈ శక్తులు మన రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని మొదటి రోజు నుంచీ ధిక్కరిస్తున్నాయి. ఈ శక్తులు గనుక అధికారం చేజిక్కించుకుంటే, వారి దాడికి తొలి లక్ష్యం మన రాజ్యాంగం, అందులో పొందిపరిచిన విలువలు, మన స్వాతంత్ర్య పోరాట సమ్మిళిత వారసత్వం అనేది స్పష్టం. గత పదేళ్ల ఆర్ఎస్ఎస్ –బిజెపి దుష్పరిపాలనలో మన రాజ్యాంగ చట్టం కనీవినీఎరుగని ఒత్తిళ్లకు గురైంది. పౌరసత్వ (సవరణ) చట్టం ద్వారా మన మూలలపై దాడిచేసింది, మన సమ్మిళత చరిత్రను వక్రీకరించింది. ఇప్పుడు మన రాజ్యాంగ వ్యవస్థలు సహా మన సంస్థల నిజాయితీని వమ్ముచేసేందుకు బిజెపి నడుంకట్టింది. ప్రస్తుత ఎన్నికల కాలంలో భారత ఎన్నికల కమిషన్ విషయంలో ఇది సుస్పష్టంగా వ్యక్తమైంది. ఎన్నికల క్రమంపై బిజెపి దాడి బహుముఖం. ఎన్నికల ఫలితాలను ముందుగానే ఊహించేటంతగా ఎన్నికల నిర్వహణలోని నిజాయితీని దెబ్బతీసేందుకు అవన్నీ ఉద్దేశించబడ్డాయి. ఎన్నికల క్రమంలో నిజాయితీని దెబ్బతీసి, ఎన్నికలను అర్థరహితం చేసేందుకు ఒక పథకం ప్రకారం ఎన్నికల వ్యవస్థపై దాడి మొదలైంది. దీంతోపాటు పార్లమెంటు, అసెంబ్లీల వంటి ప్రజాప్రాతినిధ్యం రాజ్యాంగ సంస్థలపై దాడి జరుగుతోంది. మన పార్లమెంటరీ ప్రజాస్వామ్య పునాదులనే హరించటం, పౌరుల తీర్పును అర్థరహితం చేయటం దీని ఉద్దేశం. రాజ్యాంగ విరుద్ధమైనవిగా ఇప్పుడు కొట్టివేయబడిన ఎన్నికల బాండ్‌ల ద్వారా రాజకీయ క్షేత్రాన్ని అవినీతి మయం చేయటానికి బిజెపి ప్రయత్నించింది. అవినీతిని చట్టబద్ధంచేయటానికి, అక్రమంగా ఆర్జించిన ధనాన్ని ఎన్నికల్లో కుమ్మరించటానికి అది యత్నించింది. ఆ తడుపరి , 'ఒక దేశం– ఒక ఎన్నికలు' ను బలవంతంగా ముందుకుతెచ్చింది. అది మన రిపబ్లిక్ ఫెడరల్ స్వభావాన్ని నీరుగార్చుతుంది, ఓటర్ల తీర్పుకు, ఎన్నుకోబడిన రాష్ట్ర ప్రభుత్వాల స్వయంప్రతిపత్తికి అవరోధం కల్పిస్తుంది. ప్రధాన ఎన్నికల అధికారి (సిఇసి) ఇతర ఎన్నికల కమిషనర్‌ల చట్టం, 2023 , పేరుతో ఎన్నికల నిజాయితీపై మరింత తీవ్రమైన దాడిజరిగింది. అది సిఇసి, ఇతర కమిషనర్‌ల నియామకంపై ప్రధానమంత్రికి, కార్యనిర్వాహక వర్గానికి ఆధిపత్యం ఇచ్చింది. ఇది ఏ విధంగా పదేపదే బిజెపికి ఎలా సహాయపడిందో ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో మనం చూస్తున్నాం. స్వేచ్ఛగా, సజావుగా ఎన్నికల నిర్వహణకు అన్ని పక్షాలకు సమాన స్థాయి క్షేత్రం కల్పించటం తప్పనిసరి. కాని ఎన్నికల కమిషన్ ప్రతిపక్షపార్టీలకు దాన్ని నిరాకరించటాన్ని చూస్తున్నాం. రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ఇలా చెబుతోంది:. 'ఎన్నికల పర్యవేక్షణ, మార్గనిర్దశన, నియంత్రణ ఎన్నికల కమిషన్‌కు దఖలుపడుతుంది.' ఈ ఆర్టికల్ 324 ఎన్నికల కమిషన్‌ను ఒక బలమైన, స్వతంత్ర, శాశ్వత సంస్థగా ఊహించింది. అది భారత రాజ్యాంగం నుంచి నేరుగా తన అధికారాన్ని పొందుతుంది. స్వేచ్ఛగా, సజావుగా ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఇసిఐకి విస్తారమైన రాజ్యాంగ ఆదేశం, అధికారాలున్నాయి. 2017లో తమిళనాడులో ఆర్‌కె నగర్ అసెంబ్లీ నియోజకవర్గానికి ఉప ఎన్నికను ఎన్నికల కమిషన్ రద్దు చేసిందంటే దానికున్న విస్తృతాధికారాన్ని మనం అర్థం చేసుకోవచ్చు. విచ్చలవిడిగా డబ్బు పంపిణీ చేయటం ఆ ఉప ఎన్నికను ''తీవ్రంగా కలుషితం'' చేసిందన్న కారణంగా అది ఆ తీవ్రమైన చర్య తీసుకుంది. అటువంటి సంస్థ, ఇప్పుడు బిజెపి నాయకులు నిత్యం ఎన్నికల నమూనా ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘిస్తున్నా కోరలులేని పులిలా వ్యవహరించటం బాధాకరం. బిజెపి, ప్రధానమంత్రి మోదీ రామమందిరం అంశాన్ని లేవనెత్తుతూ తమ ప్రచారం ప్రారంభించారు. అయితే ఇసిఐ దాన్ని పరిగణనలోకి తీసుకోలేదు. అయితే ప్రజలు బిజెపి దిమ్మతిరిగేటట్లు ఉపాధి, ధరల పెరుగుదల, 10 సంవత్సరాల బిజెపి దుష్పరిపాలన సమస్యలకు ప్రాధాన్యత ఇచ్చారు. బిజెపి లేవనెత్తిన మందిరం ప్రచారంలో కొట్టుకుపోవటానికి ప్రజలు తిరస్కరించటంతో మోదీ, బిజెపి దిక్కుతోచని స్థితిలో తమకు తెలిసిన ఒకే విద్య –మతమార్గాల్లో ప్రజలను విభజించేందుకు ప్రయత్నించారు. అప్పటిదాకాచేస్తున్న మోదీ గ్యారంటీలు, వికసిత్ భారత్ ప్రచారాన్ని రాత్రికిరాత్రి వదిలిపెట్టి ద్వేషం, చీలికలు రెచ్చగొట్టటం మొదలుపెట్టారు. ప్రధానమంత్రి బాహాటంగా మైనారిటీ – వ్యతిరేక వ్యాఖ్యలుచేశారు. ప్రతిపక్ష కూటమి అధికారంలోకివస్తే దేశసంపదను ముస్లింలకు పంచిపెడుతుందని నిరాధారమైన ఆరోపణ చేశారు. మానినపుండును గెలికేటటువంటి ఈ వ్యాఖ్యలు నమూనా ప్రవర్తనా నియమావళికే కాదు, రాజ్యాంగంలో పొందుపరిచిన లౌకికత, సమానత్వం భావాల స్ఫూర్తికి కూడా ఉల్లంఘన. ఓటమి ప్రమాదాన్ని గ్రహించిన ప్రధానమంత్రి మత మనోభావాలు రెచ్చగొట్టేందుకు ప్రయత్నించారు. నమూనా ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినందుకు నరేంద్రమోదీ, బిజెపిలపై ఇసిఐ చర్యను డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 23 ,2024న నేను ప్రధాన ఎన్నికల కమిషనర్‌కు లేఖ రాశాను. ఇందుకు స్పందించిన ఎన్నికల కమిషన్ కవ్వింపు వ్యాఖ్యలు చేసిన నరేంద్రమోదీకి కాకుండా బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డాకు నోటీసు పంపింది.''రాజకీయ సంవాదంలో ఉన్నత ప్రమాణాలు నెలకొల్పమని, ప్రవర్తనా నియమావళి సూత్రీకరణను, భావనను పాటించమని మీ స్టార్ కాంపెయినర్‌ల దృష్టికి తెండి'' అని అందులో కోరింది. అటువంటి ఉల్లంఘనలు జరిగినప్పుడు ఇసిఐ గతంలో నేరుగా ప్రచారకులకు అటువంటి అభిశంసన నోటీసులు పంపేది. అయితే నేను, ఇతర ప్రతిపక్ష నాయకులు తమ లేఖల్లో స్పష్టంగా చెప్పినట్లు ప్రధానమంత్రి ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారని ఇసిఐ అర్థోక్తిలో అంగీకరించింది. అయితే ప్రధాని మోదీకి నోటీసు పంపడానికి ధైర్యం చేయలేదు. అంతేకాదు, సమతులనం గావించేందుకు ఇసిఐ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేకు కూడా నోటీసు పంపింది. ప్రధానమంత్రి చేసిన అత్యంత వివాదాస్పద ప్రసంగం టెలివిజన్‌లో, సోషల్ మీడియాలో పలుమార్లు ప్రసారమైనా ఇసిఐ ఎటువంటి చర్యతీసుకోలేదు. కఠినమైన చర్య అవసరమైనప్పుడు ఇసిఐ శక్తిహీనత ప్రదర్శించింది. ప్రధాని మోదీ , బిజెపి ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని పచ్చి అబద్ధాలు, వక్రీకరణతో వాతావరణాన్ని మరింత కలుషితంచేశారు. అయితే ఇసిఐ ఎట్టి చర్య తీసుకోలేదు. సూరత్‌లో ప్రతిపక్షాల అభ్యర్థులందరూ తమ నామినేషన్‌లు ఉపసంహరించుకోవలసి వచ్చింది. బిజెపి అభ్యర్థి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. ఇండోర్, ఖజురహోల్లో కూడా అటువంటి ప్రయత్నాలు జరిగాయి. ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులు, స్వతంత్రులు దేశం నలుమూలనుండీ అధికారుల పక్షపాత వైఖరిపై ఆరోపణలు చేశారు. ఎక్కడా దర్యాప్తు చేయలేదు. చర్య తీసుకోలేదు. కర్నాటకలో ఓటింగ్ జరిగేటప్పుడు పచ్చి మత కవ్వింపు అడ్వర్టయిజమెంట్‌ను కర్నాటక బిజెపి ఇసిఐ ఆదేశాలపై సోషల్ మీడియా నుంచి ఉపసంహరించుకుంది. దేశంలో వ్యవస్థలు ఎంతగా దిగజారాలని ఆర్ఎస్ఎస్–బిజెపి కోరుకుంటున్నాయో అందుకివి సూచనప్రాయాలు. ఇవి మన ప్రజలకు వినాశక పర్యవసానాలతో కూడినవి. ప్రారంభంలోనే చెప్పినట్లు, మన రాజ్యాంగం, దాని విలువల పట్ల, పార్లమెంటరీ ప్రజాస్వామ్యం పట్ల ఆర్ఎస్ఎస్ ఏహ్యత బయటపడింది. ఆర్ఎస్ఎస్ వంటి ప్రజాస్వామిక వ్యతిరేక సంస్థలు భయాందోళనలు, సవాళ్లు, బెదిరింపులు ఎన్నిచేసినప్పటికీ భారతదేశంలో ప్రజాస్వామ్యం మనుగడ సాగిస్తున్నది. ప్రజాప్రాతినిధ్య, లౌకిక, ప్రజాస్వామ్యంలో ప్రజల విశ్వాసం, సంస్థల నిభాయింపు శక్తి ఇందుకు కారణం. ప్రజాస్వామ్య దేశంగా మన దేశం మనుగడ సాగించాలంటే ఈ రెండూ కీలకం. ప్రజలు స్వతంత్రంగా ఓటుహక్కు వినియోగించుకోవటం మన రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, సంస్థల రక్షణకు తప్పనిసరి అవసరం. అయితే రాజీపడే ఇసిఐ వైఖరి మనదేశ జీవనంలో అత్యంత ప్రధానమైన ఎన్నికల విన్యాసాన్ని దెబ్బతీస్తున్నది. ప్రజల తీర్పు ప్రభుత్వం మార్పుకేపరిమితం కాదు. స్వాతంత్ర్య సమరయోధులు త్యాగాలతో నిర్మించిన మన దేశ స్వభావాన్ని కాపాడుతుంది. మన ప్రజలందరి పురోగతికి సమానత్వం, సెక్యూలరిజం, సంక్షేమవ్యవస్థ, సమాఖ్య వ్యవస్థ, సామాజిక న్యాయం వంటి కీలకమైన ఆదర్శాలు ఎంతో ముఖ్యం. మన ప్రజల ప్రయోజనాలు పరిరక్షించబడాలంటే కీలకమైన సంస్థల స్వతంత్రత, నిజాయితీ పరిరక్షణ అవసరం. స్వేచ్ఛగా, సజావుగా ఓటు హక్కు వినియోగించుకోవటం మన ప్రజాస్వామ్యానికి కీలకం. రాజ్యాంగం ఇచ్చిన ఆ హక్కును ప్రజలకు అందించాల్సింది ఇసిఐ. ప్రజలకు సేవ చేయాల్సిన ఇసిఐ తన అధికారాన్ని పొందవలసింది రాజ్యాంగం నుంచిగాని పాలకపార్టీ నుంచి కాదు. మితవాద శక్తులు వ్యవస్థలను స్వాధీనం చేసుకుంటున్న ప్రస్తుత పరిస్థితిలో ప్రజలు, రాజకీయపార్టీలు నిఘాతో ఉండాలి. ప్రజలు బిజెపిని తిరస్కరిస్తున్నారు. ప్రజలతీర్పును గౌరవించవలసింది. రక్షించవలసిందీ వ్యవస్థలు.

> బిజెపి లేవనెత్తిన మందిరం ప్రచారంలో కొట్టుకుపోవటానికి ప్రజలు తిరస్కరించటంతో మోదీ, బిజెపి దిక్కుతోచని స్థితిలో తమకు తెలిసిన ఒకే విద్య – మతమార్గాల్లో ప్రజలను విభజించేందుకు ప్రయత్నించారు. అప్పటిదాకా చేస్తున్న మోదీ గ్యారంటీలు, వికసిత్ భారత్ ప్రచారాన్ని రాత్రికిరాత్రి వదిలిపెట్టి ద్వేషం, చీలికలు రెచ్చగొట్టటం మొదలుపెట్టారు. ప్రతిపక్ష కూటమి అధికారంలోకి వస్తే దేశ సంపదను ముస్లింలకు పంచిపెడుతుందని నిరాధారమైన ఆరోపణ చేశారు. మానినపుండును గెలికేటటువంటి ఈ వ్యాఖ్యలు నమూనా ప్రవర్తనా నియమావళికే కాదు, రాజ్యాంగంలో పొందుపరిచిన లౌకికత, సమానత్వం భావాల స్ఫూర్తికి కూడా ఉల్లంఘన.

> ప్రజలకు సేవచేయాల్సిన ఇసిఐ తన అధికారాన్ని పొందవలసింది రాజ్యాంగం నుంచిగాని పాలకపార్టీ నుంచి కాదు. మితవాద శక్తులు వ్యవస్థలను స్వాధీనం చేసుకుంటున్న ప్రస్తుత పరిస్థితిలో ప్రజలు, రాజకీయపార్టీలు నిఘాతో ఉండాలి. ప్రజలు బిజెపిని తిరస్కరిస్తున్నారు. ఇప్పుడు ప్రజల తీర్పును గౌరవించవలసింది. రక్షించవలసిందీ వ్యవస్థలు.

నేతన్న జీవితం.. ప్రశ్నార్థకం

శిక్షణ, ఉత్పత్తి, మార్కెటింగ్, తద్వారా వచ్చే లాభాలు.. పరిశ్రమ ఏదైనా ఈ మూల సూత్రాలపైనే భవితవ్యం ఆధార పడి ఉంటుంది. మారుతోన్న కాలానుగుణంగా డిమాండ్ ఉన్న వస్తువులను ఉత్పత్తితో పాటు మార్కెంటింగ్ చేసి లాభాల బాటలో సాగకుంటే.. ఎప్పుడోకప్పుడు పతనం తప్పదు. ప్రస్తుతం తెలంగాణలోని చేనేతరంగ భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారింది. శరవేగంగా మారుతోన్న కాలానుగుణంగా వస్త్ర పరిశ్రమల్లో మార్పులను అంచనా వేయలేక, కేవలం ప్రభుత్వంపైనే ఆధారపడడం వల్ల..నేడు చేనేత రంగం తీవ్ర సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోంది. ఈ సవాల్‌ను స్వీకరించిన ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త ఆలోచనలతో ప్రణాళిక సిద్ధం చేస్తుంది. ఇటీవల సిఎం రేవంత్ రెడ్డి పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులకు దిశా నిర్దేశం చేసిన తీరు చేనేతల భవిష్యత్‌కు ఉపయోగపడేలా ఉంది. రాష్ట్రంలోని వస్త్ర పరిశ్రమను గట్టెక్కించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తుంది. తెలంగాణ ఇండస్ట్రీయల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ కార్యచరణలో చూపే అవకాశాలున్నాయి. చేనేత కార్మికులకు శిక్షణ, పెట్టుబడికి వడ్డీలేని రుణాలు, డిమాండ్ ఉన్న వస్త్రాల ఉత్పత్తి, మార్కెటింగ్ సదుపాయం.. తదితర అత్యంత కీలకం. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని కార్యచరణలో చూపితే.. చేనేత రంగానికి పూర్వవైభవం వచ్చే అవకాశాలుంటాయి. ఎన్నికల కోడ్ ముగిశాక.. పూర్తి స్థాయి కార్యచరణ చేపట్టే అవకాశాలున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వ లక్ష్యం నెరవేడం.. అంత ఈజీ కాదు. కార్మికులు, సహకార సంఘాల ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో చాలా అవసరం. తెలంగాణలో 928 చేనేత సహకార సంఘాలతో పాటు వ్యక్తిగత కార్మికులు కలుపుకుంటే.. ప్రస్తుతం 50 వేల మంది కార్మికులున్నారు. గత పదేళ్ల క్రితంతో పోల్చుకుంటే.. సగం వరకు కార్మికులు తగ్గారు. ఇందుకు అనేక కారణాలున్నాయి. అయితే.. ప్రస్తుత పరిస్థితుల్లో చేనేత వస్త్రాల నిల్వలు భారీగా పేరుక పోయాయి. అటు టెస్కోలో, ఇటు సహకార సంఘాల గోదాముల్లో చెద్దర్లు, లుంగీలు, బెడ్ షీట్లు.. ఇలా పలు రకాల వస్త్రాల నిల్వలున్నాయి. వాటికి మార్కెట్‌లో డిమాండ్ లేక పోవడం వల్ల కొనుగోళ్లు జరగడం లేదు. దీంతో సుమారు 400 కోట్ల విలువ చేసే వస్త్రాల నిల్వలు గోదాముల్లో ముక్కిపోతున్నాయి. వీటిని సేల్స్ చేయడం టెస్కోకు తలకు మించిన భారంగా మారింది. ప్రతీ సోమవారం ఉద్యోగులు చేనేత వస్త్రాలు ధరించాలనే నిబంధన ఉంది. కాని.. నేతన్నలు వాటిని ఉత్పత్తి చేయడం లేదు. చేనేత కార్మికుల వస్త్రాలు కొనుగోలు చేయాలని ఉన్నా.. అందుబాటులో లేక పోవడంతో మార్కెట్‌లో కొనుగోలు చేసి ధరిస్తున్నారు ఉద్యోగులు. గతంలోనూ శిక్షణ కేంద్రం ద్వారా మార్కెట్‌కు అనుగుణంగా చేనేత ఉత్పత్తులు జరిగేవి. మార్కెటింగ్ ద్వారా లాభాలు కూడా వచ్చేవి. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని సిరిసిల్లలో 1990లో చేనేత శిక్షణ కేంద్రాన్ని అప్పటి ప్రభుత్వం ప్రారంభించింది. 2006 తరువాత దీన్ని కరీంనగర్‌కు మార్చారు. రాజకీయ, నాటకీయ పరిణామంలో భాగంగా 2014 డిసెంబరు చివరన తిరిగి సిరిసిల్లకు కేంద్రాన్ని తరలించి మూసి వేశారు. కేంద్ర ప్రభుత్వ పరిధిలో హైదరాబాద్ వీవర్ సర్వీసింగ్ సెంటర్ కూడా ఉంది. ఇది కూడా నామా మాత్రం. గత ప్రభుత్వాల నిర్లక్ష్యం ఇందుకు అద్దం పడుతుంది. అత్యాధునిక పద్ధతిలో డిమాండ్ ఉన్న వస్త్రాలపై కార్మికులకు శిక్షణ ఇచ్చి.. ఆయా రకాల ఉత్పత్తులతో లాభాలు ఆర్జించే అవకాశాలున్నా, ఆ దిశగా చర్యలేవీ చేపట్టడం లేదు. మార్కెట్ పోటీకి అనుగుణంగా వస్త్రోత్పత్తులు జరగని పరిస్థితులు ఏర్పడ్డాయి. పదేళ్ల క్రితం వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా క్లస్టర్లుగా ఏర్పాటు చేసి చేనేత కార్మికులకు శిక్షణ కార్యక్రమాలు చేపట్టేవి. గత పదేళ్లుగా ఈ ఊసే లేదు. దీనికి తోడు టెస్కోను విస్తరించి.. బ్రాండ్ ఇమేజ్‌ను పెంచే విధంగా కృషి కూడా జరగలేదు. ఉమ్మడి రాష్ట్రంలో అప్కో సింబల్‌కు దేశ వ్యాప్తంగా మంచి పేరుండేది. తెలంగాణలోని పేరెన్నిక గల వస్త్రాలకు మంచి డిమాండ్ ఉండేది. కరీంనగర్ జిల్లాకు చెందిన కొత్తపల్లి దోవతులు, చీరలు.. నల్గొండ టైబూఅండ్‌డై, పోచంపల్లి చీరలు, కాటన్ షర్టింగ్.. ఇలాపలు వస్త్రాలకు ఎంత ధరైనా చెల్లించి కొనుగోలు చేసేవారు. ప్రభుత్వాలు ఏర్పాటుచేసే ఎగ్జిబిషన్‌కు మంచిస్పందన ఉండేది. గతంలో అప్కోటెడ్ మార్క్‌తో వస్త్రాలు విరివిగా అమ్ముడు పోయేవి. దురదృష్టవశాత్తు గత పదేళ్ల కాలంలో టెస్కో పూర్తిస్థాయిలో నిర్వీర్యమైంది. ప్రస్తుతం టెస్కో గుర్తింపు, నాణ్యత, నమ్మకాన్ని మార్కెట్‌లో పెంచాల్సిన అసరం ఎంతైనా ఉంది. ఆ దిశగా కృషి జరగాలి. చేనేత సంఘాల్లో ఉత్పత్తి అయ్యే వస్త్రానాణ్యతను గుర్తించేలా టెస్టింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేయాలి. ఇందులోని నిపుణులు సర్టిఫైడ్ చేసి నాణ్యతను గుర్తించి మార్కెట్‌లో విక్రయాలు చేయించాలి. ప్రస్తుత సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడిరచి అనేక రంగాలు అభివృద్ధి చెందుతున్నాయి. చేనేత పరిశ్రమ మాత్రం వెనక్కి వెళ్తోంది. ఈ పరిశ్రమను గట్టెక్కించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏ మేరకు చర్యలు తీసుకుంటుందో వేచి చూడాలి. పరిశ్రమ అభివృద్ధితో పాటు సంక్షేమంపై ప్రత్యేకదృష్టిసారిస్తే చేనేతలకు భవిష్యత్ ఉంటుంది.

చిలగాని జనార్ధన్
8121938106

ప్రాణాంతకంగా ఆహార నాణ్యత!

ఇటీవల ఫుడ్ సేఫ్టీ అధికారులు, టాస్క్ ఫోర్స్ బృందం సభ్యులు హైదరాబాద్ లోని రెస్టారెంట్లు, ఫైవ్ స్టార్ హోటళ్లలో తనిఖీలు చేపట్టారు. ఆహార పదార్థాల శాంపిల్స్‌ను సేకరించి అక్కడ ఫుడ్ సేఫ్టీ రూల్స్ పాటించడం లేదని గుర్తించారు. స్ట్రీట్ ఫుడ్ అమ్మే ప్రాంతాల్లోనూ ఇదే పరిస్థితి వారికి కనిపించింది. పురుగులుపట్టిన, కాలం చెల్లిన ఆహార పదార్థాలు, కల్తీ మసాలాలు, మళ్లీ మళ్లీ కాచి వాడుతున్న నూనెలు, అపరిశుభ్రమైన వంటశాలలు ఉన్నట్లు నిర్ధారించారు. 40కి పైగా హోటళ్లపై కేసులు నమోదు చేశారు. హైదరాబాద్‌లోనే కాదు.. తెలంగాణలోని అన్ని పట్టణాల్లో ఇలాంటి పరిస్థితే ఉన్నది. ఇది ప్రజలకు ప్రాణాంతకంగా మారుతున్నది. ఫుడ్‌సేఫ్టీ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఏఐ) ప్రకారం హోటళ్లు తప్పనిసరిగా నిబంధనలుపాటించాలి. వంటశాల పరిశుభ్రంగా ఉంచడమే కాకుండా పక్కాగా డ్రైనేజీ వ్యవస్థ ఉండాలి. వంటపాత్రల నుంచి వంట చేసే వ్యక్తి, వడ్డించే వారు పరిశుభ్రత పాటించాలి. అంటువ్యాధులు లేవని వారు వైద్యుల నుంచి ధ్రువీకరణ పొందాలి. ప్రతి హోటల్‌కు లైసెన్సు తప్పనిసరి. కానీ చాలా హోటళ్లు నిబంధనలు పాటించడంలేదు. ఒక రిజిస్ట్రేషన్‌తోనే ఆ చుట్టుపక్కల రెండుమూడు హోటళ్లు నడుపుతున్నారు. దీంతో హోటళ్లలో కలుషిత ఆహారం వల్ల ప్రజలు అనేక అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారు. దీర్ఘకాలం పాటు కలుషిత ఆహారం తింటే జీర్ణకోశం పాడైపోవడం, చూపు మందగించడం, కీళ్ల నొప్పులు, క్యాన్సర్, గుండెపోటు, పక్షవాతం వంటి రోగాలు వచ్చే ప్రమాదమున్నదని వైద్యులు హెచ్చరిస్తున్నారు. కలుషిత ఆహారం తినడం వల్ల ప్రపంచవ్యాప్తంగా ప్రతి యేటా 60 కోట్ల మంది అనారోగ్యం పాలవుతున్నారు. 4.2 లక్షల మంది ప్రాణాలు కోల్పోతున్నారు. అందులో 40 శాతం ఐదేళ్ల లోపు చిన్నారులే ఉంటున్నారు. ఇంటి భోజనాన్ని కాదని బయట ఫుడ్ తినే ప్రతి 10 మందిలో కచ్చితంగా ఒక్కరైనా తీవ్ర అనారోగ్యం బారిన పడుతున్నారని డబ్ల్యూహెచ్‌వో పలు దేశాల్లో నిర్వహించిన సర్వే ద్వారా స్పష్టం చేసింది. భారత దేశ సగటు ఆయుర్దాయం 69 సంవత్సరాలు కాగా, చైనాలో అది 76 గా, అమెరికాలో 79 గా ఉంది. కల్తీ ఆహారం వల్లే

దండకారుణ్యంలో మారణహోమం

మావోయిస్టుల ఏరివేత పేరుతో వందలాది మందిని వధిస్తున్న సైన్యాలు సామాన్యుల పరిస్థితి దయనీయం

ప్రజాపక్షం/ఖమ్మం : దండకారుణ్యంలో మారణ హోమం కొనసాగుతుంది. బిజెపి రెండవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత మావోయిస్టు ఏరివేత లక్ష్యంగా ఛత్తీస్‌గఢ్, ఆంధ్రా, ఒడిశా, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో వేలాది మందిని సైన్యాన్ని మోహరించింది. ఆధునిక యంత్రాలతో మావోయిస్టుల వేట మొదలు పెట్టింది. ఏడాది కాలంలో నారాయణపూర్, దంతెవాడ, బస్తర్, బీజాపూర్ తదితర మావోయిస్టు ప్రభావిత జిల్లాల్లో వేలాది మంది పోలీసులతో ప్రత్యేక క్యాంపును ఏర్పాటు చేసింది. క్యాంపుల్లో ఉన్న పోలీసులు అడవులను జల్లెడ పడుతున్నారు. ఇక్కడ మావోయిస్టు ల తీరు సరైందని లేదా మావోయిస్టుల హింసాత్మక చర్యలు సమ్మతమని ఎవరు భావించడం లేదు. కానీ ప్రభుత్వమే మావోయిస్టులను ఎన్‌కౌంటర్ల పేరుతో హతమార్చుకుంటూ పోవడం పై నిరసన వ్యక్త మవుతుంది. అన్నింటికి మించి బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు ఛత్తీస్‌గఢ్ సహా దండకారుణ్యంలోని ఖనిజ సంపదను కట్టిపెట్టడం కోసమే మావోయిస్టుల ఏరివేత కార్యక్రమాన్ని ప్రారంభించిందన్న ఆరోపణలను ఎదుర్కొంటుంది. నెల రోజుల కాలంలోనే 200 మంది మావోయిస్టులు పోలీసుల దాడుల్లో మరణించారు. మావోయిస్టులు కూడా పోలీసులు లక్ష్యంగా ఏర్పాటు చేస్తున్న మందుపాతరలు, దాడులు సరైనవి కాదన్న భావన వ్యక్తమవుతుంది. కాని మావోయిస్టులను పూర్తిగా నిర్మూలించేందుకు ఆపరేషన్ జల శక్తి పేరుతో సాగుతున్న ఈ మారణ హోమానికి ప్రభుత్వం ముగింపు పలకాల్సి ఉంది. ఇటీవల మావోయిస్టులు ప్రకటించినట్లు రాకెట్ దాడులకు సామాన్యులు బలవుతున్నారు. పోలీసులు మావోయిస్టుల మధ్య సామాన్య గిరిజన జీవితం అతలాకుతలమవుతుంది. ఎప్పుడు ఏ వైపు నుంచి ఎవరు దాడి చేస్తారోనన్న భయంతో ప్రాణాలను పిడికిట పట్టుకుని జీవిస్తున్నారు. పోలీసులకు సహకరిస్తున్నారని మావోయిస్టులు ఇన్ఫార్మర్ల పేరిట హతమారుస్తుంటే పోలీసులు మావోయిస్టు సానుభూతిపరులంటూ అరెస్టులు చేయడం లేదా ఎదురు కాల్పుల పేరిట హతమార్చడం చేస్తున్నారు. భారతదేశంలోనే ప్రకృతి సంపదలకు నిలయంగా ప్రత్యేక వేష, భాష కలిగిన ఒక ప్రత్యేక సంస్కృతి కలిగిన గిరిజన తెగ నివసించే దండకారుణ్యం రక్తంతో తడిసి ముద్దవుతుంది. మావోయిస్టులు ఇటు ప్రభుత్వం కూడా ఈ మారణ హోమం పై ఆలోచన చేయాల్సి ఉంది. కాల్పుల విరమణ జరగక పోతే ఒకప్పుడు ఛత్తీస్‌గఢ్ దండ కారుణ్యం అని కథలుగా చెప్పుకోవాల్సి ఉంటుంది. నిజంగా మానవ హక్కుల సంఘాలు, ఇతర ప్రజాస్వామిక వాదులు ఆరోపిస్తున్నట్లుగా ప్రకృతి సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టేందుకే మావోయిస్టుల ఏరివేత జరుగుతుంటే దీనిపై ప్రభుత్వం ఖచ్చితంగా పునరాలోచన చేయాలి. ఛతీస్‌గఢ్‌లో మావోయిస్టుల ఏరివేత పేరుతో ఒక జాతిని అంతం చేసే ఈ ఆపరేషన్‌కు ముగింపు పలకాల్సి ఉంది.

ఎన్‌కౌంటర్‌లో మృతిలు వీరే...

ప్రజాపక్షం/ఖమ్మం : దంతెవాడ, నారాయణపూర్, బస్తర్ జిల్లాల సరిహద్దుల్లో గురువారం జరిగిన ఎదురు కాల్పుల్లో నలుగురు మహిళలు సహా ఎనిమిది మంది మావోయిస్టులు మృతి చెందినట్లు అక్కడి పోలీస్ వర్గాలు ధృవీకరించాయి. పోలీసులు కూంబింగ్ చేస్తూ తిరిగి వస్తున్న సమయంలో మావోయిస్టులు పోలీసులపై కాల్పులు ప్రారంభించారని పోలీసులు కూడా ధీటుగా సమాధానం చెప్పారని పోలీస్ వర్గాలు తెలిపాయి. కాల్పులు ముగిసిన తర్వాత యూనిఫాంలో ఉన్న ఎనిమిది మంది మృతదేహాలు లభ్యమయ్యాయని వీరిలో నలుగురు మహిళలు ఉన్నట్లు వారు తెలిపారు. ఘటన స్థలంలో 303 రకం, 315 రకం తుపాకులు, సెల్‌ఫోన్, బాణం, బాంబు, కుక్కర్, వైర్ లెస్ సెట్, మావోయిస్టుల యూనిఫాం,ఎలక్ట్రిక్ వైర్, మావోయిస్టు ప్రచార సామాగ్రి, కుట్టు మిషన్, రోజు వారి వినియోగ సామాగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో పలువురు మావోయిస్టులు గాయపడ్డారు వారిని పర్వతల్లోకి తీసుకెళ్లి మావోయిస్టులు రక్షించారని పోలీస్ వర్గాలు తెలిపాయి.

తుపాకీ గుండ్లకు ఎదురొడ్డిన ధీశాలి గిరిప్రసాద్

ప్రజాపక్షం/ లక్ష్మి దేవిపల్లి : కార్మిక, కర్షక పేద ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడిన నల్లమల గిరిప్రసాద్ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి పోయాడని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్‌పాషా తెలిపారు. సాయుధ తెలంగాణ పోరాట కాలంలో భూ పోరాటాలకు నాయకత్వం వహించి లక్షలాది ఎకరాలను పేదలకు పంచిన ఘనత గిరిప్రసాద్‌కు దక్కుతుందన్నారు. గిరిప్రసాద్ 27వ వర్ధంతి సందర్భంగా కొత్తగూడెం శేషగిరి భవన్‌లో గిరిప్రసాద్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సాబీర్‌పాషా మాట్లాడుతూ కమ్యూనిస్టు ఉద్యమ ధృవతారగా వెలుగొందిన గిరిప్రసాద్ జీవితం ఆయన చేసిన త్యాగం, స్ఫూర్తిదాయకమన్నారు. ఉన్నత విద్యను వదిలి ఆంధ్ర మహాసభలో చేరి సాయుధ పోరాటానికి ఆయన నాయకత్వం వహించారన్నారు. పేదల సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం గిరిప్రసాద్ నిరంతరం కృషి చేశారని సాబీర్‌పాషా తెలిపారు. కమ్యూనిస్టు ఉద్యమాలను నడిపించడంలో కీలక పాత్ర పోషించిన గిరిప్రసాద్ ఎర్ర జెండాకే వన్నె తెచ్చారన్నారు. ఆయన నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేస్తూ ప్రజా ఉద్యమంలో పాల్గొనడమే ఆయనకు మనమిచ్చే నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ప్రజా సంఘాల బాధ్యులు వట్టికొండ మల్లికార్జున్ రావు, జి. వీరస్వామి, కంచర్ల జమలయ్య, జక్కుల రాములు, భూక్యా శ్రీనివాస్, లక్ష్మి నారాయణ, ఎస్‌కె ఫహీయ్, శ్రీనివాస్, లింగేష్, రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

సమయపాలన లేని రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలి

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి : అఖిల భారత యువజన సమైఖ్య ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం శంకరపట్నం మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. కార్యాలయ సమయంలో అధికారులు, సిబ్బంది ఖాళీ కుర్చీలే దర్శనమిచ్చాయి. ఈ సంధర్భంగా సమయపాలన పాటించని అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రాహ్మణపెల్లి యుగంధర్ డిమాండ్ చేశారు. తమ విధుల్లో తహసీల్దార్ కార్యాలయ అధికారులు ఉదయం 10.30 వరకు ఉండాల్సినప్పటికీ రూ.11 గంటల సమయం దాటినా ఏ ఒక్క అధికారి తహసీల్దార్ కార్యాలయానికి రాలేదని వాపోయారు. అధికారుల కోసం గంటల తరబడి విధ్యార్థులు కుల, నివాస, ఆదాయ సర్టిఫికెట్ల కోసం నిరీక్షిస్తున్నారని , దీన్ని ఏమాత్రం అధికారులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కళాశాలల ప్రారంభ తేదీ దగ్గరవుతున్నా అధికారులు సమయ పాలన పాటించకపోవడం వల్ల చాలా మంది విధ్యార్థులు రోజు మండల కేంద్రానికి రావడం జరుగుతుందని, దీని వల్ల ఆర్థికంగా నష్టం జరుగుతూ సమయం వృధా అవుతుందని ఆయన ఆరోపించారు. వెంటనే స్థానిక శంకరపట్నం రెవెన్యూ అధికారులపై ఆర్డీవో చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని యుగంధర్ హెచ్చరించారు.

ఉద్యోగస్తులకు అండగా ఉండేది కాంగ్రెస్ ప్రభుత్వమే

ప్రజాపక్షం/హుజూర్‌నగర్ : ప్రభుత్వ ఉద్యోగస్తులకు అండగా ఉండేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని టిపిసిసి రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఎం.డి అజీజ్ పాషా అన్నారు.శుక్రవారం రాష్ట్ర నీటిపారుదల,పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం,వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని కోరుతూ పట్టణంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగస్తులను కలసి ఓటర్లను విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత అన్ని స్థాయిల ఉద్యోగులకు ప్రతినెల 1వ తేదీనే జీతాలు అందించడం జరుగుతుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అనతికాలంలోనే ఆరుగ్యారెంటీలను అమలు చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పరిపాలన ప్రభుత్వమని ఆయన అన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సమ్మెట సుబ్బరాజు,గొట్టె రామయ్య,ముశం సత్యనారాయణ,కోల మట్టయ్య,జక్కుల వీరయ్య, బొడ్డు గోవిందరావు,దొంతగాని జగన్,ఇట్టిమళ్ల బెంజిమెన్ పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్నను గెలిపించుకుందాం

ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బరిగెల వెంకటేష్

ప్రజాపక్షం/నల్లగొండ : నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజకీయ పార్టీలకు అతీతంగా మీడియాలో తన గలాన్ని విప్పిన ఎంఎల్‌సి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు పట్టభద్రులంతా మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించుకుందామని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బరిగెల వెంకటేష్ అన్నారు. ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నిరుద్యోగుల్ని మోసం చేసిందని, రాష్ట్రంలో గత పదేళ్లు పాలనలో ఉన్న బిఆర్ఎస్ ఎలాంటి ఉద్యోగాలు నోటిఫికేషన్ ఇవ్వకుండా, ఇచ్చిన ఉద్యోగాలు నోటిఫికేషన్ లో లీకేజీల పేరుతో నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడారని ఆరోపించారు. నిరుద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని హామీలు ఇచ్చి ఎంఎల్‌సి ఎన్నికల్లో పట్టభద్రుల ఓట్లతో గెలిచిన పల్లా రాజేశ్వర్ రెడ్డి రెండు సంవత్సరాల కాలంలోనే తన పదవిని వదిలిపెట్టి పారిపోయారని ఆరోపించారు. ఇప్పటికైనా నిరుద్యోగులు, ఉద్యోగస్తులు, విద్యావంతుల పక్షాన పోరాడేందుకు తీన్మార్ మల్లన్నను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

మల్లన్నకు సిపిఐ(ఎం) సంపూర్ణ మద్దతు

ప్రజాపక్షం /నల్లగొండ : నల్లగొండ, ఖమ్మం,వరంగల్ పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమరయ్య భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నల్లగొండ, ఖమ్మం,వరంగల్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గానికి జరగనున్న శాసనమండలి ఎన్నికల్లో కాంగ్రెస్ కు మద్దతివ్వాలని సిపిఎం రాష్ట్ర పార్టీ నిర్ణయించిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో లౌకిక విలువలు, ప్రజాస్వామ్యం కోసం,ఇండియా బ్లాక్ భాగస్వామి అయిన కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తున్నామన్నారు. దేశవ్యాప్తంగా ఇండియాకుటంలో భాగంగానే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన తీన్మార్ మల్లన్నకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు.అదేవిధంగా ఇప్పుడు కూడా బిజెపిని ఓడించటం కోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మద్దతు ప్రకటిస్తున్నదని, పట్టభద్రులైన ఓటర్లు కాంగ్రెస్ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని, మతోన్మాద బిజెపి, అవకాశవాద బిఆర్ఎస్ అభ్యర్థులకు నిరుద్యోగ యువతీ యువకులు పట్టభద్రుడు ఓటు వేయకుండా తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సిపిఐఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, నారి ఐలయ్య, చిన్నపాక లక్ష్మీనారాయణ, పాలడుగు నాగార్జున, బండ శ్రీశైలం, డబ్బికార్ మల్లేష్, పాలడుగు ప్రభావతి, జిల్లా కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, దండంపల్లి సత్తయ్య మంగారెడ్డి, వెంకటేశ్వర్లు, టి. రాంమూర్తి తదితరులు పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి

మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి

ప్రజాపక్షం/ సూర్యాపేట : నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని గ్రంథాలయం, తాళ్ళగడ్డ, సాయంత్ర సమయంలో జిల్లా కేంద్రంలోని మిని ట్యాంక్ బండ్‌పై వాకర్లతో మల్లన్నను గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ముగియగానే రాష్ట్రంలో ఉద్యోగాల భర్తికి నోటిఫికేషన్లు విడుదల చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. గ్రంథాలయంలో చదువుకునే నిరుద్యోగులకు కూర్చిలు, ఫ్యాడ్లు సరిగ్గా లేవని దామోదర్ రెడ్డి దృష్టికి తీసుకరాగా వెంటనే స్పందించి తన స్వంత ఖర్చులతో కూర్చిలు, ఫ్యాడ్లు ఏర్పాటు చేస్తానని చెప్పారు. వెంటనే చరవాణి ద్వారా గ్రంథాలయంలో కూర్చిలు, ఫ్యాడ్లు ఏర్పాటు చేయాలని స్థానిక వ్యాపారితో మాట్లాడారు. అనంతరం ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి మాట్లాడుతూ తాను పదవ తరగతి నుండి ఇంజనీరింగ్ వరకు గోల్డ్ మెడల్ సాధించానని, అమెరికాలో ప్రముఖ సాఫ్ట్ వేర్ కంపెనీల్లో ఉన్నతమైన ఉద్యోగాన్ని వదిలి పెట్టుకోని నియోజకవర్గ ప్రజలకు సేవ చేసేందుకు ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులు, పట్టభద్రులకు అండగా నిలుస్తుందన్నారు. ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, పట్టణ పార్టీ అధ్యక్షులు అంజద్ అలీ, కౌన్సిలర్లు బైరు శైలేందర్, అనంతుల యాదగిరి, బచ్చలకూరి శ్రీనివాస్, నాయకులు గండూరి రమేష్, వెన్న మధుసూదన్ రెడ్డి, ఆలేటి మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నించే గొంతుక మల్లన్న : పటేల్ రమేష్ రెడ్డి

ప్రజాపక్షం/ సూర్యాపేట టౌన్ : నిరుద్యోగులు, యువత, పట్టభద్రుల సమస్యలపై ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నను నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించాలని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ప్రైవేట్ ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి నాటి అధికార పార్టీ బిఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డికి తీన్మార్ మల్లన్న ముచ్చెమటలు పట్టించారని గుర్తు చేశారు. జిల్లాలోని పట్టభద్రులు ఈనెల 27న జరిగే ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు పెద్దిరెడ్డి రాజా, డాక్టర్ ఊర రాంమూర్తి యాదవ్, కౌన్సిలర్ ఎండి షఫిఉల్లా, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

మల్లన్నను మండలికి పంపుదాం : ఎమ్మెల్యే మందుల సామేల్

ప్రజాపక్షం/ శాలిగౌరారం : ఈ నెల 27న జరగనున్న ఎంఎల్‌సి ఎన్నికలలో ప్రశ్నించే గొంతుక, కెసిఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించుటలో ముఖ్యపాత్ర పోషించిన తీన్మార్ మల్లన్నను గెలిపించాలని తుంగతుర్తి ఎంఎల్‌ఏ మందుల సామెల్ అన్నారు. శుక్రవారం శాలిగౌరారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. శాలిగౌరారం మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే బాధ్యత నాదేనని,ప్రతి కార్యకర్తను కపాడుకుంటానని,ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే ఇటుకుల పాడు రోడ్డును పూర్తి చేస్తామని,కేసీఆర్ పై పోరాటం చేసిన తీన్మార్ మల్లన్నకు అండగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటుకు దీటుగా వైద్యసేవలు

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి : ప్రైవేట్ ఆసుపత్రులకు ధీటుగా ప్రభుత్వ దవాఖానల్లో వైద్య అధికారులు, సిబ్బంది సేవలందించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్‌లోని ప్రభుత్వ ప్రాంతీయ ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా సందర్శించారు. ఈ సంధర్భంగా ప్రతి వార్డును క్షుణ్ణంగా పరిశీలించారు. ఆస్పత్రికి వచ్చిన రోగులతో మాట్లాడారు. డయాలసిస్ కేంద్రం, ఆపరేషన్ థియేటర్, మందులు నిల్వ ఉంచే గది, మెటర్నిటీ వార్డు, లేబర్ రూంతో పాటు పలువార్డులను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సంధర్భంగా గర్భిణీలు, బాలింతలతోనూ మాట్లాడారు. వైద్య సేవలకు సంబంధించి వైద్యాధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాంతీయ ఆరోగ్య కేంద్రంలో రోగులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ప్రైవేట్ దవాఖాన కంటే ప్రభుత్వ దవాఖానల్లో ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నదని పేర్కొన్నారు. ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. అత్యుత్తమ సేవలతోనే ప్రభుత్వ వైద్యంపై ప్రజలకు నమ్మకం కలుగుతుందని చెప్పారు. సాధారణ ప్రసవాలు పెరిగేలా కృషి చేయాలని సూచించారు. రోగులకు నిరంతరం అందుబాటులో ఉంటూ సేవలందించాలని పేర్కొన్నారు. మందులకు కొరత లేకుండా ఎప్పటికప్పుడు చూసుకోవాలని, ఎమర్జెన్సీ మందులు ఎల్లప్పుడూ చర్యలు చూసుకోవాలని సూచించారు. ఇంకా అదనంగా వైద్య సిబ్బందిని నియమించేందుకు కృషి చేస్తానని కలెక్టర్ తెలిపారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పర్యవేక్షణ జరపాలని ఇబ్బందులు కలుగకుండా పర్యవేక్షణ జరపాలని సూచించారు. చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. దవాఖానకు సంబంధించిన ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి నేరుగా తీసుకురావచ్చని వైద్యాధికారులకు సూచించారు. వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ల్యాబ్‌ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. రోజుకు దాదాపు 500 మందికి పరీక్షలు చేస్తున్నామని సిబ్బంది వివరించారు. అదేవిధంగా ఇంక్యుబేటర్ గదిని సందర్శించి అందులో చికిత్స పొందుతున్న చిన్నారులను పరిశీలించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వైద్య సేవల్లో నిర్లక్ష్యం పనికిరాదని జిల్లా కలెక్టర్ సూచించారు. ఎల్లవేళలా ప్రజలకు సేవలు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో హుజురాబాద్ డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో బి.చందు, ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ రాజేందర్ రెడ్డి, తహసీల్దార్ విజయ్ కుమార్, ఎంపిడివో సునీత, వైద్యులు శ్రీకాంత్ రెడ్డి, వాణిలత, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాణం ఖరీదు అక్షరాలా పాతిక లక్షలు

యాజమాన్యంపై తిరగబడ్డ విద్యార్థిని కుటుంబీకులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టిన పోలీసులు

ప్రజాపక్షం/భద్రాచలం : మారుతీ నర్సింగ్ కాలేజీలో బిఎస్‌సి నర్సింగ్ ప్రథమ సం. చదువుతున్న విద్యార్థిని మృతి రాష్ట్రవ్యాప్తంగా తీర్చ సంచలనం రేకెత్తించింది. తీవ్రగాయాలపైన విద్యార్థినీ కారుణ్యను స్థానిక ఏరియా ప్రభుత్వాస్పత్రిలోని ఐసియూ విభాగంలో ఉంచి వైద్య అందించినప్పటికీ ఆరోగ్యపరిస్థితి విషమించి మృతి చెందింది. కాగా విద్యార్థి ప్రాణానికి కళాశాల యాజమాన్యం రూ.25 లక్షల ఖరీదు కట్టినట్లు పలు వాదనలు వినవస్తున్నాయి. కాగా కారుణ్య కుటుంబ సభ్యులు శుక్రవారం కూనవరం రోడ్‌లోని మారుతీ కళాశాల ఆవరణలో తీవ్ర ఆందోళనకు దిగారు. ఒకానొక దశలో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొన్న సందర్భంగా భారీ పోలీస్ బందో బస్తు పెట్టారు. పలు విద్యార్థి, దళి సంఘాలు ఆందోళనకు దిగాయి. విద్యార్థి మృతిపై పలు అనుమానాలు ఉన్నాయని, కళాశాల నిర్లక్ష్య వైఖరి కారణంగానే కారుణ్య మృతి చెందిందని ఆందోళకు దిగాయి. మృతికి రూ.1 కోటి నష్ట పరిహారంతో పాటు కుటుంబ సభ్యుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. కళాశాల కరస్పాండెంట్ పై ఆందోళన కారులు తీవ్ర దుర్భాషలాడుతూ దాడిచేసే ప్రయత్నం చేశారు. దీంతో పోలీసులు అడ్డుతగిలి ఆందోళన కారులను చెదరగొట్టారు. విద్యార్థి పై అంతస్తునుంచి జారి క్రిందపడినట్లు చెబుతున్నారని, కశాళాల ప్రాంగణం అంతా సిసి కెమోరాల పర్యవేక్షణ ఉన్నప్పటికీ విద్యార్థి జారిపడినట్లు చెబుతున్న ప్రదేశంలోనే లోకపోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. కారుణ్య మృతిపై పలు అనుమానాలు ఉన్నాయని, దీనిపై విచారణ జరపాలని, జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పిఓ సంఘటనా స్థలానికి చేరుకుని సమాధానం చెప్పాలని పట్టుపట్టారు. కళాశాల యాజమాన్యం విద్యార్థినీల పట్ల చులుకన భావంతో ఉందని, పలు రకాల ఫీజుల పేరిట వారిని వేదిస్తూ తీవ్ర ఇబ్బందుల పాలు చేస్తున్నారని మండిపడ్డారు. పోలీసులు ఎంత సర్చచెప్పే ప్రయత్నం చేసినప్పటికీ వారి మాటలను సైతం లెక్కపెట్ట లేదు. ఆందోళన చేస్తున్న కుటుంబీకులను పరామర్శించేందుకు సంఘటనా స్థలానికి చేరుకున్న ఎంఎల్‌ఏ డా.తెల్లం వెంకట్రావు చేరుకుని మాట్లాడే ప్రయత్నం చేసినప్పటికీ నిన్నటి నుంటి కంటికి కనిపించని ఎంఎల్‌ఏ ఇప్పుడు వచ్చిన యాజమాన్యానికి అనుకూలంగా మాట్లాడుతున్నారని నిలదీశారు. దీంతో ఎంఎల్‌ఏ వర్గీయులు, ఆందోళన కారులకు నడుమ దోపులాట జరిగింది. దీంతో ఎంఎల్‌ఏ అసహనంతో అక్కడ్నుంచి వెళ్లిపోయారు. ఇదిలా ఉండగా, బాధిత కుటుంబీకులు ప్రాంగణంలో ఉన్న విద్యార్థినీలను దుర్భాషలాడారని, ఇక్కడి జరిగిందంతా మీకు తెలుసని, రేపు ఇదే పరిస్థితి మీకు ఎదురవుతుందని, సంఘటనపై చెప్పాలని విద్యార్థినీలను నీచమైన దుర్భాషలాడారు. దీంతో వారు భయపడి పోయి భోజనం చేయకుండానే గదుల్లో ఉండిపోయారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు దుర్భాలాడిన వారిని మందలించడంతో పాటు విద్యార్థినీలు భోజన చేసేందుకు సహకరించారు. ఇదిలా ఉండగా విద్యార్థిని పై నుండి జారిపడి చనిపోయిందా, లేదా ఏవైనా కారణాల వల్ల పై నుండి దూకి చనిపోయిందా అనేది తెలాల్సి ఉంది.

కేసు నమోదు చేసిన పోలీసులు : కారుణ్య మృతి పై కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. విద్యార్థి పై నుండి దూకి మృతి చెందడానికి గల కారణాలపై తగు విచారణ చేసి న్యాయం చేయాలని కుటుంబీకులు ఫిర్యాదు చేసినట్లు ఎస్సై విజయలక్ష్మి తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆమె చెప్పారు.

ఎఫ్ఎన్‌ఒ సావిత్రిని సస్పెండ్ చేయాలి

ధర్నా

అందుబాటులో విత్తనాలు, ఎరువులు

వ్యవసాయశాఖమంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు

ప్రజాపక్షం/హైదరాబాద్ : రైతుల అవసరాల మేరకు విత్తనాలను అందుబాటులో ఉండే విధంగా పటిష్టమైన చర్యలు తీసుకుంటామని వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులకు సబ్సిడిపై, సరఫరా చేస్తున్న పచ్చిరొట్ట ఎరువుల విత్తనాల పంపిణి వివరాలు, వివిధ జిల్లాల వ్యాప్తంగా అమ్మకాలు, వివిధ కంపెనీలు, మార్కెట్‌లలో రైతులకు అందుబాటులోకి తీసుకొచ్చిన పత్తి ప్యాకెట్ల వివరాలు, అమ్మకాలు, సన్నరకాల లభ్యతపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గత వారంరోజులుగా రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలతో రాష్ట్రం మొత్తం ఒకేసారి పచ్చిరొట్ట విత్తనాలకు కొన్ని కొన్ని ప్రాంతాలలో అధికంగా డిమాండ్ ఏర్పడిందన్నారు. ఆ విత్తనాలను సంబంధిత ఏజెన్సీలతో సీడ్స్, నేషనల్ సీడ్ కార్పోరేషన్‌తో సమన్వయం చేసుకుంటూ, రైతుల అవసరాల మేరకు అందుబాటులో ఉంచుతున్నామని అధికారులు తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 50,942 క్వింటాళ్ల జిలుగు, 11,616 క్వింటాళ్ల జనుము, 236 క్వింటాళ్ల పిల్లి పెసర విత్తనాలను అందుబాటులోకి తీసుకురాగా, 20,518.40 క్వింటాళ్ల విత్తనాలను రైతులు కొనుగోలు చేశారని, (1140.22 కోట్ల సబ్సిడి) 30,400 క్వింటాళ్ల విత్తనాలు రైతులకు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. మిగితా విత్తనాలను కూడా సాధ్యమైనంత త్వరగా తెప్పించి, రైతులకు అందుబాటులో ఉండేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు. గత సంవత్సరం ఆయా కంపెనీల బకాయిలను అధికారులు మంత్రి దృష్టికి తీసుకురాగా, వెంటనే వాటి విడుదలకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. తగినంత విత్తనాలు పంపిణి జరుగుతుందన్నారు. రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, అందరికీ అందించే బాధ్యత ప్రభుత్వానిదన్నారు. అన్ని జిల్లాలలో ఇప్పటికే 56 లక్షల పత్తి ప్యాకెట్లు అందుబాటులోకి తీసుకొచ్చామని, 7.22 లక్షల పత్తివిత్తన ప్యాకెట్‌ల విక్రయం జరిగిందన్నారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రతి గ్రామములో కల్తీ విత్తనాల పట్ల అవగాహనా సదస్సులు నిర్వహిస్తున్నామని, అన్ని రకాల బిటి II పత్తివిత్తనాలు ఒకటేరకం దిగుబడులు వస్తాయన్నారు. కావున రైతులు కేవలం ఒకటి, రెండు రకాలు మెరుగైనవన్న అపోహని వీడనాడాలని, శాస్త్రవేత్తల పరిశోధనల ద్వారా వెల్లడైన విషయాన్ని రైతులకు తెలియచేయవల్సిందిగా మంత్రి అధికారులకు సూచించారు. సన్నరకాల లభ్యతపై కూడా అధికారులు 13,32,827 క్వింటాళ్ళు అందుబాటులో ఉన్నాయని, శుక్రవారం రాజేంద్రనగర్ వ్యవసాయ వర్శిటీ ఆధ్వర్యంలో విత్తన మేళాను కూడా నిర్వహిస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో సన్నసాగును ప్రోత్సహించడం తమ ప్రభుత్వ ఉద్దేశ్యమని మంత్రి తుమ్మల నాగేశ్వర్ అన్నారు. దానికి అనుగుణంగా మొదటివిడతగా వీటికి రూ. 500 బోనస్ ప్రకటించామని, అధికారులు ఈ విషయాల పట్ల రైతులలో అవగాహన కల్పించాలన్నారు. ఈ వానాకాలంలో ఇప్పటికే 6.26 లక్షల టన్నుల యూరియా, 0.76 లక్షల టన్నుల డి.ఎ.పి, 3.84 లక్షల టన్నుల కాంప్లెక్స్, 0.29 లక్షల టన్నుల ఎమ్.ఓ.పి ఎరువులను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. ఇది గతంలో ప్రారంభ నిల్వల కంటే చాలా ఎక్కువని తెలిపారు. అన్ని స్టాక్ పాయింట్‌లను రోజువారి తనిఖీలు చేస్తూ, ఎరువుల సరఫరాలో ఎక్కడా ఆటాంకం రాకుండా సరఫరా చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

10లోగా పాఠశాలల పనులు పూర్తి

జయశంకర్ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి: ప్రతీ ప్రభుత్వ పాఠశాలలో మరుగు దొడ్లు ఉండాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. శుక్రవారం సమీకృత కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో అమ్మ ఆదర్శ పాఠశాలలలో కొనసాగుతున్న పనుల పురోగతిపై విద్యా, మండలప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, పంచాయితి రాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్‌అధికారులు,ఏపీఎంలలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ పాఠశాలలో మరుగు దొడ్లు ఖచ్చితంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పన, త్రాగు నీరు, విద్యుత్ సరఫరా, కిటికీలు, తలుపుల మరమ్మత్తులు చేయించడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా 420 పాఠశాలలో మౌలిక వసతుల కల్పన పనులు చేపట్టడం జరుగుతుందని వాటి కోసం ఇప్పటి వరకు సుమారు 14 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. జూన్ 12 న పాఠశాలలు పునఃప్రారంభం సమయానికి చేపట్టిన అన్ని మరమ్మత్తు పనులను పూర్తి చేయాలనీ అధికారులను ఆదేశించారు. కొన్ని పాఠశాలలో మన ఊరు మన బడి పథకం ద్వారా బాగు చేయడం జరిగిందని, మన ఊరు మన బడి పథకం ద్వారా ఇంకా అక్కడక్కడ పెండింగ్ లో ఉన్న పనులు పూర్తి చేసేందుకు అంచనాలు అందించాలని వెంటనే వాటికి సంబందించిన నిధులు విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేయాలనీ పేర్కొన్నారు.అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిఈఓ రామ్ కుమార్, డిఆర్‌డిఓ నరేష్, డిపిఓ నారాయణరావు, ఆర్‌డబ్ల్యూఎస్ నిర్మల, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఎంపిఓలు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం

వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

ప్రజాపక్షం/ఖానాపూర్: ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతంగా చేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం నర్సంపేట డివిజన్‌లోని నర్సంపేట వ్యవసాయ మార్కెట్ యార్డు, ఖానాపూర్ ఐనయ్యపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులలో పిఏసిఎస్, ఎఫ్ పిఓ, ఐకెపిల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ వర్షాలు సమీపిస్తున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద కొనుగోలు ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రైతులకు ఇబ్బందులు కల్గకుండా కాంటాలో ఆలస్యం జరగొద్దని, టార్పాలిన్ కవర్లు అందుబాటులోఉంచాలన్నారు.కలెక్టర్ స్థానిక రైతులతో, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో మాట్లాడి ధాన్యం కొనుగోలుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు మార్కెట్ యార్డుకు 50 శాతం ధాన్యం వచ్చిందని, వాటిని సేకరించి మిల్లులకు పంపించడంజరిగిందన్నారు. ట్రైయిని ఐఎఫ్ఎస్ రేవంత్ చంద్ర, డిఆర్‌డిఓ కౌసల్యదేవి, జిల్లా పౌర సరఫరాల అధికారి శివ ప్రసాద్‌రెడ్డి, సివిల్ సప్లయ్ జిల్లా మేనేజర్ సంధ్యారాణి, జిల్లా కోఆపరేటివ్ అధికారి సంజీవరెడ్డి, పాల్గొన్నారు.

ఖానాపూర్: అమ్మ ఆదర్శ పాఠశాలల్లో అభివృద్ధి, సుందరీకరణ పనులు జూన్ 10వ తేదీలోగా పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య ఆదేశించారు. నర్సంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. నిర్ధిష్ట గడువులోగా పూర్తి చేయాలనిఆదేశించారు.మహేశ్వరంలోని మహేశ్వరి పరమేశ్వరి సహకార పరపతి సంఘం తయారు చేస్తున్న ఏకరూప దుస్తుల తయారీ కేంద్రాన్ని పరిశీలించారు.

నకిలీ ఎరువులు, విత్తనాలు అమ్మితే చర్యలు

సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి

ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి: ఖరీఫ్ సీజన్‌లో ఎరువులు విత్తనాలు కొరత లేకుండా చూడాలని, నకిలీ ఎరువులు విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారులతో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న ఖరీఫ్ సీజన్లో జిల్లాలో ఎరువులు విత్తనాలు కొరత రాకుండా వ్యవసాయ అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఖరీఫ్ సీజన్లో ఎరువులు విత్తనాలు కొరత రాకుండా అవసరమైన అన్ని రకాల విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు. జిల్లాలో ఎక్కడ నకిలీ ఎరువులు విత్తనాలు అమ్మకుండా కఠిన చర్యలు చేపట్టాలని, అధికారులను ఆదేశించారు. పోలీసుల సహకారం తీసుకొని ఎరువులు ,విత్తన దుకాణాలు విత్తన కంపెనీలను అధికారులు తనిఖీ చేయాలని,ఎక్కడైనా నకిలీ విత్తనాలు ఎరువులు అమ్మినట్లు సమాచారం అందితే వెంటనే తనిఖీలు నిర్వహించి సంబందిత దుకాణాల యజమానులపై క్రిమినల్ కేసులను నమోదు చేయాలని లైసెన్సులు రద్దు చేయాలని ఆదేశించారు. జిల్లాలో 55 వేల ఎకరాలల్లో జొన్న పంట వేశారని ఒక లక్ష మెట్రిక్ టన్నుల జోన్న పంట దిగుబడి వచ్చే అవకాశం ఉందిన వెంటనే జిల్లాలో జొన్నల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి వేగవంతంగా జొన్నలు కొనుగోలు చేయాలన్నారు. సంగారెడ్డి,నారాయణ ఖేడ్ , జహిరాబాద్ లలో జొన్నల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. వరి సాగుకు అనుగుణంగా అన్ని రకాల విత్తనాలు అందుబాటులో ఉంచేలా చర్యలు చేపట్టాలని అధికారులకు రైతులకు అసౌకర్యం కలగకుండా జొన్నల కొనుగోలు వేగ వంతం చేయాలని, ఇప్పటి వరకు మార్కెట్ గోదాముల్లో నిలువ చేసిన వరి దాన్యాన్ని వెంటనే లారీలు పంపించే గోదాములు ఖాళీ చేసేలా చర్యలు చేపట్టాలని కొనుగోలు చేసిన జొన్నలను లారీలను ఏర్పాటు చేశారు. అని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ మాధురి డిఏఓ నర్సింహం ,అధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు.

ప్రశాంతంగా పాలీసెట్

ప్రజాపక్షం/వరంగల్ టౌన్: రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం నిర్వహించిన పాలీసెట్ 2024 పరీక్ష వరంగల్ జిల్లాలో ప్రశాంతంగా ముగిసింది. వరంగల్ జిల్లా నుండి 3100 మంది అబ్బాయిలు దరఖాస్తు చేసుకోగా 2829మంది హాజరయ్యారు. అమ్మాయిలు 2524 మంది దరఖాస్తు చేసుకుంటే 2292 మంది పరీక్ష రాసారు. మొత్తం 91.05 శాతం విద్యార్థులు పరీక్ష హాజరైనారు. వరంగల్, హనుమకొండ నగరాలలో 12 పరీక్షా కేంద్రాలలో పరీక్షలు నిర్వహించినట్లు జిల్లా కోఆర్డినేటర్ డా. భైరి ప్రభాకర్ తెలిపారు. ఎస్‌బిటిఇటి నుండి స్పెషల్ అబ్జర్వర్ టి.కృష్ణవేణి, హనుమకొండ జిల్లా స్పెషల్ అబ్జర్వర్, భీమదేవరపల్లి ఎఇఒ వెంకటేశ్వర రావు, రెవెన్యూ శాఖ ఎఇ బి.వేణుగోపాల్, పోలీస్ శాఖ ఆర్ఎస్ఐ క్రిష్ణచారిస్పెషల్‌స్క్వాడ్‌గా విధులు నిర్వహించి పరీక్ష విజయవంతం చేసారని తెలిపారు. పరీక్ష విజయవంతంలో సహకరించిన కలెక్టర్, పోలీస్ కమీషనర్, డిఇఒ, తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

రాజీమార్గమే రాజమార్గం

ప్రజాపక్షం/ములుగుప్రతినిధి: లోక్ అదాలత్‌ల ద్వారా పెండింగ్ కేసులను పరిష్కరించుకోవాలని ములుగు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కన్నయ్య లాల్ అన్నారు. ములుగు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జూన్ 8న నిర్వహించబడే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ఉద్దేశించి ములుగు ఇన్సూరెన్స్ కంపెనీ మేనేజర్ స్టాండింగ్ కౌన్సిల్స్, చిట్‌ఫండ్ కంపెనీస్, బ్యాంక్ మేనేజర్స్‌తో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ములుగు జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి కమ్ సీనియర్ సివిల్ జడ్జి టి కన్నయ్య లాల్ మాట్లాడుతూ జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల సూచనల మేరకు ములుగు జిల్లా వ్యాప్తంగా నిర్వహించబడే జాతీయ లోక్ అదాలత్‌లో అత్యధిక ఎంవిఓపి కేసులు, పెండింగ్ సివిల్ కేసులు పరిష్కారానికి సహకరించాలని తెలిపారు. రాజీ పడదగు కక్షిదారులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా రాజీమార్గం ద్వారా వారి కేసును పరిష్కరించుకునేలా అందరూ సహాయపడాలని తెలిపారు. లోక్ అదాలత్ పట్ల ఎటువంటి న్యాయ సలహా సూచనల కొరకు అయినను న్యాయ సేవా అధికార సంస్థలను ఆశ్రయించి న్యాయ సలహాలు, సూచనలను పొందాలని తెలిఆపరు. ఈ కార్యక్రమంలో ఇన్సూరెన్స్ కంపెనీ మేనేజర్స్, చిట్‌ఫండ్ మేనేజర్స్, లీడ్ బ్యాంక్ మేనేజర్స్, వివిధ బ్యాంక్ మేనేజర్స్,అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి మల్లారెడ్డికి పెద్ద షాక్

బొమ్మరాశిపేట పెద్దచెరువు ఎఫ్‌టిఎల్‌లో నిర్మించిన ప్రహారీని కూల్చేసిన అధికారులు

మరోసారి వార్తల్లో మల్లారెడ్డి

ప్రజాపక్షం/శామీర్‌పేట : మాజి మంత్రి చామకూర మల్లారెడ్డికి మరోసారి భారీ షాక్ తగిలింది. సుచిత్రలో మాజి మంత్రి మల్లారెడ్డి భూ వివాదం నడుస్తుండగానే శామీర్‌పేట మండలంలోని బొమ్మరాశిపేట పెద్ద చెరువుకు సంబందించిన ఎఫ్‌టిఎల్‌లో అక్రమంగా (ఫ్రీ కాస్ట్) ప్రహారీగోడను నిర్మించారంటూ గ్రామస్థుల పిర్యాదుతో స్పందించిన అధికారులు శుక్రవారం జెసిబి సహయంతో కూల్చివేతలు చేశారు. అయితే మల్లారెడ్డి మంత్రిగా ఉన్నప్పుడు ఉమ్మడి శామీర్‌పేట మండల కేంద్రంలోని పలు గ్రామాల్లో భూములను కొనుగోలు చేశాడు. కాగా బొమ్మరాశిపేటలో రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 408లో 6 ఎకరాల భూమిని కొనుగోలు చేశాడు. అయితే బొమ్మరాశిపేట పెద్ద చెరువు ఎఫ్‌టిఎల్‌లో ప్రహారీ గోడను నిర్మాణం చేపట్టారు. పెద్ద చెరువుకు ఆనుకుని ప్రహారీ నిర్మాణం చేపట్టారని రైతులు, గ్రామస్థులు జిల్లా కలెక్టర్‌కు గతంలో పిర్యాదు చేశారు. మల్లారెడ్డి మంత్రిగా అధికారంలో ఉండటంతో చర్యలు తీసుకోవడానికి అధికారులు వెనకాడారు. ప్రస్తుతం గ్రామస్థులు చేసిన పిర్యాదును స్వీకరించిన అధికారులు విచారణ జరిపారు. జిల్లా అధికారుల ఆదేశాలతో మండల అధికారులు జెసిబితో 6 ఎకరాల్లో ఉన్న ప్రహారీని కూల్చివేతలు చేశారు. ఎప్పుడు సోషల్‌మీడియాలో, వార్తల్లో నిలిచే మాజి మంత్రి మల్లారెడ్డి మరోసారి ఎఫ్‌టిఎల్‌లో ప్రహారీ నిర్మాణం చేయడంతో మరోసారి వార్తల్లోకెక్కారని, కబ్జాల మల్లారెడ్డి అనే పేరు ఊరికే రాలేదని ప్రజలు చర్చించుకుంటున్నారు. కూల్చివేతలు చేసిన వారిలో డిఎల్‌పివో సాంబిరెడ్డి, ఎంపివో సునిత, కార్యదర్శులు దేవేందర్‌రావు, శ్రీనివాస్, విజయ్‌కుమార్, బిల్ కలెక్టర్‌లు సిబ్బంది పాల్గొన్నారు.

వేగంగా పాఠశాలల అభివృద్ధి పనులు

కలెక్టర్ సిక్తా పట్నాయక్

ప్రజాపక్షం/హసన్‌పర్తి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న అమ్మ ఆదర్శ పాఠశాలలను హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ శుక్రవారం హసన్‌పర్తి మండలంలోని వివిధ గ్రామాల్లో సందర్శించారు. మండలంలోని బైరాన్‌పల్లి, హెచ్‌సీతండా, అర్వపల్లి, కొత్తపల్లి గ్రామాల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను కలెక్టర్ పరిశీలించారు. బైరాన్‌పల్లిలో స్కూల్ పిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న యూనిఫాంలను కుడుతున్న సెంటర్‌ను కలెక్టర్ సందర్శించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. జూన్ నెలలో పాఠశాలలు తెరిచే సమయం కంటే ముం దే పాఠశాలల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు పూర్తి కావాలని, విద్యార్థులకు అందించే స్కూల్‌యూనిఫాంసకాలంలో అందించే విధంగా చూడాలని ఆదేశించారు. మండల స్పెషల్ ఆఫీసర్, జడ్పీ సీఈఓ, డీఆర్‌డీఏ, డీఆర్‌డీఓ నాగపద్మజ, ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్, సెర్ప్ ఏపీఎం ఆకుల ప్రభాకర్, ఏపీఓ విజయలక్ష్మి ఉన్నారు.

తునికాకు బోనస్ బకాయి చెల్లించాలి

ప్రజాపక్షం/వాజేడు: పెండింగ్‌లో ఉన్న తునికాకు బోనస్ డబ్బులు చెల్లించాలని సిపిఎం పార్టీ, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం మండల కమిటీల ఆధ్వర్యంలో వాజేడు మండలం దూలపురం ఫారెస్ట్ రేంజ్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు కుర్సం ప్రవీణ్, శాంత కుమారి మాట్లాడుతూ ఆదివాసుల రెండవ ప్రధాన పంట అయిన తునికాకు సేకరణ అని, తునికాకు సేకరణకు అనేక ఆటుపోట్లు ఎదుర్కొని ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని సేకరిస్తే, తునికాకు సేకరణకు ప్రభుత్వం బోనస్ రూపంలో ఆదాయం కల్పిస్తే, రాష్ట్ర వ్యాప్తంగా లబ్దిదారులకు పంపిణీ జరగిన వాజేడు, వెంకటాపురం మండలాల లబ్దిదారులకు బోనస్ నిధులు చెల్లించకుండా అధికారులు అలసత్వం చేస్తూ లబ్దిదారులకు డబ్బులు చెందకుండా అడ్డుకుంటున్నారని అన్నారు. బోనస్ నిధులు విడుదలయ్యి సంవత్సర కాలం అవుతున్న లబ్దిదారులకు చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని, తక్షణమే 2016 నుండి 2022 వరకు పెండింగ్‌లో ఉన్న బోనస్ డబ్బులను మండలంలో ఉన్న లబ్దిదారులకు చెల్లించాలని డిమండ్ చేశారు. లేని యెడల లబ్దిదారులందరిని ఏకం చేసి ఫారెస్టు కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు దామోదర్, కృష్ణ బాబు, తునికాకు లబ్దిదారులు పాల్గొన్నారు.

ప్రజల పక్షాన కొట్లాడిన మల్లన్నను గెలిపిద్దాం

మంత్రి సీతక్క

ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి: ప్రశ్నించే గొంతుకతీన్మార్‌మల్లన్న అని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. ములుగు మండలంలోని ఇంచర్ల ఎంఆర్ గార్డెన్‌లో జరిగిన ఉమ్మడి వరంగల్ ఖమ్మం నల్గొండ ఎంఎల్‌సి ఉప ఎన్నికల సన్నాహక సమావేశం కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ అధ్యక్షతన నిర్వహించగాముఖ్య అతిథులుగా మంత్రి సీతక్క, ఎంఎల్‌సి అభ్యర్థి మల్లన్న మాట్లాడారు. సోనియాగాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్థిగా గుర్తించినందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు. ప్రశ్నించే గొంతుక పట్టభద్రులకు ఆత్మబంధువు తీన్మార్ మల్లన్న అని గత 10 ఏండ్ల నుండి ఆనాటి దొరల పాలన సాగించిన కెసిఆర్‌పై పదేళ్ళ బిఆర్ఎస్ పాలనపై తీన్మార్ మల్లన్న తన ఛానల్ ద్వారా ఎప్పటికప్పుడు ప్రజలను మేల్కొల్పి ప్రజల పక్షాన కొట్లాడిన మల్లన్నపై ఆనాటి కెసిఆర్ ప్రభుత్వం మల్లన్నపై కక్ష కట్టి జైలుకు పంపిందని మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రి ఎంపి అభ్యర్థి పోరిక బలరాంనాయక నియోజకవర్గ ఇన్‌చార్జి కూచన రవళిరెడ్డి, డాక్టర్ పులి అనిల్‌తో పాటు రాష్ట్ర, జిల్లా, బ్లాక్, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ములుగు జిల్లాలో 144వ సెక్షన్

ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి: వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎంఎల్‌సి ఉప ఎన్నికల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలులో ఉంటుందని ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ములుగు జిల్లా పరిధిలో శాంతి కాపాడడం కోసం, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే సంఘటనలను నివారించడానికి, ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడం కోసం, వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎంఎల్‌సి ఉప ఎన్నికల దృష్ట్యా శనివారం సాయత్రం 4గంటల నుండి ఈ నెల 27వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు ములుగు జిల్లా వ్యాప్తంగా ఐదుగురు కంటే ఎక్కువ మంది వ్యక్తుల సమావేశాన్ని నిషేధించడం జరిగిందని తెలిపారు. 144 సెక్షన్ అమలులో ఉన్న సమయంలో చట్టవిరుద్ధమైన సమావేశాలపై పూర్తి నిషేధం, బహిరంగ సభల నిర్వహణపై నిషేధం ఉంటుందని పేర్కొన్నారు. ఈ ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పాఠశాలల్లో పనులు వేగవంతం

ప్రజాపక్షం/నర్సంపేట :అమ్మ ఆదర్శ పాఠశాలల్లో అభివృద్ధి, సుందరీకరణ పనులు జూన్ 10వ తేదిలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రావిణ్య అన్నారు. శుక్రవారం నర్సంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి అభివృద్ధి పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించి నాణ్యతతో నిర్ధిష్ట గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కొరకు నర్సంపేట మండలంలోని మహేశ్వరం గ్రామంలోని మహేశ్వరీ పరమేశ్వరి సహకార పరపతి సంఘంచే తయారు చేస్తున్న ఏకరూప దుస్తుల తయారీ కేంద్రానికి కలెక్టర్ సందర్శించి దుస్తులను పరిశీలించారు., జూన్ 10వ తేదిలోగా మొత్తం ఏక రూప దుస్తువులు అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ట్రైనీ ఐఎఫ్ఎస్ రేవంత్ చంద్ర, ఆర్‌డిఓ కౌసల్యదేవి, నోడల్ అధికారులు, ప్రధానోపాధ్యాయులుపాల్గొన్నారు.

మహిళలు ఆర్థిక ప్రగతి సాధించాలి

ప్రజాపక్షం/జనగామప్రతినిధి : మహిళలు ఆర్థిక ప్రగతి సాధించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ అన్నారు. శుక్రవారం జనగామ మండలంలోని పెంబర్తి గ్రామంలోని మహిళా మండల సభలో స్కూల్ యూనిఫాం దుస్తుల మహిళా శక్తి కుట్టు కేంద్రాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాణ్యతమై ప్రమాణాలతో యూనిఫాంలు నిర్ణిత సమయంలో అందజేయాలన్నారు. మహిళలు కుట్టిన యూనిఫాం విద్యార్థికి ధరింపజేసి ప్రత్యక్షంగా పరిశీలించారు. డిఆర్‌డిఓ మాట్లాడుతూ 3వేల 117 స్కూల్ యూనిఫాంలు కుట్టించి ఇవ్వడానికి సిద్దెంకి, పెద్దపహాడ్, చౌడారం, పెంబర్తి మహిళా సంఘాలకు ఇవ్వం జరిగిందన్నారు. 800 పూర్తి చేయగా మిగతావి పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మొగులప్ప, ఎంపిడిఓ సంపత్, ఏపిఎం కవిత, సిసిలు శ్రీనివాస్, శంకర్ స్వప్న పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు

ప్రజాపక్షం/కమలాపూర్: ఫర్టిలైజర్ డీలర్లు నకిలీ విత్తనాలు అమ్మితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని కమలాపూర్ ఇన్స్పెక్టర్ హరికృష్ణ హెచ్చరించారు. మండల వ్యవసాయ అధికారి జాలి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో కమలాపూర్ మండల కేంద్రంలోని రైతు వేదిక ఆవరణలో ఏర్పాటు చేసిన డీలర్ల సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన ఇన్‌స్పెక్టర్ హరికృష్ణ మాట్లాడారు.విత్తనాలు కొన్న ప్రతి రైతుకు బిల్లు అందజేయాలని, డీలర్లు షాపులో రికార్డు తప్పనిసరిగా నమోదు చేయాలని అన్నారు. ఫర్టిలైజర్, సీడ్స్ అధిక ధరలకు విక్రయించరాదని అన్నారు. గోదాములలో స్టాక్ నిల్వ చేసి రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని కోరారు. ప్రభుత్వ నిబంధనలు పాటించని డీలర్లపై చర్యలు తీసుకుంటామని స

FORMAT C-2

(for political party to publish in website, newspapers, TV)

Declaration about criminal antecedents of candidates set up by the party

(As per the judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name of Political Party : **INDIAN NATIONAL CONGRESS**

Name of Election : **BYE-ELECTION TO LEGISLATIVE COUNCIL**

Name of State/ UT : **TELANGANA STATE**

1.	Name of the Constituency	**Bye-Election to Legislative Council from Warangal-Khammam-Nalgonda Graduates Constituency to fill up the seat falling vacantdue to resignation of Dr. Palla Rajeshwar Reddy**
	Name of the candidate	**TEENMAARMALLANNA**

4(A) Pending Criminal Cases

Sl. No.	Name of Court, Case No. & status of the case(s)	Sections of the Acts concerned & brief description of offence(s)
1)	IV ACMMLB Nagar,CC/10087/21, Stage: Summons	S.353, 506,186,147 r/w 149IPC
2)	PS Medipally, LB Nagar (III MMLB Nagar)CC/10037/21 Summons	S.506, 353, 341 r/w 34IPC
3)	P.S. MedipallySC/70244/21 InvestigationPending (ChargeSheet Not Filed)	S.506 IPC, 53(1), (r), (s),S.3(2)(Va)SC & ST Act
4)	XVII ACM, NampallyCC/8267/20 Disposed	S.501(b), 505(2), 504 & 506IPC
5)	XIV ACM, NampallyCC/7029/20 Examination	S.505(1)(b),505(2) IPC
6)	Cyber,XIIACM,NampallyCC/8087/20 Examination	S.505(1)(C), 506, 188, 66CIT& S.54 DMAct
7)	P.S. Jubilee Hons XVII ACMNampally CC/18257/20 Examination	S.505(1)(b)&188IPC, S.54 DMA
8)	Armoor PS FIR/2020CC/90/21 Summons	S.153, 153(A), 504 &505(2) IPC
9)	II AJCJKPHBCC/1583/20 Summons	S.504, 505(2), 153,153(A)
10)	Cyber XII ACM NampallyCC/12517/21 Examination	S.469, 509,505(2) IPC
11)	Cyber XII ACM NampallyCC/12270/21 Examination	S.504, 505(2), 505(1) (b)IPC
12)	Cyber XII ACM NampallyCC/8477/21 Examination	S.505(2)&504 IPC
13)	Cyber XII ACM NampallyCC/9374/21 Examination	S.505(1)(b)505(2),504,506&67 IT Act
14)	JCJ, HuzurnagarCC/414/19 Summons	S.341,186 &188 IPC& S.30 PoliceAct
15)	IX ACM NampallyCC/2418/19 Disposed	S.505(2) IPC
16)	JCJ, NarayankhedCC/37/19 Disposed	S.504 & S.171(G) IPC
17)	Spl.SC&ST, NalgondaSC&ST/148/22 Summons	S.504, 506 IPC S(3) ®(S),3(2)(Va) SC & ST Act 15
18)	NZB IV Town PS I Add JFCMNZB CC/242/22 ForTrial	S.420, 506, 386 r/w 120(b)(FIR 249/21)
19)	Cyber XII Adl.NampallyCC/7664/22 Examination	S.188, 505(1) (B) IPC(FIR1177/20)
20)	Cyber XII ACM NampallyCC/4130/23 Examination	S.469 & 505(2) IPC (FIR832/22)
21)	Cyber XII ACM, NampallyCC/4132/23 Examination	S.504,505(1)(C),505(2)(FIR1547/22)
22)	Cyber XII ACM, NampallyCC/4284/23 Examination	S.504, 505(2) (FIR270/23)
23)	Cyber XII ACM, NampallyCC/9142/23 Examination	S.353,506IPC(FIR2041/22)
24)	CC/1323/21 Disposed	
25)	XII ACM, RajendranagarCC/1876/22 Summons	S.505(2), 507 r/w 120(B)(FIR364/21)
26)	V Addl.MM, LB NagarCC/3536/22 Appof Accused	S.504, 506, 507, 109(FIR699/21)
27)	P.S.Nallakunta,Hyd. 1482/21 Investigation Pending(ChargeSheetNotfiled)	S.504 &S.505 IPC
28)	P.S.JubileehillsFIR.No.207/21 Investigation Pending(ChargeSheetNotfiled)	S.504 &S.506 IPC
29)	P.S.ChatrinakaFIR.No.429/21 Investigation Pending(ChargeSheetNotfiled)	S.504 &S.505 IPC
30)	P.S.MeerchowkFIR.No.282/21 Investigation Pending(ChargeSheetNotfiled)	S.504 &S.505 IPC
31)	P.S.GandhinagarFIR.No.176/21 Investigation Pending(ChargeSheetNotfiled)	S.505(2), S.505(1) (C), 504, 506, 189 IPC
32)	P.S.KachigudaFIR.No.274/21 Investigation Pending(ChargeSheetNotfiled)	S.505(2), S.505 (1) (C), 504, 506, 189 IPC
33)	P.S.ChatrinakaFIR.No.268/21 Investigation Pending(ChargeSheetNotfiled)	S.505(2), S.505 (1) (C), 504, 506, 189 IPC
34)	P.S.JawaharnagarFIR.No.283/21 Investigation Pending(ChargeSheetNotfiled)	S.505(2),504 & 506 IPC
35)	P.S.RGIA AirportFIR.No.251/21 Investigation Pending(ChargeSheetNotfiled)	S.503 IPC
36)	P.S.ChilakalagudaFIR.No.197/21 Investigation Pending(ChargeSheetNotfiled)	S.386 r/w 306 IPC & 504 IPC
37)	P.S.JagdhgiriguttaFIR.No.730/21 Investigation Pending(ChargeSheetNotfiled)	S.323, 341,506,120(B) r/w 34 IPC
38)	P.S.CyberCrime,HydFIR.No.1323/21 Investigation Pending(ChargeSheetNotfiled)	S.506, 509,354 & 67IT Act.
39)	P.S.ChilakalagudaFIR.No.471/21 Investigation Pending(ChargeSheetNotfiled)	S.417, 420, 465, 471, 468 IPC
40)	P.S.JubileehillsFIR.No.330/20 Investigation Pending(ChargeSheetNotfiled)	S.504, 505(1)(C), 505(2),506 IPC
41)	P.S.JubileehillsFIR.No.343/20 Investigation Pending(ChargeSheetNotfiled)	S.505(1)(C),506 IPC, S.54 DMA
42)	P.S.NandipetFIR.No.78/20 Investigation Pending(ChargeSheetNotfiled)	S.153,153(A), 504, 505 (2) IPC
43)	P.S.MellacheruvuFIR.No.155/19 Investigation Pending(ChargeSheetNotfiled)	S.341,186 &188 IPC, S.30 of Police Act
44)	P.S.MedipallyFIR.No.956/21 Investigation Pending(ChargeSheetNotfiled)	S.504IPC
45)	P.S.CyberCrime,HydFIR.No.777/22 Investigation Pending(ChargeSheetNotfiled)	S.505(2)IPC
46)	P.S.Cybercrime,HydFIR.No.832/22 Investigation Pending(ChargeSheetNotfiled)	S.469, 505(2)IPC
47)	P.S.CyberCrime,HydFIR.No.864/22 Investigation Pending(ChargeSheetNotfiled)	S.505(1)(b),505(2)IPC
48)	P.S.HasanparthyFIR.No.165/22 Investigation Pending(ChargeSheetNotfiled)	S.188, 143,290,341 r/w 34 IPC
49)	P.S.CyberCrime,HydFIR.No.553/22 Investigation Pending(ChargeSheetNotfiled)	S.469 &S.505(2) IPC
50)	P.S.GhatkessarFIR.No.699/21 Investigation Pending(ChargeSheetNotfiled)	S.504, 506, 507 r/w 34 IPC
51)	P.S.CyberCrime,HydFIR.No.1966/22 Investigation Pending(ChargeSheetNotfiled)	S.153 A, 505(1) (C), 504 IPC
52)	P.S.CyberCrime,HydFIR.No.1547/22 Investigation Pending(ChargeSheetNotfiled)	S.505(2), 504, 505(1) (C) IPC
53)	P.S.CyberCrime,HydFIR.No.1428/21 Investigation Pending(ChargeSheetNotfiled)	S.67IT Act,505(2), 505(1) IPC
54)	P.S.CyberCrime,HydFIR.No.2275/22 Investigation Pending(ChargeSheetNotfiled)	S.353,153(A),505(2), 505(1) IPC
55)	P.S.Suryapet-II TownFIR.No.444/22 Investigation Pending(ChargeSheetNotfiled)	S.153(A),505 IPC
56)	P.S.VikarabadFIR.No.362/22 Investigation Pending(ChargeSheetNotfiled)	S.153, 189,504,506 r/w 34 IPC
57)	P.S.DichpallyFIR.No.266/22 Investigation Pending(ChargeSheetNotfiled)	S.505(1)(C),505(2),504,153,420 IPCSPA
58)	P.S.CyberCrime,HydFIR.No.1556/22 Investigation Pending(ChargeSheetNotfiled)	S.505(2) & 67 ITAct
59)	P.S.CyberCrime,HydFIR.No.530/23 Investigation Pending(ChargeSheetNotfiled)	S.505(2) 509 IPC
60)	P.S.CyberCrime,HydFIR.No.270/23 Investigation Pending(ChargeSheetNotfiled)	S. 504 &505(2) IPC
61)	P.S.MedipallyFIR.No.294/23 Investigation Pending(ChargeSheetNotfiled)	S.148,307,342,506, 384,109 r/w 149 IPC
62)	P.S.MedipallyFIR.No.299/23 Investigation Pending(ChargeSheetNotfiled)	S.363, 342, 392, 332, 307 r/w 34 IPCS.7 (1) ACCA
63)	P.S.L.B.NagarFIR.No.484/23 Investigation Pending(ChargeSheetNotfiled)	S.509, S.505 (1) (C) IPC
64)	P.S.ShamshabadFIR.No.165/23 Investigation Pending(ChargeSheetNotfiled)	S.505 (1) (C), 505(2), 504, 509 IPC
65)	P.S.RaidurgamFIR.No.281/23 Investigation Pending(ChargeSheetNotfiled)	S.505 (1) (b), 505 (2), 504, 509 IPC
66)	P.S.MiryalagudaIITownFIR.No.89/23 Investigation Pending(ChargeSheetNotfiled)	S.504 & 505 (2) IPC
67)	P.S.HusnabadFIR.No.11/23 Investigation Pending(ChargeSheetNotfiled)	S.153, 294 B r/w 134 IPC

5(B) Details about cases of conviction for criminal offences

Sl. No.	Name of Court & date(s) of order(s)	Description of offence(s) & Punishment imposed	Maximum Punishment Imposed
	-NA-	-NA-	-NA-

T.KUMAR RAO
Sr. Vice President
Authorized Signatory

పకడ్బందీగా కడెం ప్రాజెక్టు గేట్లకు మరమ్మతులు

నిర్మల్ జిల్లా కలెక్టర్ అశిష్ సాంగ్వాన్

ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధి: కడెం ప్రాజెక్టు గేట్ల మరమ్మత్తులు పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం కడెం ప్రాజెక్టును ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాజెక్టు వద్ద జరుగుతున్న పనుల గురించి వివరాలను అడిగి తెలుకున్నారు.వర్షాకాలనికి మునుపే గేట్ల మరమ్మత్తులు పూర్తి చేయాలని ఆదేశించారు.గత వర్షాకాలంలో గేట్లు తెరుచుకోకపోవడం వల్ల చాలా ప్రమాదకర పరిస్థితితులు ఏర్పడ్డాయని,గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఈ సారి అటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా గేట్ల మరమ్మతులు పూర్తి చేయాలని తెలిపారు.ఇదే సమయంలో పనుల నిర్వహణపై ఇంజనీరింగ్ అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.అనంతరం కడె మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల కోసం డి.ఆర్.డి.ఏ వారి ఆధ్వర్యంలో మహిళా స్వయం సహాయక బృందాల వారిచే సిద్ధం చేయబడుతున్న ఏకరూప దుస్తు తయారీ పనులను కలెక్టర పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ, విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే ఏకరూప దుస్తులను సిద్ధం చేయాలని తెలిపారు.దుస్తుల తయారీని నాణ్యవంతంగా చేపట్టాలని ఆదేశించారు.ఆ తర్వాత కడెం మండలంలోని లింగాపూర్ వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు.వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో రైతు లు ధాన్యాన్ని త్వరగా అమ్మేలా ప్రోత్సహించాలని అధికారులను ఆదేశించారు.ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే దానికి సంబంధించిన ట్యాబ్ ఎంట్రీని కచ్చితంగా పూర్తి చేయాలని సూచించారు.ధాన్యం మిల్లులకు తరలించేందుకు వీలుగా సరిపడినన్ని లారీలు,కూలీలను అందుబాటులో ఉంచాలన్నారు.రైతులందరూ ధాన్యాన్ని ప్యాడీ క్లీనింగ్ యంత్రాల ద్వారా శుభ్రపరిచే విధంగా ప్రోత్సహించాలన్నారు.ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు మాత్రమే రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం కడెం మండలం సారంగాపూర్ ప్రాథమిక పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల పనులన్నీ అత్యంత పారదర్శకంగా చేపట్టాలని,నాణ్యమైన వస్తువులను మాత్రమే ఉపయోగించాలన్నా రు. పనులు ప్రారంభించడానికి ముందు, పనులు పూర్తయిన తర్వాత ఫోటోలతో కూడిన వివరాలను అందజేయాలని సూచించారు.మరుగుదొడ్ల మరమ్మత్తులు, విద్యుత్, స్లాబ్, గ్రిల్స్ఏర్పాటు, పెయింటింగ్స్, ఇతర పననులు పరిశీలించారు. జున్ 5వ తేదీ లోపు అన్ని పనుల్ని పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.నీటిపారుదల శాఖ ఈఈ విఠల్, డీఈఓ రవీందర్‌రెడ్డి, డిఆర్డిఓ విజయలక్ష్మి , పంచాయతీ రాజ్ ఈ ఈ శంకరయ్య,సివిల్ సప్లయిస్ డిఎం శ్రీకళ, రైతులు, పాల్గొన్నారు.

కల్తీ విత్తనాలు విక్రయిస్తే కేసులు

ఆసిఫాబాద్ ఎస్‌పి సురేష్‌కుమార్

ప్రజాపక్షం/ఆసిఫాబాద్ ప్రతినిధి: కల్తీ విత్తనాలు విక్రయిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని, నకిలీ విత్తనాల అక్రమ రవాణా నియంత్రించేందుకు జిల్లా సరిహద్దులో నిఘా వ్యవస్థ పటిష్టం చేయడం జరిగిందని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్‌పి కె. సురేష్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ వెంకటేష్ దోత్రే ఆధ్వర్యంలో నిర్వహించిన విత్తనాలు, ఎరువుల డీలర్ల అవగాహన కార్యక్రమంలో జిల్లా ఎస్‌పి సురేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ నకిలీ విత్తనాలు విక్రయిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. నకిలీ, కల్తీ విత్తనాల రవాణా, విక్రయాలను అరికట్టేందుకు వ్యవసాయ, విత్తన కార్పొరేషన్, పోలీసు బలగాలతో జాయింట్ టాస్క్ ఫోర్స్ బృందాలను జిల్లా పరిధిలో గల కాగజ్ నగర్, ఆసిఫాబాద్ డివిజన్లలో ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. లైసెన్స్ లేకుండా వ్యాపారం చేసిన, దుకాణాలలో, ఏజెంట్లు, మధ్యవర్తుల ముసుగులో ఎవరైనా నకిలీ విత్తనాలు విక్రయించిన తీవ్రమైన కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, అదే విధంగా నకిలీ విత్తనాల విక్రయాలలో గతంలో కేసులు నమోదైన వారిపై నిఘా వుంటుందన్నారు. తరచూ కేసులు నమోదైతే పిడి యాక్ట్ అమలు చేస్తామని అన్నారు. గుర్తింపు పొందిన విత్తన దుకాణాల్లో విత్తనాలను కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసిన వాటికి రసీదులు పొందాలని సూచించారు.

పాలీసెట్‌కు 90.82% మంది హాజరు

ప్రజాపక్షం/ఆసిఫాబాద్: పాలీసెట్ పరీక్ష జిల్లా కేంద్రంలో శుక్రవారం ప్ర శాంతంగా జరిగినట్లు పరీక్షల డిస్టిక్ కోఆర్డినేటర్ కనకయ్య పేర్కొన్నారు. పరీక్ష సమయంలో ఎటువంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పరీక్ష కేంద్రాల వద్ద పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన నాలుగు పరీక్ష కేంద్రాలను అధికారులు సందర్శించారు. జిల్లా వ్యాప్తంగా 90.82 శాతం విద్యార్థులు హాజరయ్యారు. పాలీసెట్ పరీక్ష కోసం 883 మంది విద్యార్థులు పరీక్షకు దరఖాస్తు చేసుకోగా 802 మంది హాజరయ్యారని, ఇందులో బాలికలు 393 మంది, 490 మంది బాలురు హాజరయ్యారని తెలిపారు. 81 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల మౌలిక వసతులు కల్పించినట్లు పేర్కొన్నారు.

పెద్దపల్లి జిల్లాలో..

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం రోజున నిర్వహించిన టిఎస్ పాలిసెట్ ఎంట్రన్స్ పరీక్షలు పెద్దపెల్లి జిల్లా లో ప్రశాంతంగా ముగిశాయి. శుక్రవారం రోజున పరీక్షల సందర్భంగా పెద్దపల్లి ఎస్సై లక్ష్మణ్ రావు ఆధ్వర్యంలో పరీక్ష సెంటర్ల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన బందోబస్తు నిర్వహించారు.

ప్రతి విద్యార్థికి రెండు జతల యూనిఫారం

ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ప్రజాపక్షం/ ఇచ్చోడ : విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే లోపు విద్యార్థులందరికి యూనిఫాంలు అందించాలనీ జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. యూనిఫాంల కుట్టు పనులను వేగవంతం చేసేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలనీ ఆయన ఆదేశించారు. మండల కేంద్రమైన ఇచ్చోడ లోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో మహిళ శక్తి కుట్టు మిషన్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో అభ్యసించే ప్రతి విద్యార్థికి రెండు జతల చొప్పున ప్రభుత్వం ఉచితం యూనిఫాం లను అందజేస్తున్నదని పేర్కొన్నారు. అనంతరం ఇచ్చోడలోని ఉర్దూ మీడియం జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలను సందర్శించారు. జూన్ 12 లోపు అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను పూర్తి చేయాలనీ కలెక్టర్ ఆదేశించారు. స్థానిక పాఠశాలలో రూ. 10 లక్షల వ్యయంతో మరుగు దొడ్లను ప్ర భుత్వం మంజూరు చేసిందన్నా రు. పాఠశాలల్లో తాగునీరు, విద్యుత్ వసతి, మరుగు దొడ్ల మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. మరమ్మతు పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలనీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారిని ప్రణీత, స్థానిక తాహసీల్దార్ తుకారాం, ఎంపీడీ వో కొండ. లక్ష్మణ్, ఎంఈవో రాథోడ్ ఉదయ్ రావ్, పంచాయతీరాజ్ ఏఇ జాధవ్ అభినవ్, ఐకేపీ ఏపీఎం దయాకర్, ఐకేపీ సిబ్బంది, అమ్మ ఆదర్శ పాటశాల కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టుల మార్గదర్శి గిరిప్రసాద్

హన్మకొండలో..

ఖమ్మంలో గిరిప్రసాద్ విగ్రహం వద్ద..

ఖమ్మం జిల్లా కార్యాలయంలో..

భువనగిరిలో జిల్లా కార్యాలయంలో..

కమ్యూనిస్టు అగ్రనేత నల్లమల్ల గిరిప్రసాద్ 27 వర్ధంతిని రాష్ట్ర వ్యాప్తంగా పలుచోట్ల సిపిఐ శ్రేణులు నిర్వహించాయి. ఈ సందర్భంగా ఆయన నిబద్ధతను, అంకిత భావాన్ని పలువురు కొనియాడారు. ఖమ్మంలో సిపిఐ జాతీయ సమితి సభ్యుడు భాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, హన్మకొండలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు తక్కెళ్లపల్లి శ్రీనివాస్‌రావు, జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, ఎస్.కరుణాకర్, మద్దెల ఎల్లేష్, భువనగిరిలో సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, ఏశాల అశోక్, మారుపాక అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పదేళ్లలో నిరుద్యోగులకు బిజెపి, బిఆర్ఎస్ మోసం : రాజ్‌కుమార్

ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : బిజెపి, బిఆర్ఎస్ ప్రభుత్వాలు పదేళ్లలో నిరుద్యోగులను మోసం చేశాయని, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదని, ఆ రెండు పార్టీలకు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు అడిగే హక్కు లేదని సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ విమర్శించారు. శుక్రవారం భూపాలపల్లి పట్టణంలోని రావి నారాయణరెడ్డి భవన్‌లో సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది, సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాజ్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ గ్రాడ్యుయేషన్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలని కోరారు. సిపిఐ కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలియజేస్తుందని, అందులో భాగంగానే తీన్మార్ మల్లన్న సంపూర్ణ మద్దతు తెలుపుతుందన్నారు. ప్రజల సమస్యలపై మాట్లాడే వ్యక్తి తీన్మార్ మల్లన్న అన్నారు. పట్టభద్రులందరూ తీన్మార్ మల్లన్నకు మద్దతు తెలియజేసి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో మాతంగి రామ్ చందర్, కొరిమి సుగుణ, నేరెళ్ల జోసెఫ్,పీక రవికాంత్, దొంగల సురేష్, బొత్ కమలాకర్, సుమలత, సుజాత, వీరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై స్పందించే వారికి కమ్యూనిస్టుల మద్దతు : చంద్రశేఖర్

ప్రజాపక్షం/హుజూర్‌నగర్ : ప్రజాసమస్యలపై స్పందించే వారికి కమ్యూనిస్టుల మద్దతు ఉంటుందని, పట్టభద్రుల ఎమ్మెల్సీగా ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నను గెలిపించాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం సిపిఐ కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిపిఐ బలపర్చిన కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు కమ్యూనిస్టులు ఓటువేసి మద్దతు పలకాలన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, నిరుద్యోగ యువత సమస్యలపై పోరాడే తీన్మార్ మల్లన్నను ఎమ్మెల్సీగా గెలిపించాలని, మొదటి ప్రాధాన్యత ఓటుతో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, దేవరం మల్లీశ్వరీ, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్, యల్లావుల రమేష్, జక్కుల రమణ తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓట్లు అడిగే నైతికహక్కు బిజెపి, బిఆర్ఎస్‌లకు లేదు : రామకృష్ణ

ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : పట్టభద్రుల ఓటు అడిగే నైతిక హక్కు బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు లేదని ఎఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ విమర్శించారు. వరంగల్ ఖమ్మం నల్లగొండ పట్టభద్రుల ఎంఎలాసి ఉపఎన్నిక అభ్యర్థిగా పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఎఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో తీన్మార్ మల్లన్న విజయాన్ని కాంక్షిస్తూ ఎస్ఆర్అండ్ బిజిఎన్ఆర్, యూనివర్సిటీ పిజి కళాశాల, పలు విద్యా సంస్థల్లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ఎంఎలాసి ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నను గెలిపించడం వల్ల విద్యావంతులు, నిరుద్యోగులు, ప్రజల పక్షాన ప్రశ్నించడానికి మండలికి పంపించినట్లు అవుతుందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు విద్యార్థులను ఏదోవిధంగా మోసం చేసిందన్నారు. ఉద్యోగ నోటిఫికేషన్లు ఇచ్చినట్లే ఇచ్చి లీకేజీలు, స్కామ్‌లు చేసి ఇబ్బందులు పెట్టిందన్నారు. ప్రతి యేటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న బిజెపి పదేళ్లలో తెలంగాణకు ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదన్నారు. తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటేసి గెలిపించాలని పట్టభద్రులను కోరారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శులు శివ, చందులాల్, అయ్యప్ప, హరికృష్ణ, గోపి, సాయి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారం కోసం పోరాడేవారికి అండగా ఉండాలి

సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా

ప్రజాపక్షం/ లక్ష్మి దేవిపల్లి : ప్రజాసమస్యల పరిష్కారానికి పోరాడే వారికి అండగా ఉండాలని, శాసన మండలి పట్టభద్రుల ఎన్నికల్లో ప్రజల పక్షాన పనిచేసే తీన్మార్ మల్లన్నకు తొలి ప్రాధాన్యత ఓటేసి గెలిపించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్‌పాషా కోరారు. ఖమ్మం, వరంగల్, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీగా కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్న విజయాన్ని కాంక్షిస్తూ శుక్రవారం సిపిఐ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఉద్యోగుల క్షేత్రాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. సింగరేణి ప్రధాన కార్యాలయం, సింగరేణి ఆసుపత్రి, ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకుల్లో పట్టభద్రులను కలిసి మల్లన్నకు తొలి ప్రాధాన్యత ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సాబీర్‌పాషా మాట్లాడుతూ బిజెపి, బిఆర్ఎస్ అభ్యర్థులు అతిథి అభ్యర్థులని, ఓడిపోతే ఇండ్లకు గెలిస్తే రాజధానికి పరిమితం అవుతారన్నారు. పట్టభద్రుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకుపోవాలంటే మల్లన్నను గెలిపించాలన్నారు. మొదటి ప్రాధాన్యత ఓటుతో మల్లన్న గెలిపించాలని పట్టభద్రులకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు సలిగంటి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు నాగ సీతారాములు, కె. సత్యనారాయణ, సిపిఐ నాయకులు వట్టికొండ మల్లికార్జున, జి. వీరస్వామి, కంచర్ల జమలయ్య, కోటిరెడ్డి, మునిగడప వెంకటేశ్వర్లు, ఎస్‌వి రమణమూర్తి, రత్నకుమారి, లక్ష్మి ప్రసన్న, కిష్టఫర్, యూసఫ్, బోయన విజయకుమార్, సత్యనారాయణ, చారి, భాగ్యలక్ష్మి, భూపేష్, ఫహీయ్, జహీర్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ నీటి సరఫరాలో అధికారుల నిర్లక్ష్యం : సిపిఐ

ప్రజాపక్షం/నేరేడుచర్ల : మిషన్ భగీరథ నీటి సరఫరాలో సంబంధిత అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంగా వహిస్తున్నారని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ధూళిపాళ ధనుంజయ నాయుడు ఆరోపించారు. మున్సిపాలిటి పరిధిలోని మిషన్ భగరీధ నల్లాలకు ఆన్ ఆఫ్ స్విచ్‌లు ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. శుక్రవారం పట్టణంలోని సిపిఐ కార్యాలయం ప్రజాభవన్‌లో పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీనుతో కలసి ఆయన మాట్లాడారు. వేసవిలో తీవ్ర నీటిఎద్దడి నెలకొన్న తరుణంలో మిషన్ భగీరథ నల్లాలకు ఆన్ ఆఫ్ స్విచ్‌లు లేక నీరు వృథాగా పోతుందనే విషయాన్ని మున్సిపల్ చైర్మన్, కమిషనర్ గమనంలోకి తీసుకోవాలని, నల్లాలకు ఆన్ ఆఫ్ స్విచ్‌లు ఏర్పాటు చేయాలన్నారు. గత మున్సిపల్ పాలకవర్గం చేసిన అనాలోచిత నిర్ణయాల వలన నీరు వృథాగా పోతున్న విషయం గమనంలోకి తీసుకుని నూతనంగా ఏర్పడిన పాలక వర్గం బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని ఆయన కోరారు. మున్సిపాలిటిలో అనేక వార్డులో సిసిరోడ్లు లేవని, అన్ని వార్డులకు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు కృషి చేయాలన్నారు. అన్ని వార్డులకు ట్యాంకర్ ద్వారా నీరు అందించడం పాలకవర్గం బాధ్యత అన్నారు. పట్టణంలో హైమాస్ట్ లైట్లు వెలగడంలేదన్నారు. ప్రజల ఇబ్బందులు తొలగించేందుకు మున్సిపల్ పాలకవర్గం ముందుకు రావాలని ఆయన కోరారు.

దోపిడీకి గురవుతున్న మామిడిరైతులు

పట్టించుకోని పాలకవర్గం, ప్రజాప్రతినిధులు

సిపిఐ జిల్లా కార్యదర్శి వెన్నె సురేష్ విమర్శ

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి : మామిడి రైతులు నిలువు దోపిడీకి గురవుతున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి వెన్నె సురేష్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం జగిత్యాల జిల్లా వ్యవసాయ మార్కెట్‌యార్డును సందర్శించి మామిడి రైతులతో మాట్లాడారు. మార్కెట్‌లో రైతులు, కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సంధర్భంగా రమేష్ మాట్లాడుతూ కమీషన్ ఏజెంట్లు బంగినపల్లి టన్నుకు రూ.35వేలు మామిడి రైతులకు ఇస్తుండగా, మార్కెట్ పాలకవర్గం, కార్యదర్శి మాత్రం రూ.45 వేల నుంచి రూ.55 వేల వరకు ఇస్తున్నారని బహిరంగ ప్రకటనలు చేయడం అన్యాయమన్నారు. ఆ ధరకు ఏ రైతు వద్ద కొనుగోలు చేశారో చెప్పాలని కార్యదర్శిని నిలదీశారు. రైతులను వంచించి ప్రభుత్వం రైతుల పక్షపాతి అని నమ్మించే ప్రయత్నం జరుగుతోందన్నారు. పక్షం రోజుల్లో పదివేల రూపాయల తేడా ఎలా వస్తుందని, ఎక్కడికి వెళ్తున్నాయో కార్యదర్శి చెప్పాలన్నారు. రైతులకు ఇంత అన్యాయం జరుగుతున్నా స్థానికంగా కాంగ్రెస్ నాయకులు మార్కెట్‌ను సందర్శించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. కమీషన్ ఏజెంట్లు రైతుల వద్ద నుంచి ప్రతి టన్నుకు ధరలో రైతుల నుంచి రూ.4 శాతం కమీషన్ తీసుకోవాలని, అందుకు విరుద్ధంగా 10 శాతం తీసుకుంటూ, నాలుగు శాతం మాత్రమే తీసుకుంటున్నట్లు రసీదు ఇవ్వడం అన్యాయమన్నారు. డబ్బులు ఇచ్చే సంధర్భంలో మరో తెల్ల కాగితంలో 10 శాతం కమీషన్ తీసుకుని రైతులకు ఇస్తూ అన్యాయానికి గురిచేస్తున్నారన్నారు. ఎవరూ పట్టించుకోకపోవడంతో ఆ 6 శాతం కమీషన్ లో అధికార, ప్రతిపక్ష, ప్రధాన పార్టీలకు వాటా ఉందా? అని అనుమానం కలుగుతుందన్నారు. హమాలీలకు టన్నుకు రూ.261 ఇవ్వాల్సి ఉండగా ఇష్టారీతిగా రూ.150, 200 ఇస్తూ అన్యాయం చేస్తున్నారన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన హమాలీలపై పక్షపాతమెందుకని ప్రశ్నించారు. మామిడితోటల్లో పనిచేయించుకోవడానికి వలస కూలీలను తీసుకెళ్తున్న వ్యక్తులు వారికి సరైన వేతనాలు ఇవ్వకుండానే మహిళలకు ఓ వేతనం, పురుషులకు మరో వేతనం ఇచ్చి శ్రమ దోపిడీ చేస్తున్నారని, ఈ విషయాన్ని కార్మిక శాఖ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఇప్పటికయిన స్థానిక ప్రజాప్రతినిధులు వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించి మార్కెట్‌లో జరుగుతున్న అక్రమాలకు అరికట్టాలని, మామిడి రైతులను, మార్కెట్‌లో పనిచేస్తున్న హమాలీలకు న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా కిసాన్ సభ నాయకులు వెన్న మహేష్, ఎఐటియుసి నాయకులు దేవదాసు తదితరులు పాల్గొన్నారు.

శ్రామిక కులాల అభ్యున్నతే లక్ష్యం

ప్రజాపక్షం/భువనగిరిరూరల్ : శ్రామిక కులాల అభ్యున్నతి లక్ష్యంగా దళిత హక్కుల పోరాట సమితి పనిచేస్తుందని డిహెచ్‌పిఎస్ అధ్యక్షుడు కె.యేసురత్నం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్‌కుమార్ అన్నారు. శుక్రవారం డిహెచ్‌పిఎస్ రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణ తరగతుల పోస్టర్‌ను స్థానిక సిపిఐ కార్యాలయంలో వారు ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు జూన్ 18,19, 20 తేదీల్లో లక్ష్మీ నరసింహ స్వామి ఫంక్షన్ హాల్, యాదగిరి గుట్టలో జరగనునట్లు తెలిపారు. 33 జిల్లా నుండి ఎంపిక చేసిన 500 మంది ప్రతినిధులు ఈ శిక్షణ తరగతులకు హాజరుకానున్నారన్నారు. అంటరానితనం అనే అవమానీయ దురాచారానికి అత్యంత దారుణంగా బలైపోతున్న దళితులను సామాజిక, ఆర్థిక, రాజకీయ ఆధిపత్యాన్ని ప్రశ్నించి, అణచివేతలను ఎదిరించి, సమానత్వాన్ని సాధించేందుకు సంఘటితంగా చైతన్యవంతం చేయుటకు ప్రధాన లక్ష్యంతో దళిత సామాజిక దృక్పథంతో రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు జరగనున్నాయి. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కే.సహదేవ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్లంకి మహేష్, జిల్లా అధ్యక్షులు కాశపాక దయాకర్, జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల లింగస్వామి, ఎం. భాగ్యమ్మ, గడ్డం లక్ష్మయ్య, స్వామి, శాంతి కుమార్, కిష్టమ్మ, కోటశంకర్ పాల్గొన్నారు.

ఇసి గ్రీన్ సిగ్నల్

(మొదటి పేజీ తరువాయి)

తగిన విధంగా విస్తృత ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్నట్లు సిఎస్ తెలిపారు. ముందుగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గన్‌పార్క్‌ను సందర్శించి తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులకు నివాళులర్పిస్తారన్నారు. కాగా, పరేడ్ గ్రౌండ్ వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులకు సిఎస్ దిశానిర్దేశం చేశారు. ప్రముఖులు ప్రయాణించే మార్గాలలో అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని, పార్కింగ్ స్థలాలను కేటాయించేటప్పుడు ట్రాఫిక్ రూట్ మ్యాప్‌ను సిద్ధం చేసి ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా జాగ్రత్తలు చేపట్టాలని పోలీసుశాఖను ఆదేశించారు. ప్రజలు ఎండకు గురికాకుండా బారికేడింగ్ ఏర్పాటు చేసి, షామియానాలతో నీడ ఏర్పాటు చేయాలని రోడ్లు భవనాల శాఖను ఆదేశించారు. పండుగ వాతావరణాన్ని తలపించేలా కళాకారులతో ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని సాంస్కృతిక శాఖను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. డిజిపి రవిగుప్తా, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అధర్‌సిన్హా, ముఖ్యకార్యదర్శులు బి.వెంకటేశం, జితేందర్, కార్యదర్శులు క్రిస్టినా జోంగ్తు, హైదరాబాద్ మెట్రో వాటర్ బోర్డు ఎండి సుదర్శన్‌రెడ్డి, టిఎస్ ఎస్‌పిడిసిఎల్ సిఎండి ముషారఫ్, సిడిఎంఎ దివ్య, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ హనుమంతరావు, ఇతర అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ప్రచారానికి నేటితో తెర

(మొదటి పేజీ తరువాయి)

ప్రచారానికి సమయం ఉండడంతో అభ్యర్థులు ముమ్మరంగా ప్రచారం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. ఈఎన్నికల్లో 52మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. 4,61,806 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు ఈ ఎన్నికల్లో ఓటుహక్కు వినియోగించుకోనున్నారు. ప్రధాన పార్టీలు కాంగ్రెస్ నుంచి తీన్మార్ మల్లన్న (చింతపండు నవీన్), బిఆర్ఎస్ నుంచి ఏనుగుల రాకేష్‌రెడ్డి, బిజెపి నుంచి గుజ్జల ప్రేమేందర్‌రెడ్డి, ఇండిపెండెంట్‌గా కోచింగ్ సెంటర్ల నిర్వాహకుడు అశోక్ తదితరులు పోటీలో ఉన్నారు. ఆయాపార్టీల తరపునా ఇప్పటికే మంత్రులు, మాజీమంత్రులు, ఎంఎల్‌ఏలు, మాజీఎంఎల్‌ఏలు జోరుగా ప్రచారం నిర్వహించారు. **27న పోలింగ్ రోజు ఉద్యోగులకు సెలవు..** ఈ నెల 27న జరుగనున్న వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎంఎల్‌సీ ఉప ఎన్నిక నేపథ్యంలో ఆ మూడు ఉమ్మడి జిల్లాల పరిధిలోని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్ర ఎన్నికల సంఘం సెలవు ప్రకటించింది. ఓటు హక్కు వినియోగించుకోడానికి వీలుగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్ర ఎన్నిక ల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ పేరిట శుక్రవారం మీడియాకు ఒక ప్రకటన విడుదల అయ్యింది. ఈ నిర్ణయంతో నల్లగొండ, సూర్యాపేట, భువనగిరి, జనగామ, హన్మకొండ, వరంగల్, మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి, ఖమ్మం, కొత్తగూడెం, సిద్దిపేట జిల్లాల్లోని ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సెలవు లభించనుంది. ప్రైవేటు కంపెనీల్లో పని చేస్తున్న ఉద్యోగులకు మాత్రం సెలవు ఇవ్వడానికి ఈసీ నిబంధనలు లేవని ఎన్నికల సంఘం తెలిపింది. అయితే ఓటు వేసేందుకు వీలుగా పని గంటల్లో వెసులుబాటు కల్పించాలని, ప్రత్యేక అనుమతి ఇవ్వాలని యాజమాన్యాలకు సూచించింది.

గెలిచే ఆశ లేదు

(మొదటి పేజీ తరువాయి)

ముందు వాళ్ళకు కూడా దక్కలేదు. 'లాల్‌బాగ్' నియోజకవర్గం పేరు వినగానే కమ్యూనిస్టుల కంచుకోట అనే దృశ్యాలు కళ్లకు కనపడుతాయి. కాని అది నిజం కాదు. ఎస్‌సిలకు రిజర్వ్డ్ అయిన ఈ స్థానంలో 2014లో సిపిఐ అభ్యర్థి హరిప్రసాద్ సోంకర్‌కు 10,523 ఓట్లు వచ్చాయి. 2019లో త్రిలోక్‌నాథ్‌కు 8,843 ఓట్లు లభించాయి.అలాంటప్పుడు ఎందుకు పోటీ చేస్తున్నావని గంగాదిన్‌ను ప్రశ్నిస్తే 'ఎన్నికలనేవి ప్రజాస్వామ్య పండుగ లాంటిది. అందులో మనం భాగస్వాములం కావాల'ని సమాధానం ఇచ్చాడు. పోటీలో బిఎస్‌పి, ఎస్‌పి, బిజెపి వంటి ప్రధాన పార్టీలు ఉన్నాయి. బిఎస్‌పి తరుపున బెనారస్ హిందూ యూనివర్సిటీలో ఇంగ్లీష్ లిటరేచర్ బోధిస్తున్న 44 ఏళ్ళ ఇందూ చౌధరీ పోటీ చేస్తున్నారు. బిజెపి 2014లో గెలుపొందిన, గోరఖ్‌పూర్ యూనివర్సిటీలో పిజి పూర్తి చేసిన 43 ఏళ్ళ నీలం సోంకర్‌కు టికెట్ ఇచ్చింది. సమాజ్‌వాదీ పార్టీ తరుపున 71 సంవత్సరాల దరోగా ప్రసాద్ సరోజ్ పోటీలో ఉన్నారు. లాల్‌గంజ్‌లో బిఎస్‌పి బలమైన పార్టీ. గత ఐదు ఎన్నికలలో ఆ పార్టీ 2019 సహా మూడు సార్లు విజయం సాధించింది.

సిపిఐకి లభించే ఓట్ల కంటే కూడా పార్టీకి చాలా ప్రజాదరణ ఉన్నదని, చాలా చురుకుగా పని చేస్తుందని 51 సంవత్సరాల గంగా దిన్ చెప్పాడు. ఏడాదంతా ఏ ప్రజల కోసమైతే పార్టీ పని చేస్తుందో, వారంతా పార్టీని ఇష్టపడతారని తెలిపారు. కాని పోలింగ్ సమయంలో వారంతా తమ తమ కులాల వారికి ఓటు వేస్తారని చెప్పారు. 'క్యా కరే సాబ్ పర్ జాత్ కా భూత్ సవార్ హై (ఏమి చేద్దామండీ. అందరికీ కులమనే భూతం పట్టింది)' అని అన్నాడు.

'కామ్రేడ్, ఆప్ కిస్ పార్టీ మే పడే హై? హమారే పాస్ ఆజాయియే.(కామ్రేడ్, మీరు ఆ పార్టీలోనే ఎందుకు పడి ఉంటారు. మా దగ్గరకి వచ్చేయండి)' అని బిఎస్‌పి స్థానిక నాయకుడు ఆహ్వానించినపుడు గంగా దిన్ ఆశ్చర్యపోలేదు. ఆ ఆహ్వానాన్ని తిరస్కరించాడు. 'నేను కమ్యూనిస్టు పార్టీలో ఎందుకు చేరానంటే బలహీనుల పోరాటాన్నీ ఈ పార్టీ తన పోరాటంగా భావించి పోరాడుతుంది (కమ్‌జోరోంకా లాడాయి యే పార్టీ అప్నా సమజ్ కర్ లడ్తీ హై). ఇదే విషయాన్ని నేను ఇప్పటికీ నమ్ముతాను' అని గంగా దిన్ స్పష్టం చేశాడు.

ఆయనకు ఎన్నికల్లో విద్య, నిరుద్యోగం, ప్రైవేటైజేషన్, ధరల పెరుగుదల కీలక అంశాలు. 'పాంచ్ కిలో ఫ్రీ రేషన్ సే కామ్ చల్నే వాలా నహీ హై (ఐదు కిలోల ఉచిత రేషన్‌తో పని నడవదు) అని ఆయన అంటాడు. సిపిఐ మ్యానిఫెస్టోలో ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసిల రిజర్వేషన్‌లపై 50 శాతం పరిమితిని ఎత్తివేస్తామని, జాతీయ ఉపాధి హామీ పథకం కింద దినసరి వేతనాన్ని రూ.700 పెంచుతామని ఉన్నదని, అదే తాను ప్రచారం చేస్తున్నానని చెప్పాడు. మీర్జా ఆదంపూర్ గ్రామంలో కమ్యూనిస్టు కార్యకర్తలు గడప గడపకు తిరుగుతూ ప్రచారం చేస్తున్నారు. పార్టీ సానుభూతిపరులు ఉండే ప్రాంతాలకు తిరుగుతున్నారు. పెద్దలను కలుస్తున్నారు. కార్నర్ మీటింగ్‌లు నిర్వహించి కరపత్రాలు పంచుతున్నారు. 'హెలికాప్టర్ రాజకీయ నాయకులకు ఓటేయకండి, కంకి కొడవలికి ఓటేయండి' అంటూ ఆజాంగఢ్ లోని వృద్ధ ఓటరుకు జిల్లా పార్టీ నాయకుడు జితేంద్ర హరి పాండే కరపత్రమిచ్చి వివరిస్తున్నారు.

ఎన్నికల విరాళంగా క్వింటా గోధుమలు

ప్రచార నిధి కింద ప్రతి స్థానిక శాఖ రూ.2వేలు విలువ చేసే ఒక క్వింటాలు గోధుమలను విరాళంగా ఇస్తోందని, అలాగే పార్టీ సానుభూతిపరులు కూడా నిధులు ఇస్తున్నారని, ఈ ఎన్నికల ప్రచారానికి రూ.3 లక్షల వరకు ఖర్చు అవుతుందని పాండే తెలిపారు. లాల్‌గంజ్ నియోజకవర్గంలో సిపిఐకి వెయ్యి మంది పార్టీ సభ్యులు ఉన్నారని చెప్పారు.

ఈ ప్రాంతంలో వెండి వెంట్రుకలు ఉన్న హరిజెన్ (74 ఏళ్ళు) అందరి కంటే సీనియర్ కార్డు హోల్డర్. దశాబ్ద కాలంలో కొన్ని అంశాలు మంచి దిశగా మార్పులు చెందాయని, అదే సమయంలో కొన్ని మారలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పార్టీ సభ్యుడు 50 ఏళ్ళుగా తన ఇంటి పేరును వాడడం మానేశాడు. ఈ నెల మొదట్లో తన ఇంటి పేరు ఇప్పటికీ తనను వెంటాడుతూనే ఉన్నదనే విషయాన్ని ఆయన గుర్తించాడు. కైఫియత్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణం చేస్తున్నప్పుడు సహ ప్రయాణీకుడు తన పేరు అడిగాడని, తరువాత ఇంటి పేరు అడిగాడని చెప్పాడు. తాను రామ్ అనే తన ఇంటిపేరును వాడడం మానేశానని, ఎందుకంటే అది తన కులాన్ని బైటపెడుతుందని, అది తనను అసౌకర్యానికి గురి చేస్తుందని తెలిపాడు. నీవు రాముడిని అవమానపరుస్తున్నావని ఆ యువ సహ ప్రయాణీకుడు తనతో అన్నట్లు చెప్పాడు. దానికి సమాధానమిస్తూ నేను ఎవరినీ అవమానపరడం లేదని, నేను కేవలం నా బాధ చెబుతున్నానని, ఒకవేళ నీ మనోభావాలు దెబ్బతింటే క్షమించమని చెప్పినట్లు హరిజెన్ అన్నాడు. అప్పుడు ఆ యువకుడు చేతులు జోడించి పర్వాలేదని అన్నాడని, ఆ యువకుడు ఒక వయసు పైబడిన దళితుని ఆవేదనను అర్థం చేసుకున్నాడని అనిపించిందని అన్నాడు.

(టైమ్స్ ఆఫ్ ఇండియా సౌజన్యంతో..)

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at D.No 1- 6-75, Suravaram Venkataram Reddy Bhavan, Subhashnagar, Mahabubnagar - 509001, Telangana State, RNI TELTEL /2018/76758 **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com

సిఆర్ ఫౌండేషన్‌కు జనచైతన్య హౌసింగ్ అధినేత మాదల సుధాకర్ విరాళం

ప్రజాపక్షం /హైదరాబాద్: ప్రముఖ వాణిజ్య సంస్థ జనచైతన్య హౌసింగ్ అధినేత మాదల సుధాకర్ మదాపూర్‌లోని చంద్ర రాజేశ్వరరావు (సిఆర్) ఫౌండేషన్‌కు రూ.5 లక్షల భూరి విరాళం ఇచ్చారు. ఈ విరాళాన్ని సిఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ కె.నారాయణ ద్వారా అందజేశారు. చంద్ర రాజేశ్వరరావు ఫౌండేషన్ ఫర్ సోషల్ ప్రోగ్రెస్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న సిఆర్ పాలి క్లినిక్, డయాగ్నొస్టిక్ సెంటర్ల నిర్వహణకు ఈ మొత్తాన్ని వినియోగించాలని కోరారు. భూరి విరాళం అందజేసిన మాదల సుధాకర్‌కు సిఆర్ ఫౌండేషన్ ఫర్ సోషల్ ప్రోగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ కె.నారాయణ, ప్రధానకార్యదర్శి పల్లా వెంకట్‌రెడ్డి, కోశాధికారి వి.చెన్నకేశవరావు, ఫౌండేషన్ హెల్త్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ కె.రజిని ధన్యవాదాలు తెలియజేశారు.

నేడు, రేపు నగరంలో పలు ఎంఎంటిఎస్ రైళ్లు రద్దు

ప్రజాపక్షం/హైదరాబాద్ : హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల్లో నేడు, రేపు పలు ఎంఎంటిఎస్ సర్వీసులను, నాలుగు డెమూ సర్వీసులను రద్దు చేశారు. ఈ మేరకు దక్షిణ మధ్య రైల్వే శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసింది. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ఆధునికీకరణ పనులు, ఫుట్ ఓవర్ వంతెనల నిర్మాణం నేపథ్యంలో రెండు రోజుల పాటు పలు రైలు సర్వీసులను రద్దు చేశారు. సికింద్రాబాద్–ఫలక్‌నుమా, మేడ్చల్–సికింద్రాబాద్, లింగంపల్లి–మేడ్చల్, హైదరాబాద్–మేడ్చల్ మధ్య సేవలందించే 22 ఎంఎంటిఎస్ సర్వీసులను రద్దు చేస్తున్నట్లు చీఫ్ పీఆర్ఓ సి.హెచ్. రాకేశ్ శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. వీటితో పాటు సిద్దిపేట–సికింద్రాబాద్ మధ్య సర్వీసులందించే నాలుగు డెమూ రైళ్లను రద్దు చేస్తున్నట్లు చెప్పారు. కొన్ని రైళ్లను రెండు రోజుల పాటు, మరికొన్నింటిని ఒక్కరోజు రద్దు చేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

మెట్రో రైలు వేళల పొడిగింపు

ప్రజాపక్షం/హైదరాబాద్ : హైదరాబాద్ నగర వాసులకు మెట్రో రైలు శుభవార్త చెప్పింది. మెట్రో రైలు ప్రయాణవేళల్లో స్వల్ప మార్పు చేసింది. ఇక నుంచి ప్రతి శుక్రవారం రాత్రి 11.45 గంటల వరకు మెట్రో రైలు సర్వీసులు ఉంటాయని వెల్లడించింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్ట్ చేసింది. ప్రతి శుక్రవారం మెట్రో ప్రయాణ వేళలను పొడిగించినట్లు తెలిపింది. హైదరాబాద్ మెట్రో ప్రతి శుక్రవారం రాత్రి 11.45 గంటల వరకు, ప్రతి సోమవారం ఉదయం 5.30 గంటల నుంచి రైళ్ల రాకపోకలను నిర్వహించేలా ఇటీవల అధికారులు ట్రయల్ రన్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రయాణికుల రద్దీ, రైళ్లు, ట్రాక్ నిర్వహణ సాధ్యాసాధ్యాలను బట్టి నిర్ణయం తీసుకుంటామన్నారు. తాజాగా, శుక్రవారాల్లో రాత్రి 11.45 గంటల వరకు సర్వీసును పొడిగిస్తున్నట్లు ప్రకటించారు.

చరిత్రను వక్రీకరిస్తున్న మోదీ

టిపిసిసి సీనియర్ ఉపాధ్యాక్షులు జి.నిరంజన్

ప్రజాపక్షం/హైదరాబాద్ : దేశ చరిత్రను ప్రధాని నరేంద్ర మోదీ వక్రీకరించే ప్రయత్నం చేస్తూన్నారని టిపిసిసి సీనియర్ ఉపాధ్యాక్షులు జి.నిరంజన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పాకిస్థాన్ పట్ల కాంగ్రెస్ మెతక వైఖరిని అవలంభిస్తున్నదని ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ కు పాకిస్తాన్ పట్ల మెతక వైఖరి ఉంటే 1971 బంగ్లాదేశ్ యుద్ధం 'భీకర యుద్ధం'లో ముక్తి బాహినీకి మద్దతు ఇచ్చేదే కాదని, బంగ్లాదేశ్ ఏర్పడి ఉండేదే కాదని, బంగ్లాదేశ్ యుద్ధ సమయంలో తాను ఉండి ఉంటే మరింత మంచిగా డీల్ చేసి ఉండేవాడిని' అని మోదీ గురువారం పాటియాలా సమావేశంలో తనకు తాను గొప్పగా చెప్పుకునే ప్రయత్నం చేయడం సిగ్గుచేటన్నారు. తాను ఉంటే, కర్తాపూర్ సాహిబ్ని వారి నుంచి తీసుకుని, ఆ తర్వాత పాక్ సైనికులను విడుదల చేసి ఉండేవాడినని డంబాలు పలికారన్నారు. పాటియాలా మీటింగ్లో ఆయన చేసిన వ్యాఖ్యలు అప్పటి జనసంఘ్ అధ్యక్షుడు అటల్ బిహారీ వాజ్పేయిని అవమానించడం తప్ప మరొకటి కాదని తెలిపారు. బంగ్లాదేశ్ యుద్ధంలో విజయం సాధించిన తర్వాత వాజ్పేయి, ఇందిరాగాంధీని ప్రశంసించారని గుర్తు చేశారు. యుద్ధ ఖైదీల పట్ల అంతర్జాతీయ చట్టాల పట్ల ఎలాంటి గౌరవం లేకుండా బ్లాక్మెయిల్ చేయడం మాత్రమే మోదీకి తెలుసునని తెలుస్తోందన్నారు.

జిహెచ్ఎంసి ఎస్ఇ మరణంపై కెటిఆర్ దిగ్భ్రాంతి

ప్రజాపక్షం/హైదరాబాద్ : జిహెచ్ఎంసి సూపరిడెండెంట్ ఇంజనీర్ వెంకటరమణ మృతి పట్ల మాజీ మున్సిపల్ శాఖమంత్రి కె.టి.రామారావు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అకింతభావం కలిగిన ఒక అధికారిని కోల్పోవడం దిగ్భ్రాంతిని కలిగించిందని తన సంతాప సందేశంలో కెటిఆర్ పేర్కొన్నారు. దుర్గం చెరువు కేబుల్ స్టే బ్రిడ్జ్ నిర్మాణంతో పాటు జిహెచ్ఎంసి వెస్ట్ జోన్ పరిధిలో చేపట్టిన ఎస్ఆర్‌డిపి ప్రాజెక్టులలో ఆయన క్రియాశీల పాత్ర పోషించారని కొనియాడారు. వెంకటరణ మృతి పట్ల ఇంజనీర్ ఇన్ చీఫ్(పబ్లిక్ హెల్త్, జిహెచ్ఎంసి) జియా ఉద్దీన్, మాజీ ఇంజనీర్ ఇన్ చీఫ్ శ్రీధర్, జిహెచ్ఎంసి చీఫ్ ఇంజనీర్ కిషన్, దేవానంద్, ఎస్ఈలు అనిల్ రాజ్, రవీందర్ రాజు, ఇతర ఇంజనీరింగ్ అధికారులు తమ సంతాపాన్ని ప్రకటించారు. వెంకటరణ కుటుంబానికి తమ సానుభూతిని తెలిపారు.

ఆరుగురు అధికారులపై వేటు

ప్రజాపక్షం/హైదరాబాద్ : రాష్ట్ర గనులు, భూగర్భ శాఖలో అవినీతి ఆరోపణలతో ఎదుర్కొంటున్న ఆరుగురు అధికారులపై ప్రభుత్వం శుక్రవారం వేటు వేసింది. డిప్యుటేషన్‌పై ఏళ్లకు ఏళ్లు ఇక్కడే పాతుకుపోయి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ అక్రమాలకు పాల్పడుతున్న ఈ ఆరుగురిని వారి మాతృ సంస్థలకు బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. బదిలీ అయిన వారిలో గనుల శాఖలో డిప్యుటేషన్ పై జిఎంలుగా పని చేస్తున్న పాండురంగారావు, దేవేందర్ రెడ్డి, ప్రశాంతి, ప్రాజెక్టు ఆఫీసర్స్ దశరథం, తోట శ్రీధర్, సూపరింటెండెంట్ శ్రీనివాస్‌లు ఉన్నారు. ఈ అధికారులపై పలు అవినీతి ఆరోపణలు రావడంతో శాఖపరమైన విచారణ అనంతరం బదిలీ చర్యలు తీసుకున్నారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే లైసెన్స్‌లు రద్దు

ప్రజాపక్షం/షాద్‌నగర్: నకిలీ విత్తనాలు విక్రయిస్తే లైసెన్స్‌లను రద్దు చేయడంతోపాటు వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఫరూఖ్‌నగర్ మండల వ్యవసాయ అధికారి నిశాంత్‌కుమార్ హెచ్చరించారు. శుక్రవారం ఫరూఖ్‌నగర్ మండలంలోని సీడ్స్ ప్రాసెసింగ్ యూనిట్‌తోపాటు సీడ్స్ డీలర్ షాపులను విస్తృతంగా తనిఖీ చేశారు. సోలీపూర్ పరిధిలోని వరి ప్రాసెసింగ్ యూనిట్‌ను సందర్శించి పరిశీలించారు. షాద్‌నగర్ పట్టణంలోని పలు సీడ్స్ దుకాణాలను తనిఖీ చేయడంతోపాటు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా నిశాంత్‌కుమార్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో నకిలీ విత్తనాలు, ఎరువులు ఎవరైనా విక్రయించినట్లు గానీ, కొనుగోలు చేసినట్లు తెలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతోపాటు లైసెన్స్‌లను రద్దు చేయడం జరుగుతుందని వివరించారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగానే విత్తనాలు, ఎరువులు విక్రయించాలని సూచించారు. అన్నదాతలకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు విక్రయించేందుకు డీలర్లు కృషి చేయాలని, నిబ్బందనలు అతిక్రమిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఫరూఖ్‌నగర్ మండలంలో నకిలీ విత్తనాలు విక్రయించినట్లు గానీ కొనుగోలు చేసినట్లు గానీ సమాచారం తెలిస్తే తెలియజేయాలన్నారు

ఆస్ట్రేలియాలో షాద్‌నగర్ యువకుడి మృతి

ఐదు రోజుల క్రితం అదృశ్యం..సముద్రంలో శవం లభ్యం



ప్రజాపక్షం/షాద్‌నగర్ : ఆస్ట్రేలియాలో షాద్‌నగర్‌కు చెందిన యువకుడు మృతి చెందడంతో విషాద ఛాయలు అలుముకున్నాయి. 2017 నుండి ఆస్ట్రేలియాలోని వెల్స్‌లో నివాసం ఉంటున్న అరటి అరవింద్ (30) ఈనెల 20న అదృశ్యమైన యువకుడు అనాస్పద స్థితిలో మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆస్ట్రేలియాలోని సిడ్నిలో నివాసం ఉంటున్న 25ఏ డెర్మాంట్ స్ట్రీట్, హాసాల్ గ్రోవ్, ఎన్.ఎస్‌డబ్ల్యూ 2761లో షాద్‌నగర్ పట్టణానికి చెందిన అరటి అరవింద్ గత సోమవారం ఇంటి నుండి బయటకు వెళ్ళాడు. ఎంత వెతికిన ఆచూకీ లభ్యం కాకపోవడంతో అక్కడి పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. అరవింద్ ప్రయాణించిన కారు సముద్రానికి కొంత దూరంలో లభించడంతో గాలింపు చర్యలు చేపట్టారు. దాంతో సముద్రంలో యువకుడి శవం లభ్యం కావడంతో శవానికి డిఎన్ఏ పరీక్ష నిర్వహించి అరటి అరవింద్‌గా ధృవీకరించారు. దాంతో కుటుంబ సభ్యులకు పోలీసులు సమాచారం ఇచ్చారు. అరటి అరవింద్ అనుమానాస్పద స్థితిలో మరణించడంపై కుటుంబ సభ్యులు అనేక అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. ఆస్ట్రేలియా పోలీసులు విచారణ చేస్తున్నారని, త్వరలోనే రిపోర్టు వస్తుందని, ఎలా మరణించాడనే విషయాలను వెల్లడించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న షాద్‌నగర్ బిజెపి రాష్ట్ర నేత పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి, అందె బాబయ్య తోపాటు అనేక మంది మృతుడి కుటుంబ సభ్యులను కలుసుకొని పరామర్శించడంతోపాటు ధైర్యం చెప్పారు. మృతుడి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకునేందుకు కృషి చేయనున్నట్లు బిజెపి నేతలు తెలిపారు.

శ్రీచైతన్య కళాశాల యాజమాన్యంపై క్రిమినల్ చర్యలు

ఎఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్ర డిమాండ్

ప్రజాపక్షం/హైదరాబాద్ : ఇరుకు గదుల్లో నిబంధనలకు విరుద్ధంగా తరగతులు నిర్వహిస్తున్న అంబర్‌పేట్ డిడి కాలనీలో శ్రీచైతన్య కళాశాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్ర, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి నెర్లకంటి శ్రీకాంత్ డిమాండ్ చేశారు. ఇంటర్ బోర్డు నుండి గుర్తింపు పొందకుండా అక్రమ పద్ధతిలో అడ్మిషన్‌లు చేపట్టి, అనుమతులు లేని ఆకర్షణీయ పేర్లతో ఐపిఎల్, సిపిఎల్, నియాన్, ఐకాన్, ఫాస్ట్ ట్రాక్, సూపర్ 60, చైనా బ్యాచ్‌లు అంటూ తరగతులు నిర్వహిస్తూ, జూన్ నెలలో ప్రారంభం కావాల్సిన తరగతులు మే నెలలోనే యధేచ్ఛగా నిర్వహిస్తున్నారని అన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులను మోసం చేస్తున్న శ్రీ చైతన్య కళాశాలను సీజ్ చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని, యజమాన్యంపై క్రిమినల్ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ శ్రీచైతన్య కళాశాల వద్ద శుక్రవారం ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మేంద్ర, శ్రీకాంత్ మాట్లాడుతూ ధనార్జనే ధ్యేయంగా కేవలం కాసుల కక్కుర్తితో విద్యార్థులను మోసం చేస్తూ ఇంటర్ బోర్డ్ నిబంధనలు ఉల్లంఘించి, అనధికారకంగా శ్రీచైతన్య జూనియర్ కళాశాలను నడిపిస్తూ విద్యార్థులను మోసం చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. ఇంటర్ రెండవ విద్యా సంవత్సర తరగతులను జూన్ రెండవ వారం నుండి ప్రారంభించాల్సి ఉండగా, ఏప్రిల్ 20వ తేదీ నుండే తరగతులు ప్రారంభించారని తెలిపారు. శ్రీచైతన్య కళాశాల కేవలం మార్కులు, ర్యాంకుల పేరిట విద్యార్థులను ఆటవస్తువులుగా మార్చిందని విమర్శించారు. మానసిక పునరుత్తేజానికి అవకాశం ఇవ్వకుండా ప్రశాంతతను దూరం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వాస్తవానికి ఈ కళాశాలలో లక్షలాది రూపాయలు ఫీజుల రూపంలో వసూళ్లు చేస్తున్న విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో ఘోరంగా విఫలమయ్యారని మండిపడ్డారు. ఈ కళాశాల తరగతి గదిలో పరిమితికి మించి ఒక బెంచ్‌లో ముగ్గురు కూర్చోవాల్సిన విద్యార్థులు, ఏకంగా ఐదు, ఆరుగురు విద్యార్థులు ఇరుకుగా కూర్చుంటున్నారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఇంటర్ బోర్డ్ గుర్తింపు లేకుండా నడుస్తున్న జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో బోర్డ్ ఆదేశాలను భేఖాతరు చేస్తున్న కార్పొరేట్ విద్యా సంస్థలపై దాడులు చేస్తామని, దీనికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి. సత్య ప్రసాద్, హైదరాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహమూద్, రాష్ట్ర సమితి సభ్యులు మాజీద్, నరేష్, కిరణ్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుతో లాభాలు

ప్రజాపక్షం/షాబాద్ : ఆయిల్ పామ్‌సాగుతో రైతులకు మంచి లాభాలు వస్తాయని చేవెళ్ల డివిజన్ ఉద్యానవనశాఖ అధికారి అశోక్ అన్నారు. శుక్రవారం షాబాద్ మండల పరిధిలోని తాళపల్లి గ్రామంలో ఫామ్ ఆయిల్ సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు 5 ఎకరాల వరకు ఉచితంగా ఆయిల్‌ఫామ్ పంట సాగు చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. రైతులు తక్కువ ఖర్చుదతో ధీర్ఘకాలిక రాబడి వచేవిధంగా ఫామ్ ఆయిల్ సాగును చేసుకోవాలని వివరించారు. రైతుల పంట పోలంలో త్రిభుజా ఆకారంలో మొక్కలు నాటుకోవాలన్నారు. ఫామ్ ఆయిల్ మొక్కల మద్య అంతర పంటలు వేసుకోవాలన్నారు. ఆయిల్ ఫామ్ సాగు చేయలనుకునేవారు భూమి పట్టాదార్ పాసుబుక్, ఆధార్‌కార్డుతో ధరఖాస్తూ చేసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలకు చెందిన ప్రజాపక్షం విలేకరుల సంయుక్త సమావేశంలో పాల్గొన్న సిపిఐ రాష్ట్రకార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

రైతులు పండించిన ప్రతిగింజనూ కొనాల్సిందే

ఎంపిపి కొప్పు సుకన్యభాష

ప్రజాపక్షం/యాచారం : రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరిదాన్యాన్ని తప్ప కుండా కొనాల్సిందేనని యాచారం ఎంపిపి కొప్పు సుకన్యభాష అన్నారు. శుక్ర వారం యాచారం మండల కేంద్రంలోని దాన్యం కొనుగోలు సెంటర్‌ను ఆమే సందర్శించారు. అంతకు ముందు నర్సరీని ఎంపిడిఒ నరేంధర్‌రెడ్డితో కలిసి సందర్శించి మొక్కల వివరాలను తెలుసుకున్నారు. ఈ సంధర్భంగా ఆమే మాట్లాడుతూ యాచారం మండలంలో రైతులు ఎలాంటి అదోళన చేందాల్సిన అవసరం లేదని అన్నారు. రైతులకు అండగా ప్రభుత్వం ఉండాలని అన్నారు. రైతులకు నష్టం జరుగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. ప్రభుత్వం సన్నవడ్లు, దొడ్డు వండ్లు అనే తేడా లేకుండా అన్ని వడ్లు కొనాల్సిందేనని అన్నారు.వర్షాలు వస్తున్నందున రైతులు దాన్యం కొనుగోలు సెంటర్లకు తెస్తున్నారు. వడ్లు తడువ కుండా చూడాలన్నారు. అందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. దాన్యం తడువకుండా చూడాలన్నారు. దాన్యం సెంటరుకు దాన్యం తీసుకొచ్చిన రైతులు ఇబ్బంది పడకుండా చూడాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రజాప్రతినిధులు అధికారులు రైతులకు జవాబు దారిగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ విషయాన్ని అందరు అర్థం చేసుకొవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ నరేంధర్‌రెడ్డి, వ్యవసాయాధికారి సందీఫ్, ఉపాధి ఎపిఎం లింగయ్య, పంచాయతీ కార్యదర్శి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

షాద్‌నగర్ అభివృద్ధి బాధ్యత నాదే

ఎంఎల్ఎ వీర్లపల్లి శంకర్‌కు హామీ ఇచ్చిన సిఎం రేవంత్‌రెడ్డి

ప్రజాపక్షం/షాద్‌నగర్: రాష్ట్ర రాజదాని హైదారాబాద్‌కు అతి సమీపంలో ఉన్న షాద్‌నగర్ నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషిచేయనున్నట్లు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చినట్లు ఎంఎల్ఎ వీర్లపల్లి శంకర్ తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా ఎంఎల్ఎ వీర్లపల్లి శంకర్ కలిసి షాద్‌నగర్‌లో నెలకొన్న సమస్యలను వివరించారు. ఈసందర్భంగా నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో చర్చించడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గం లో ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్య వైఖరి కారణంతా ఈ ప్రాంతం పూర్తిగా వెనుకబడి పోయిందని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారధ్యంలో అన్ని రంగాల్లో ముందు ఉండే విధంగా కృషి చేయనున్నట్లు పేర్కొన్నారు. డివిజన్‌లో ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు తాను సిద్ధంగా ఉన్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వివరించినట్లు ఎంఎల్ఎ తెలిపారు.

అక్రమ కట్టడాలు కూల్చివేత

ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం: ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన అక్రమ కట్టడాలను మున్సిపల్ అధికారులు కూల్చి వేశారు. ఆదిభట్ల మున్సిపల్ పరిధిలో శుక్రవారం ఆదిబట్ల మున్సిపల్ కమీషనర్ బాలక్రిష్ణ మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల మున్సిపల్ పరిధిలో 1వ వార్డులో సుమారు 10 భవనాలు ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మించి ప్రభుత్వ ఆదాయాన్నికి గండి కొడుతున్నట్లు గమనించినట్లు తెలిపారు. టిసిఎస్‌కు ఎదురుగా ఓ యజమాని అక్రమంగా నిర్మించిన ఈ భవన నిర్మణాలు జిప్లస్2 కంటే అధనంగా 5అంతస్తులు నిర్చించారు కావునే మున్సిపల్ ఉన్నతాధికారుల ఆదేశాల మెరకే అక్రమ భవనాలను కూల్చీ వేసినట్లు తెలిపారు. అలాగే మంగల్‌పల్లి,కొంగరకలాన్ గ్రామాల్లో కూడ అక్రమ భవనాలు నిర్మిస్తున్నట్లు సమాచారం ఉందని తెలిపారు. ఈ అక్రమ భవన నిర్మనాలను వచ్చె నెలల్లో కూల్చీ వేస్తామని తెలిపారు. ఆదిభట్ల మున్సిపల్‌లో అక్రమ నిర్మానాలు చేపడితే ఎంతటి వారినైన ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాపక్షం/యాచారం : ఉపాధి కూలీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నేడు మాల్ గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నామని వ్యవకాస రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పి.అంజయ్య తెలిపారు. శుక్రవారం యాచారం మండల పరిధిలోని మాల్ గ్రామంలో ఉపాధి కూలీల సమస్యలను తెలుసుకున్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఉపాధి కూలీల సమస్యలను పరిష్కరించాలని ప్రతి రోజు జిల్లా పిడి, ఎంపిడిఒ గార్లతో ఫోన్‌లో మాట్లాడిన సమస్యలు పరిష్కారం కావడంలేదని అన్నారు.ఉపాధి పని ముగింపు దశకు వచ్చిన అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. పేస్లిపులు ఇవ్వకుండా కూలీలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అవేధన వ్యక్తం చేశారు.పేస్లిపుల బాధ్యత పంచాయతీ కార్యదర్శులకు ఇచ్చామని పై అధికారులు చేతులు దులుపుకుంటున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ వారు తమ పోరాట ఫలితంగా తాగునీరు అందిస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. మేడికల్ కిట్టు, నీడ సౌకర్యం కల్పించడంలేదని అన్నారు. సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 29న ఇబ్రహింపట్నం లో సదస్సు నిర్వహిస్తున్నామని అన్నారు. కూలీలందరు పెద్దెతున హాజరై విజయవంతం చేయాలని కొరారు.

ఎంపి తుమ్మల కుటుంబసభ్యులకు పల్లా వెంకట్‌రెడ్డి పరామర్శ

ప్రజాపక్షం/వనస్థలిపురం : నల్లగొండ జిల్లా దేవరకొండ అజ్మాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపి తుమ్మల దామోదర్‌రెడ్డి అనారోగ్యంతో మే13న స్వగ్రామంలో మృతి చెందారు. శుక్రవారం వనస్థలిపురం డివిజన్‌లోని చింతలకుంటలో వారి కుమారుడు స్వగృహంలో దశదిన కర్మ జరిగింది. సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డి, సిపిఐ సీనియర్ నాయకులు ఉజ్జిని రత్నాకర్‌రావుతో కలిసి దామోదర్‌రెడ్డి కుటుంబసభ్యులను పరామర్శించారు. దామోదర్‌రెడ్డి చిత్రాపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పల్లా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ దామోదర్‌రెడ్డి 1969–80 వరకు రాష్ట్ర యూత్ కాంగ్రెస్‌లో ఉంటూ తెలంగాణ మొదటి దశ ఉద్యమంలో(1969)లో క్రియాశీలకంగా పాల్గొన్నారని వారు గుర్తు చేశారు. ఏడవ లోకసభకు నల్గొండ నుంచి 1980–84 కాంగ్రెస్ నుండి ప్రాతినిద్యం వహించారన్నారు. న్యాయవాదిగా దేవరకొండ కోర్టులో లీగల్ ప్రాక్టీస్ చేశారని, దేవరకొండ లయన్స్ క్లబ్‌కు, సిల్వర్ జూబ్లీక్లబ్‌కు అధ్యక్షుడిగా పనిచేశారని తెలిపారు. ఎంతో మందికి సేవలు చేసిన గొప్ప నాయకుడని వారు పేర్కొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బందులు పడొద్దు

రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక

ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి : ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు ఇబ్బందులు పడొద్దని, వారికి అవసరమైన వసతులు కల్పించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కె.శశాంక అధికారులను ఆదేశించారు. గురువారం అబ్దుల్లాపూర్‌మెట్ మండలం బాచారం గ్రామంలోని కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ శశాంక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతుల సౌకర్యార్థం కేంద్రాల్లో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. ధాన్యం తరలించిన రైతులతో కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా..? తూకంలో ధాన్యానికి తరుగు ఏమైనా తీస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ధాన్యం తరలింపులో జాప్యానికి తావులేకుండా చూడాలని, కొనుగోలు కేంద్రాలలో సరిపడా టార్పాలిన్లు, గన్నీ బ్యాగులు, ప్యాడి క్లీనర్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట డిసిఓ ధాత్రిదేవి, జిల్లా సివిల్ సప్లయ్ అధికారి మనోహర్ రాథోడ్,డిఎం విజయ లక్ష్మీ,అబ్దుల్లాపూర్‌మెట్ తహసీల్దార్ సంబంధిత అధికారులు ఉన్నారు.

నకిలీ విత్తనాల చెలామణిని అణిచివేయాలి

జిల్లాలో నకిలీ విత్తనాల చెలామణిని ఉక్కుపాదంతో అణిచివేయాలని కలెక్టర్ శశాంక సంబంధిత అధికారులను ఆదేశించారు సమీకృత జిల్లా కార్యాలయాలలో జిల్లా కలెక్టర్ శశాంక వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వానాకాలం సాగుకు సంబంధించి సుమారు 4 లక్షల 45 వేల 428 హెక్టార్ల విస్తీర్ణంలో పంటల సాగుకు అవసరమైన ఎరువులు, విత్తనాల కొరత తలెత్తకుండా రైతులకు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. పోలీస్ శాఖ అధికారులతో కూడిన టాస్క్ ఫోర్స్ బృందాలు నిరంతరం నిఘా కొనసాగించాలని సూచించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గీతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో మరమ్మత్తులు 31వరకు పూర్తి

అమ్మ ఆదర్శ పాఠశాలల్లో భాగంగా చేపడుతున్న పనులను మే 31 వరకు పూర్తి చేయాలని కలెక్టర్

జంతు సంరక్షణచట్టాలను సమర్థవంతంగా అమలుచేయాలి

అదనపు కలెక్టర్ సీతారామారావు

ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి : జంతువులకు జీవించే హక్కు ఉందని కచ్చితంగా జంతు సంరక్షణచట్టాలను సమర్థవంతంగా అమలుచేయాలని అదనపు కలెక్టర్ సీతారామారావు అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ భవనంలోని వీడియోకాన్ఫరెన్స్ సమావేశమందిరంలో జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో జంతు సంరక్షణకమిటీ సభ్యుల ఆధ్వర్యంలో త్వరలో జరగబోయే బక్రీద్‌పండుగను దృష్టిలో ఉంచుకొని జంతువులను అక్రమంగా తరలించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. గోవధ నిషేధచట్టం 1977ప్రకారం ఆవులను తరలించడం పూర్తిగా నిషేదమని, 14 సంవత్సరాలుదాటిన మగ జంతువులు మాత్రమే రవాణా చేయడానికి సంబంధిత పశువుల డాక్టర్ ధృవీకరణ అవసరమని తెలిపారు. మార్కెటింగ్ అధికారులు జిల్లాలో జరిగే సంతలలో పశువులనుకొని తీసుకుపోయే వారిని రైతులా, వ్యాపారస్తుల్లో గుర్తించి సంబంధిత అధికారులకు తెలపాలని కోరారు. పోలీసుశాఖ అధికారులు జిల్లాలో చెక్‌పోస్టులు ఏర్పాటుచేయాలని రవాణాలో ఆవులను, లేగదూడలను గుర్తిస్తే మున్సిపల్ సిబ్బందికి అప్పజెప్పాలని, పశువులను అక్రమంగా తరలించేవారిపై కేసులు నమోదుచేయాలని తెలిపారు. ఈ సమావేశంలో పశుసంవర్ధకశాఖ జిల్లా అధికారి రమేష్, డిఎస్‌పి శ్రీనివాసులు, డిఇఓ గోవిందరాజులు, అసిస్టెంట్ మోటార్‌వెహికల్ ఇన్‌స్పెక్టర్ మహేష్, ఎఫ్‌ఆర్‌ఓ శరత్‌చంద్రరెడ్డి, వ్యవసాయ అధికారి చంద్రశేఖర్, మున్సిపల్ కమీషనర్ నరేష్‌బాబు పాల్గొన్నారు.

ఉచితంగా వేదిక్ మ్యాథ్స్ సదస్సు

ప్రజాపక్షం/పెద్దకొత్తపల్లి : రత్నగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొల్లాపూర్ నియోజకవర్గపరిధిలో విద్యార్థి, విద్యార్థులకు రత్నగిరిఫౌండేషన్ మేదిక్, మ్యాథ్స్‌సబ్జెక్టుమీద ఉచితంగా అవగాహన సదస్సు ఉంటుందని ఫౌండేషన్ కన్వీనర్ కేతూరిధర్మతేజ తెలిపారు. కొల్లాపూర్ మినీస్టేడియంహాల్లో ఈనెల 26న ఆదివారం ఉదయం 9గంటలనుండి మధ్యాహ్నం ఒంటిగంటవరకు ఉంటుందని , 6వతరగతినుండి 10వతరగతి విద్యార్థులందరూ ఉజ్వలభవిష్యత్తుకోసం అవగాహన సదస్సును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థులందరూ కచ్చితంగా నోట్‌బుక్, పెన్నులు తెచ్చుకోవాలని, విరామ సమయంలో స్నాక్స్ ఉంటుందన్నారు.

జూన్ 8న జాతీయ లోక్ అదాలత్

ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్-ప్రతినిధి : జూన్ 8న జాతీయ లోక్‌అదాలత్‌ను నిర్వహిస్తున్నామని ఈకార్యక్రమాన్ని విజయవంతం చేసేలా తక్షణమే చర్యలు ప్రారంభించాలని సీనియర్ సివిల్‌జడ్జి, జిల్లా న్యాయసేవాసమితి కార్యదర్శి సబిత అన్నారు. లోక్‌అదాలత్ విజయవంతానికి తీసుకోవాల్సిన చర్యలపై నాగర్‌కర్నూల్ జిల్లా కోర్టులో శుక్రవారం ఆమె ఇతర న్యాయమూర్తులు, న్యాయవాదులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి సబిత మాట్లాడుతూ జూన్ 8న నాగర్‌కర్నూల్ జిల్లాకోర్టులో జాతీయ లోక్‌అదాలత్ నిర్వహించనున్నట్లు తెలిపారు. రాజీపడదగిన క్రిమినల్ కేసులను గుర్తించి కక్షిదారులకు నోటిసులు పంపాలని మెజిస్ట్రేట్లను ఆదేశించారు. చెల్లని చెక్కులకేసులు, భార్యభర్తల మధ్య తగాదాలువంటి కేసులు పరిష్కారం అవుతాయని వాటిపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని తెలిపారు. కక్షిదారులకు జాతీయ లోక్‌అదాలత్ ప్రయోజనాలను వివరించి వాటిని రాజీదిశగా ప్రోత్సహించాలని ఆమె సూచించారు. సివిల్‌కేసులు ముఖ్యంగా రుణవసూలు కేసులలో సులభ వాయిదాల రూపంలో కూడా అప్పు చెల్లించేలా రాజీపడవచ్చని ఈకేసులో లోక్‌అదాలత్ ఇచ్చే అవార్డును చట్టప్రకారం అమలుచేయవచ్చని చెప్పారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని వివిధ రకాల కేసులలో ఇబ్బందులు పడుతున్న ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో రెండో అదనపు జూనియర్ సివిల్‌జడ్జి శ్రీనిధి, జిల్లాబార్ ఆసోసియేషన్ అధ్యక్షులు రాధాకృష్ణ, కార్యదర్శి పర్వత్‌రెడ్డి, ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

ఢిల్లీలో కొల్లాపూర్ మామిడిప్రదర్శన

ప్రజాపక్షం/పెద్దకొత్తపల్లి : నాగర్‌కర్నూల్ ఫార్మర్‌ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో న్యూఢిల్లీ అశోకరోడ్డులోని తెలంగాణభవన్‌లో శుక్రవారం మామిడిమేళాలో కొల్లాపూర్ మామిడిని ప్రదర్శించారు. ఢిల్లీ తెలంగాణభవన్ రెసిడెంట్ కమిషనర్ ఉప్పల్, హైదరాబాద్ ఉద్యానశాఖ జాయింట్‌డైరెక్టర్‌బాబు, డిప్యూటిడైరెక్టర్ విజయప్రసాద్, నాగర్‌కర్నూల్ జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ అధికారి చక్రపాణి, ఉద్యాన అధికారి కమలమామిడిమేళాను ప్రారంభించారు. ఈసందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఢిల్లీలో కొల్లాపూర్ మామిడికిమంచి డిమాండ్, మార్కెటింగ్ అవకాశాలు ఉన్నాయని , మామిడిమేళాను చేసుకోవడం ద్వారా ఫార్మర్ ప్రొడ్యూసర్‌కంపెనీతోపాటు రైతుకు లాభసాటి ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీడైరెక్టర్లు , మామిడిరైతులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

ప్రజాపక్షం/కల్వకుర్తి : ఊర్కొండ మండలం ముచ్చర్లపల్లి గ్రామానికిచెందిన కుమ్మరిబచ్చన్న అనారోగ్యంతో గురువారం మధ్యాహ్నం మృతిచెందారు. విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్రనాయకులు నాగర్‌కర్నూల్ జిల్లా కబడ్డి ఆసోసియేషన్ అధ్యక్షులు ముచ్చర్ల జనార్దన్‌రెడ్డి రూ.5వేల ఆర్థిక సాయం బిజెపి నాయకులద్వారా అందజేశారు. కార్యక్రమంలో బిజెపి మండల యువనాయకులు సురేష్, ఆంజనేయులు, ఆనంద్, బాలస్వామి, కృష్ణయ్య పాల్గొన్నారు.

మోదీ నియంతృత్వ పోకడ

'ఇండియా' కూటమితోనే దేశ సర్వతోముఖాభివృద్ధి

పంజాబ్ రాష్ట్రం ఫరీద్‌కోట్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో డిప్యూటీ సిఎం భట్టి వ్యాఖ్యలు

ప్రజాపక్షం / హైదరాబాద్ : ఇండియా కూటమి అధికారంలోకి వస్తే సుస్థిర ఆర్థిక విధానాలతో దేశ సర్వతోముఖాభివృద్ధికి ప్రాధాన్యమిస్తుందని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం ఆయన పంజాబ్ రాష్ట్రంలోని ఫరీద్ కోట్ లోక్ సభ నియోజకవర్గ పరిధిలో మీడియాతో మాట్లాడారు . అనంతరం పలు సమావేశాల్లో ప్రసంగించారు. వరుసగా మూడవ రోజు డిప్యూటి సిఎం ఫరీద్ కోట్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో మకాం వేసి ప్రచారం నిర్వహిస్తున్నారు. మరోవైపు పార్టీ నేతలను సమన్వయం చేస్తూ సభలు నిర్వహిస్తున్నారు. స్థానిక ఓట్లతో మాట్లాడి పరిస్థితులను తెలుసుకుంటున్నారు. మోడీ ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా అనుసరించిన పక్షపాత వైఖరి, వేధింపుల మూలంగానే మన దేశం నుంచి అనేక ప్రైవేటు పెట్టుబడులు తరలిపోయాయని విమర్శించారు. పెద్ద నోట్ల నోట్ల రద్దు, జిఎస్‌టి భారం, ఆకస్మిక లాక్ డౌన్ సహా దేశంలోని కొద్దిమంది పారిశ్రామికవేత్తలకు అనుకూలంగా వ్యవహరించడం వంటి మోడీ ప్రభుత్వ తప్పిదాల మూలంగా దేశ ఆర్థిక వ్యవస్థ దెబ్బతిందని పేర్కొన్నారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని యూపిఎ ప్రభుత్వ హయాంలో ఆర్థిక రంగం అభివృద్ధితో పాటు పెట్టుబడులు భారీగా తరలివచ్చాయని వివరించారు. మోడీ ప్రభుత్వం తీరుతో పారిశ్రామికవేత్తల్లో పెట్టుబడుదారులు ఏర్పడిన అపనమ్మకాన్ని ఇండియా కూటమి ప్రభుత్వం తొలగిస్తుందని చట్టబద్ధమైన పాలనతో అందరి విశ్వాసాన్ని పొందుతుందని తెలిపారు. ఇండియా కూటమి ప్రభుత్వం వస్తే దేశ ఆర్థిక రంగం ఒడిదుడుకులకు గురవుతుందని స్టాక్ మార్కెట్లు పతనమవుతాయంటూ బిజెపి నేతలు పెట్టుబడిదారుల్లో భయాందోళనలు రేకెత్తించే ప్రయత్నం చేస్తున్నారని భట్టి విక్రమార్క ధ్వజమెత్తారు. ఈ క్రమంలో రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు దేశ ప్రజలు ఆసక్తిగా ఉన్నారని , మార్పునూ కోరుకుంటున్నారని అన్నారు. విద్వేష రాజకీయాలతో దేశం ఇప్పటికే విసిగిపోయిందన్నారు. ఈ క్రమంలో ఇప్పుడు సొంత సమస్యల పరిష్కారానికీ ఓటర్లు మానసికంగా సిద్ధమయ్యారని తెలిపారు. యువత ఉద్యోగాల కోసం రైతులు కనీస మద్దతు ధర కోసం రుణ మాఫీ కోసం మహిళలు ఆర్థిక స్వాతంత్ర్యం భద్రత కోసం కార్మికులు వేతనాల రక్షణ కోసం ఓట్లు వేస్తున్నట్టు స్పష్టమైందన్నారు. ప్రజల మధ్యన శత్రుత్వాన్ని రాష్ట్రాల మధ్యన విద్వేషాలను పెంచేలా ప్రధాని మోడీ ప్రసంగాలు ఉన్నాయని ఆక్షేపించారు. మోడీ అన్నీ తానై మొత్తం దేశాన్నే నడపాలనుకోవడం నియంతృత్వ పోకడలకు నిదర్శనం అన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు, విదేశాల్లో ఉన్న నల్లధనాన్ని వెనక్కి రప్పించడం, రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడం వంటి హామీలను బిజెపి నెరవేర్చలేకపోయిందన్నారు. రిజర్వేషన్లు, రాజ్యాంగం అనే రెండు ప్రధాన అంశాలు కేంద్రంగా ఎన్నికలు జరుగుతుండడం చూస్తుంటే రాజ్యాంగాన్ని బిజెపి మార్చాలనుకుంటుందని ,ప్రజాస్వామ్యాన్ని అణివేయాలని చూస్తోందని స్పష్టమవుతోందన్నారు. అందుకే ఈ ఎన్నికలు దేశానికి చాలా ముఖ్యమైనవని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క అన్నారు.

నూతన చట్టాలపై పోలీసులకు శిక్షణ

ప్రతి పోలీసుకు న్యాయశాస్త్ర గ్రంథాల పంపిణీ : జులై ఒకటి నుంచి అమలు

ప్రజాపక్షం/హైదరాబాద్: పోలీసు శాఖలో కాలం నాటి చెల్లిన చట్టాల స్థానంలో కొత్త చట్టాలు త్వరలో అమలులోకి రానున్నాయి. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన నేరన్యాయ చట్టం2023పై పోలీసులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. డిజిపి రవిగుప్తా ఆదేశాల మేరకు అన్ని జిల్లాలు, కమిషనరేట్ల పరిధిలోని పోలీసులందరికి ఈ కొత్తట్టాలపై శిక్షణ ఇస్తున్నారు.అయితే ఈ నూతన చట్టాలను జూలై ఒకటి నుంచి మన రాష్ట్రంలో అమలు చేయబోతున్నారు. అంతలోపే ఈ నూతన చట్టాల మీద పోలీసు సిబ్బంది సంపూర్ణ పరిజ్ఞానం కలిగి ఉండాలి. ఈ మేరకు చట్టాలపై అవగాహన పెంచేందుకు ఉన్నతాధికారులు కసరత్తు ప్రారంభించారు. ఈ నూతన నేరన్యాయ చట్టాలు దేశ అంతర్గత భద్రతలో గొప్ప మైలురాయని ఉన్నతాధికారులు వాపోతున్నారు. ప్రతి పోలీసు సిబ్బందికి నూతన చట్టాలపై అవగాహన ఉంటేనే..రానున్న రోజుల్లో బాధితుల నుంచి వచ్చే ఫిర్యాదులను ఎలా స్వీకరించాలి, ఏఏ సెక్షన్‌ల కింద కేసు నమోదు చేయాలి, స్టేషన్ బెయిల్‌కు ఎవరు అర్హులు, చార్జ్‌షీట్ ఎలా తయారు చేయాలి, నిందితులకు శిక్షలు ఖరారు చేయడంలో దర్యాప్తు అధికారులు ఎలా వ్యవహరించాలి తదితర అంశాలపై కొత్త చట్టంలో మార్పులు చేర్పులు చేశారు. ఈ చట్టాల అమలుకు 36 రోజుల గడువు మాత్రమే ఉంది.జూలై ఒకటవ తేదీ నుంచి భారత ప్రభుత్వ నూతన నేరన్యాయ చట్టాలు2023 అమలులోకి రానున్న నేపథ్యంలో పలు కేసుల దర్యాప్తు మరియు విచారణలో పాటించవలసిన నూతన విధానాల మీద సిబ్బంది అందరికీ సంపూర్ణ పరిజ్ఞానం మరియు అవగహన కల్పిస్తున్నారు. ఈ శిక్షణలో పోలీసు సిబ్బందికి అనుమానాలుగాని, ప్రశ్నలుగాని ఏమైనా ఉత్పన్నమైతే ఉన్నతాధికారులతో చర్చించి తెలుసుకుంటున్నారు. ఇప్పటికే రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధిలో జోన్‌ల పరిధిలో ఈ శిక్షణ కార్యక్రమాలు పెడుతున్నారు. మహేశ్వరం జోన్ పరిధిలోని లా అండ్ ఆర్డర్ విభాగం ఉన్నతాధికారులు మరియు అన్ని స్థాయిల సిబ్బందికి ఆర్.సి.ఐ కేంద్రంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ అవగాహన కార్యక్రమంలో రిటైర్డు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ల సేవలను వినియోగించుకుంటున్నారు. ఈ చట్టాల ద్వారా మనదేశ అంతర్గత భద్రతలో నూతన అధ్యాయాన్ని ప్రారంభించనుందని అధికారులు పేర్కొంటున్నారు. మనదేశం స్వతంత్రదేశంగా మారిన తర్వాత కూడా వలసపాలన నాటి న్యాయచట్టాల ప్రకారమే నేటి వరకు నేరన్యాయ వ్యవస్థ మరియు శాంతి భద్రతల పరిరక్షణ వ్యవస్థ ఇన్నేళ్లలో భారత న్యాయ్యవస్థ ఎన్నో సవాళ్లను ఎదుర్కొంది, అవసరాన్ని బట్టి ప్రజా భద్రత కోసం ఎన్నో చట్టాల రూపకల్పన జరిగింది. ఇప్పుడు అమలులోకి రానున్న నూతన చట్టాలు భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినియం మనదేశ శాంతిభద్రతల పరిరక్షణలో ఎంతగానే ఉపయోగపడుతుంది. అమలులోకి రానున్న నూతన చట్టాల ద్వారా కేసుల దర్యాప్తు విధానాలు, విచారణ పద్ధతులలో మార్పు వస్తుంది, ప్రజలకి మరింత సమర్థవంతంగా సేవలు అందించే అవకాశం ఉంటుంది. రాచకొండ పరిధిలోని అన్ని విభాగాల అధికారులు మరియు సిబ్బంది నూతన నేరన్యాయ చట్టాల లోని అంశాల మీద సంపూర్ణ అవగాహన పరిజ్ఞానం కలిగి ఉండాలన్నారు. భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినియం లకు సంబంధించిన పలు చట్టాల న్యాయశాస్త్ర గ్రంథాలను అన్ని జిల్లాల ఎస్‌పిలు, కమిషనరేట్ల కమిషర్‌ల కార్యాలయాలతో పాటు పోలీస్ స్టేషన్లకు, డిసిపిలు, అదనపు డీసీపీలు, ఏసిపిలు, స్టేషన్ హౌజ్ ఆఫీసర్లు, ఎస్‌ఐలకు అందించడం జరిగింది. ఇంత కాలం పాటిస్తున్న పాత విధానాలలో నూతన చట్టాలకు విరుద్ధమైన వాటిని ఎట్టిపరిస్థితుల్లోనూ పాటించకూడదని, నూతన సెక్షన్ల ప్రకారం మాత్రమే వివిధ రకాల కేసులను నమోదు చేయాలని చేయాల్సి ఉంటుంది.

గ్రామాల వనరులపై అధ్యయనం పూర్తి

జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి : కేంద్ర సెక్రటేరియట్‌పరిధిలోని వివిధశాఖల అసిస్టెంట్‌సెక్షన్ అధికారులు జిల్లాలోని ఐదు గ్రామాల్లో ప్రజల జీవన ఆర్థికస్థితిగతులు, కేంద్ర, రాష్ట్రప్రభుత్వ పథకాల అమలుతీరుతెన్నులపై గత ఐదు రోజులుగా అధ్యయనం పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ వీడియోకాన్ఫరెన్స్ సమావేశమందిరంలో అదనపు కలెక్టర్ కుమార్‌దీపక్, కేంద్రప్రభుత్వశిక్షణ అధికారుల బృందం సభ్యులతో కలెక్టర్ సమావేశమయ్యారు. కేంద్రప్రభుత్వ వివిధశాఖల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పనిచేసే అసిస్టెంట్‌సెక్షన్ అధికారులు జిల్లాలోని గత నాలుగురోజులుగా ఐదు గ్రామాల్లో ఎంపికచేసిన గ్రామాలను సందర్శించి, గ్రామీణ ఆర్థిక, సామాజిక స్థితిగతులు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో అమలుచేస్తున్న పథకాలను ఈబృందం సభ్యులు మానవ వనరులు, మౌళిక వసతులు, అభివృద్ధి కార్యక్రమాల సరళిని పరిశీలించి మండల, గ్రామస్థాయి అధికారులతో సమావేశమై పలు అంశాలపై అధ్యయనం పూర్తిచేసినట్లు ఆయన తెలిపారు. చందుపట్ల, గన్యాగుల, అల్లిపూర్, బిజినేపల్లి, తెలకపల్లి గ్రామాలలో వివిధరకాల ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందుతున్న అంశాలను సభ్యులు కలెక్టర్‌కు వివరించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని గ్రామాలలో సాగునీటి వనరులతో వ్యవసాయం, ఉద్యానపంటలతో ప్రజల జీవనస్థితిగతులు మెరుగుపడ్డాయని, పత్రిగ్రామంలో విద్య, వైద్యం రవాణ స్థితిగతులు మెరుగుపడ్డాయని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలతో గ్రామీణ ప్రాంతప్రజలు ఆర్థికంగా పురోగతి సాధించడానికి తోడ్పాటు అందుతుందన్నారు. గ్రామాల్లో స్వయం సహాయక మహిళా సంఘాలతో సభ్యులు తమ ఆర్థిక వనరులను అభివృద్ధి చేసుకునేందుకు ప్రభుత్వం తోడ్పాటును అందిస్తుందన్నారు. గ్రామీణ విద్యార్థులకు నూతన విద్యావిధానంలో ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత ఏకరూపదుస్తులు, రుచికరమైన మధ్యాహ్న బోజనాన్ని అందించి డిజిటల్ తరగతుల ద్వారా విద్యను అందించడం విద్యార్థులకు మౌలిక వసతుల కల్పనకు కృషిచేయడం జరుగుతుందన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి : వరి కొనుగోలుకేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలుచేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులులేకుండా సకాలంలో డబ్బులు ఇప్పించేలా చూడాలని కలెక్టర్ ఉదయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం కొల్లాపూర్ ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని కలెక్టర్ ఉదయ్‌కుమార్ అదనపు కలెక్టర్ సీతారామారావుతో కలిసి పరిశీలించారు. రైతులనుండి ఇప్పటి వరకు సేకరించిన ధాన్యం గురించి నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగుతుందని సంతృప్తి వ్యక్తంచేశారు. జిల్లాలో మిగిలి ఉన్న ధాన్యాన్ని కూడా కొనుగోలుపూర్తిచేసి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా 202 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేయగా 148 కొనుగోలు కేంద్రాలద్వారా ఇప్పటివరకు 6212మంది రైతుల నుండి 36,560మెట్రిక్ టన్నుల వరికొనుగోలు చేయడం జరిగిందని, రైతులందరికి సకాలంలో డబ్బులు చెల్లింపులు అయ్యేలా అధికారులు చర్యలు తీసుకున్నారని తెలిపారు. అంతకుముందు కొనుగోలు కేంద్రంలో రైతుల సౌకర్యార్థం కేంద్రంలో అందుబాటులో ఉంచిన సదుపాయాలను పరిశీలించారు. కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చిన రైతులను పలకరించి , కొనుగోలు కేంద్రాల్లో ఏమైన ఇబ్బందులు ఉన్నాయా అని కలెక్టర్ ఆరాతీశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని మౌలిక వసతులు అందుబాటులో ఉంచాలని సూచించారు. అన్నిశాఖల పరస్పర సమన్వయంతో జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహిస్తూ తుదిదశకు చేకూర్చారని అన్నారు. ప్రతిసెంటర్ ధాన్యం చివరిగింజకొనేవరకు కొనుగోలు చేసేవరకు పనిచేస్తుందని తెలిపారు. లారీలలో లోడ్‌చేసి ఎప్పటికప్పుడు నిర్ధేశిత రైస్‌మిల్లులకు పంపించాలని , మిల్లుల వద్ద ధాన్యం అన్‌లోడింగ్ వెంటవెంటనే జరిగేలా పర్యవేక్షణ జరపాలన్నారు. ధాన్యం కొనుగోలుచేసినవెంటనే ట్యాబ్ ఎంట్రీలను పూర్తి చేయాలని తద్వారా రైతులకు సకాలంలో బిల్లుల చెల్లింపులు జరుగుతాయని అన్నారు. కలెక్టర్ వెంట కొల్లాపూర్ ఆర్‌డిఓ నాగరాజు, తహసీల్దార్, సంబంధిత ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు సిబ్బంది పాల్గొన్నారు.

రైతుల సూచనలపై మంత్రివర్గంలో చర్చిస్తాం

వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు

ప్రజాపక్షం/హైదరాబాద్ : ఆదర్శ రైతులు, రైతు సంఘాల సలహాలు, సూచనలను స్వీకరించి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర మంత్రి వర్గ సమావేశంలో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అన్నారు. అఖిల భారత కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యాక్షులు ఎం.కోదండ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు అన్వేష్ రెడ్డి, సభ్యులు నల్లమల వెంకటేశ్వర్లు మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ వర్షాకాలంలో నుండి ప్రభుత్వం అమలు చేసే రైతు భరోసా, పంటల బీమా విధివిధనాలపై మంత్రితో వారు చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆదర్శ రైతులు, రైతు సంఘాల ప్రతినిధులతో ఇప్పటికే ఉమ్మడి జిల్లాల పరిధిలో వ్యవసాయశాఖ, అనుబంధశాఖ అధికారులలతో సదస్సులు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఆ సదస్సుల ద్వారా రైతులు వెల్లిబుచ్చిన సందేహాలను, అభిప్రాయాలను క్రోడీకరించి నివేదిక తెప్పించుకోవడం జరుగుతుందన్నారు. ఆ తరువాత రాష్ట్రస్థాయిలో వివిధ రైతు సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తామని వారికి ఆయన తెలిపారు. ఈ పథకాల అమలుకు ముఖ్యమంత్రి నేతృత్వంలో మంత్రివర్గంలో చర్చించి, రైతాంగానికి అధిక ప్రయోజనం చేకూర్చేలా తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని వారికి మంత్రి భరోసా ఇచ్చారు.

ప్రైవేట్ కళాశాలలో..

అక్రమాలకు అడ్డుకట్ట వేయాలి

కన్వీనర్ కోటా, మేనేజ్‌మెంట్ సీట్లకు డొనేషన్‌లను రద్దు చేయాలి : జాతీయ బి.సి.సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య

ప్రజాపక్షం/హైదరాబాద్ : ప్రైవేట్ ఇంజనీరింగ్ ఫార్మసీ తదితర ఎంబిఏ, ఎంసిఏ కళాశాలలో అక్రమాలను అరికట్టటానికి చర్యలు తీసుకోవాలని జాతీయ బి.సి.సంక్షేమ సంఘం అధ్యక్షుడు, ఎం.పి. ఆర్.కృష్ణయ్య అన్నారు. ఉన్నత విద్యాశాఖ చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రితో శుక్రవారం కృష్ణయ్య చర్చలు జరిపారు. ప్రైవేట్ ఇంజనీరింగ్, ఫార్మసీ తదితర వృత్తి విద్య కోర్సుల కళాశాలల అక్రమాలను అరికట్టాలని, కన్వీనర్ కోటా సీట్లు, మేనేజ్‌మెంట్ సీట్లకు డొనేషన్‌లు కూడా అరికట్టాలని కోరారు. ఇంజనీరింగ్ కళాశాలలో మేనేజ్‌మెంట్ కోట కింద ఒక్కొక్క కళాశాల యజమాన్యం కోర్సును భట్టి, కళాశాల స్థాయిని భట్టి డొనేషన్‌ల ద్వారా రూ. 2 లక్షల నుండి రూ.10 లక్షల వరకు వసూలు చేస్తున్నాయని తెలిపారు. కన్వీనర్ కోటా సీట్లలో కూడా కళాశాల యజమాన్యాలు స్లైడింగ్ చేస్తూ, సీట్లను మిగిల్చుకొని, వారు అమ్ముకుంటున్నారని ప్రభుత్వం దృష్టికి తీసుకేళ్లారు. వీటిని వెంటనే అరికట్టాలని కోరారు. ఇలా సీట్లు అమ్ముకోవడం చట్ట విరుద్ధమన్నారు. కావున ప్రభుత్వం జోక్యం చేసుకొని మేనేజ్‌మెంట్ సీట్లను కౌన్సెలింగ్ చేయాలన్నారు. లేదా డొనేషన్‌లను వసూలు చేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు. బిసి విద్యార్థుల పూర్తి ఫీజులను ప్రభుత్వమే భరించాలని, అనేక పేద కులాల విద్యార్థులు ఫీజులు కట్టలేక ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. పేద కులాల విద్యార్థులు డొనేషన్‌లు చెల్లించలేక ముఖ్యమైన కోర్సులలో చేరలేక పోతున్నారని తెలిపారు. రజకులు, నాయి బ్రాహ్మలు, గీత కార్మికులు, మత్స్యకారులు తదితర అనేక కులాల విద్యార్థులు ఫీజులు చెల్లించలేక ఇబ్బంది పడుతున్నారని, కావున విద్యార్థుల పూర్తి ఫీజులు ప్రభుత్వమే చెల్లించాలని కృష్ణయ్య విజ్ఞప్తి చేశారు. ఈ చర్చలలో సంఘం నాయకులు గుజ్జ కృష్ణ, లాల్ కృష్ణ, గోరేగే మల్లేశ్ యాదవ్, నంద గోపాల్, పృధ్వీ గౌడ్, రఘుపతి, ఉదయ్ నేత ఉన్నారు.

కేసు దర్యాప్తులో అవకతవకలు

ఎస్ఐ సస్పెన్షన్

ప్రజాపక్షం/హైదరాబాద్: మామిడి తోటలో జరిగిన దొంగతనం కేసు దర్యాప్తులో అవకతవకలకు పాల్పడటంతో పాటు, భూ తగాదా కేసుల్లో బాధితులకు కాకుండా వారి ప్రత్యర్థులకు సహకారం అందిస్తుడంతో ప్రస్తుతం సిద్దిపేట కమిషనరేట్ లోని భూంపల్లి ఎస్. ఐ గా విధులు నిర్వహిస్తున్న వి. రవికాంత్ ని సస్పెండ్ చేస్తూ మల్టీ జోన్ 1 ఐ జి పి ఎ. వి. రంగనాథ్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. వివరాల్లోకి వెళితే ప్రస్తుతం సస్పెండ్ అయిన ఎస్. ఐ రవికాంత్ గతంలో మెదక్ జిల్లా శివం పేట్ ఎస్.ఐగా విధులు నిర్వహించే సమయంలో మామిడి తోటలో యాభై టన్నులకు పైగా మామిడి పండ్లు చోరికి గురైనట్లుగా సంబంధిత మామిడి తోట యజమానురాలు ఇచ్చిన ఫిర్యాదుపై ఎస్.ఐ తక్షణమే కేసు నమోదు చేయకుండా అలసత్వంతో వ్యవహరించాడు. ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు కేసు నమోదు చేసిన

అనుమానాస్పదస్థితిలో వ్యక్తిమృతి

ప్రజాపక్షం/బంట్వారం : వ్యక్తి మృతి చెందిన సంఘటన బంట్వారం పోలిస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల కేంద్రానికి చెందిన తెలుగు నర్సిములు (36) గురువారం రాత్రి రోజు మాదిరిగానే తిన్న తర్వాత ఇంట్లో నుంచి బయటకు వెళ్ళి తిరిగి రాలేదు. శుక్రవారం ఉదయం సహకార బ్యాంకు ఎదురుగా ఉన్న వెంచర్ లో మృతుడై కనిపించాడు.
స్థానికులు వేంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగా పోలిసులు అక్కడికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి శవ పరీక్ష కోరకు మర్పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. భార్య లక్ష్మి తన భర్త తానై తాను చనిపోలేదని, ఎవ రో హత్య చేసి ఉంటారని అనుమానం వ్యక్త పర్చిం ది, భర్త నర్సిములుకు మూర్ఛవ్యాధి ఉన్నదని భా ర్య స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్ఐ శ్రీశైలం కేసు నమోదు చేసి కోని మృతుడు మూర్ఛవ్యాధితో చనిపోయాడా లేక అప్పుల బాధ తో చనిపోయాడా, ఎవరైనా హతమార్చి ఉంటారా అనే కోణంలో కేసును దర్యాప్తు చేయనున్నట్లు తెలిపారు.

నేడు కొంపల్లిలో విద్యుత్ ఉండని ప్రాంతాలు

ప్రజాపక్షం/ఫేట్ బషీరాబాద్: శనివారం 25/05/2024 న 11 కెవి నూజివీడు ఫీడర్ నిర్వహణ చెట్ల కొమ్మలు నరికివేత, రాజధాని పనుల కోసం కొంపల్లి సబ్‌స్టేషన్ నుంచి ఉదయం 11: 00 నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు కింది ప్రాంతాలకు విద్యుత్ తాత్కాలికంగా నిలిపివేయబడును. విటీస్ విల్లాస్, నాగార్జున డ్రీమ్ ల్యాండ్, శాంతినికేతన్, అ మృత ప్రాజెక్ట్స్, నూజివీడు కంపెనీ, గజానన హోమ్స్, రాయల్ పార్క్ ఏరి యా, అశ్విని కాలనీ ప్రాంతాలు వెండి గూడు విస్తార ప్రాజెక్టులు గ్రీన్ కౌం టీ ప్రాంతాలు, కొంపల్లి సబ్ స్టేషన్ నుండి మధ్యా హ్నం 03.00 నుండి 4.30 వరకు 11 కెవి కొంపల్లి ఫీడర్ కింది ప్రాంతాలపై ప్రభావం ఉంటుంది. కొంపల్లి గ్రామం, మున్సిపల్ ఆఫీస్, సెంట్రల్ పార్క్ ఏరియా అన్ని హాస్టల్స్, రత్నదీప్, క్లౌడ్ నైన్ హస్పిటల్, డిలైట్ హోటల్ ఏరియా, బొడ్డు రాయి ఏరియా, కుమ్మర బస్తీ ఆంధ్ర బస్తీ వరకు విధ్యుత్ కు అంతరాయం ఉంటుందని టిజిఎస్‌పిడిసిఎల్ కు సహకరించాలని కొంపల్లి ఏఓపి వినాయక్ రాథోడ్ తెలిపారు.

సమయపాలన మరచిన వైద్యసిబ్బంది

ప్రజాపక్షం/మర్పల్లి : మర్పల్లి మండల కేంద్రంలోని పట్లూర్ ప్రభుత్వ దవాఖానలో విధులు నిర్వహిస్తున్న వైద్య అధికారి నేహ గత కొన్నాళ్ళుగా తన ఇష్టానుసారంగా విధులు నిర్వహిస్తుందని గ్రామస్తులు ఆసహనం వ్యక్త చేస్తున్నారు. 9 గంటలకే ఆసుపత్రికి రావాల్సి ఉండగా శుక్రవారం 12 గంటలకు దాటినప్పటికీ ఆసుపత్రికి చేరుకోలేదు! మరి వచ్చి గంట స మయం కూడా విధుల్లో ఉండి కుడా రోగులను పరిక్షీంచచని వైనం... ప్రజలకు వైద్య సేవలు అందించాల్సి డాక్టర్ ఆసుపత్రిలో ఆరు గంటలు జనరల్ డ్యూటి చేయాల్సి ఉండగా కనీసం పటుమని 3 గంటలు కూడా వైద్య సేవలు అందించలేనప్పడు డ్యూటి ఎందుకు దండగా... ఇంటి దగ్గర కూర్చోంటే తన స్థానంలో ఇంకో డాక్టర్ వచ్చి వైద్యం అందిస్తారాని ప్రజలు కోరుతున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చె డాక్టర్ కనీసం ప్రజాల ఆరోగ్య దృష్ట్యా ఆసుపత్రి వేళలు పని చేసిన రోజులంటూ లేవు ప్రతి సోమవారం, శుక్రవారం డాక్టర్ గర్భిణి స్రీలకు సమయం ఇచ్చి గంటల తరబడి ఆసుపత్రిలో కుర్చోబెట్టారని పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధుల ప్రోత్సాహంతోనే ఇదంతా జరుగుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు పట్లూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సమయాని వచ్చి మండల ప్రజలకు వైద్య సేవలు అందించే డాక్టర్ కేటాయించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

ఆరెంజ్ బౌల్ ప్రహరీ కూల్చివేత

ప్రజాపక్షం/శామీర్‌పేట : శామీర్‌పేట మండల కేంద్రంలోని సెలబ్రిటి రిసార్ట్స్‌లోని ఆరెంజ్‌బౌల్ ప్రహరీ గోడను అక్రమంగా నిర్మించారని వచ్చిన ఫిర్యాదు మేరకు మండలాధికారులు శుక్రవారం కూల్చివేతలు చేశారు. సెలబ్రిటి విల్లా ఓనర్స్ మ్యూచ్‌వల్ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ సభ్యులు ప్రజావాణిలో చేసిన ఫిర్యాదు మేరకు ఆరెంజ్‌బౌల్ గేటుకు ఎదురుగా నిర్మించిన అక్రమ ప్రహరీ గోడను జిల్లా కలెక్టర్ ఆదేశాలతో టాస్క్‌ఫోర్స్ పోలీసుల సహాయంతో జెసిబితో అధికారులు తొలగించారు. ధ్వంసమైన రోడ్డును బాగుచేయడానికి అక్రమంగా ప్రహారీ నిర్మించిన వారే రోడ్డుకు అయ్యే నష్టపరిహారం భరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మౌనిక, గ్రామపంచాయతి సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల స్థలం కాపాడండి

ప్రజాపక్షం/దుండిగల్: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి ప్రభుత్వ పాఠశాలకు సంబంధించిన స్థ లాన్ని హెచ్ఎండబ్ల్యుఎస్‌కు సంబంధించిన అధికారులు అ క్రమంగా కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని పార్టీలకతీతంగా స్థానిక నా యకులు కార్పొరేటర్లు కో ఆప్షన్ సభ్యులు ఆరోపించారు. శుక్రవారం స్కూ ల్ ఆవరణలో హెచ్ఎమ్‌డబ్ల్యూఎస్ అధికారుల తీరును వ్యతిరేకిస్తూ వారు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు మాట్లాడుతూ.. నా లుగు ఎకరాల 20 గుంటల స్థలం ప్రభుత్వ పాఠశాలకు గతంలో కేటాయించినట్లు వారు తెలిపారు. అందులో పోలీస్ స్టేషన్‌కి కేటాయించిన స్థ లం మినహా స్థలం పాఠశాల ఆధీనంలో ఉందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ కార్పొరేషన్ ఫోర్ లీడర్ ఆగం పాండు, కౌన్సిలర్లు కాసాని సుధాకర్, కొలను వీరేందర్ రెడ్డి, బాలాజీ నాయక్ స్థానికనాయకుడు పేరెంట్స్ కమిటీసభ్యులు పాల్గొన్నారు.

నాసిరకంగా మ్యాన్‌హోల్ పనులు

ప్రజాపక్షం/దుండిగల్: కాంట్రాక్టర్ నిర్లక్తం, మున్సిపల్ వర్క్ ఇన్‌స్పెక్టర్ అవగాహన రాహిత్యంతో దుండిగల్ మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు మూన్నాళ్ల ముచ్చటగా మారుతున్నాయి. నూతన మున్సిపల్ చట్టం 2018 ప్రకారం సిసి రోడ్డు పనులు పూర్తి చేయాలంటే మొదట పాడైన మ్యా న్ హోల్స్ నిర్మాణం చేపట్టాల్సి ఉంటుంది. అనంతరం మూడు లేయర్స్‌తో కూడిన కంకర, డస్ట్ ఫీల్ చేసిన తర్వాత సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలన్న నిబంధన స్పష్టంగా ఉన్నా నిబంధనలను తుంగలో తొక్కుతూ నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణ పనులు మూన్నాళ్ల ముచ్చటగా మారుతున్నాయి. దుండిగల్ పురపాలక పరిది దుండిగల్ తండా టూలో జగదాంబ టెంపుల్ నుండి ఎల్లమ్మ టెంపుల్ వరకు సిసి రోడ్డు నిర్మాణ పనులు 23 లక్షల వ్యయంతో చేపట్టారు,ఇంతవరకు బాగానే ఉంది,కాంట్రాక్టర్ కక్కుర్తి పడి మ్యాన్ హోల్స్ సరిచేయకుండా సిసి రోడ్డు నిర్మాణం పనులు హడావుడిగా కొనసాగిస్తున్నారు. మూడు మట్టి ఇటికలు అమర్చి దాని మీద మ్యాన్ హోల్స్ పైకప్పు ఏర్పాటుచేసి సీసీ రోడ్డు నిర్మిస్తుండడంతో ఎక్కడికక్కడ మ్యాన్ హోల్స్ కుంగిపోతున్నాయి. మున్సిపల్ అధికారుల పర్యవేక్షణ లోపం ఉదాసీన వైకరితోనే అభివృద్ధి పనులు మూన్నాళ్ల ముచ్చటగా మారుతున్నాయి. ఇప్పటికైనా నాణ్యతతో కూడిన నిర్మాణాలు చేపట్టాలని తండావాసులు ఉన్నతాధికారులను వేడుకుంటున్నారు.

సాగులో ఉన్న భూములు తిరిగి ఇవ్వాలి

ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి : వికారాబాద్ మండల పరిధిలోని జైదుపల్లి గ్రామల్లో సర్వే నెంబర్ 116, 117,122, ఎకరాల లో పేదలు సాగులో ఉన్నారు. 20 23లో ప్రభుత్వం పట్టాలు ఇచ్చారు ధరణి పాస్ బుక్ లో ఉన్నవి ,ఫారెస్ట్ అధికారులు జెసిబి లు పేట్టి చుట్టూ కాలువలు తవ్వారు, రైతులు భూములకు రాకుండా అడ్డుకుంటున్నారు. ఈ ప్రభుత్వం స్పందించి సాగులో ఉన్న పేదల భూములు తిరిగి ఇవ్వాలని నేడు వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి కి ఫారెస్ట్ జిల్లా ఆఫీసుల వద్దా నిరసనలు చేసి మెమొరండలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యాదర్శి ఆర్‌మహిపాల్ జిల్లా నాయకులు సుదరశన్ సతీష్ మహిళాసంఘం అధ్యక్షురాలు అనసూయ లక్ష్మి ,అనుమామ్మ ,అనంతయ్య, అనంతయ్య, పోచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

16 తులాల బంగారం అపహరణ

ప్రజాపక్షం/ పోచారం : తాళం వేసిన ఇంట్లో 16 తు లాల బంగారు 35 తులాల వెండి అభరణాలతో పాటు లక్షా 40 వేల నగదును అపహరించుకెళ్ళిన సం ఘటన పోచారం ఐటీసీ పోలీసుస్టేషన్ శుక్రవారం చో టుచేసుకుంది. పోలీసులు బాధితురాలు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. పోచారం మున్సిపల్ పరిధి రాయల్ కుటీర్ సమీపంలో నివాసం ఉండే బిజిలి తిరుపతి సరిత దంపతులకు బీబీనగర్ మండలం రుద్రవెల్లిలో పండుల పెంపకం చేపట్టారు. కాగా ఈనెల 23 మధ్యాహ్నం ఇంటికి తాళం వేసి రుద్రవెల్లిలోని పండుల షెడ్ వద్దకు వెళ్ళి తిరిగి శుక్రవారం ఉదయం వచ్చి చూసేసరికి తాళం పగులగొట్టి ఉంది. లోపలికి లోపలికి వెళ్ళి చూసేసరికి బీరువాలోని వస్తువులన్నీ చిందరవందరగా పడి ఉన్నాయి. బీరువాలోని 16 తులాల బంగారు. 35 తులాల వెండి ఆ భరణాలతో పాటు లక్షా 40 వేల నగదును గుర్తుతెలియని దుండగులు అపహరించుకెళ్ళారు. అనంతరం పోలీసులుకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు దొంగతనం జరిగిన తీరును పరిశీలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన సేవలు

జిల్లా కలెక్టర్ గౌతం

ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి: జిల్లాలోని ప్రభుత్వ ఆస్పత్రులలో సాధారణ ప్రసవాలకు వెళ్లేలా ప్రభుత్వ ఆస్పత్రులు, ప్రాథమిక, బస్తీ దవఖానా వైద్యులు ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ గౌతం సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో వైద్య ఆరోగ్య శాఖ పనితీరుపై వైద్య అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రులలో అందుబాటులో ఉన్న వనరులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకొంటూ ప్రజల ఆరోగ్యం విషయంలో వైద్యులు, ఇతర సిబ్బంది అంకిత భావంతో తమ విధులు నిర్వహిస్తూ సేవలందించాలన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల ద్వారా సాధారణ ప్రసవాలు, సిజేరియన్ ప్రసవాలు ఏ మేరకు జరుగుతున్నాయన్న వివరాలను అడిగి తెల్సుకొని సిజేరియన్ తగ్గించాలన్నారు. జిల్లా ప్రోగ్రాం అధికారి తప్పని సరిగా ప్రభుత్వ ఆస్పత్రులను సందర్శించి సి సెక్షన్ ఆడిట్ నిర్వహించాలన్నారు. బస్తీ దవఖానాల్లో మందులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఇప్పటివరకు ఆరోగ్యశ్రీ పథకం కింద జిల్లాలో ఎన్ని కేసులకు వైద్యం అందించారన్న విషయాలను తెల్సుకొన్నారు ప్రభుత్వ పరంగా రోగులకు ఉచితంగా అందించే మందులు, వ్యాధి నిర్ధారణ పరీక్షల విషయమై ప్రజలకు అవగాహన కల్పించటం ద్వారా వాటిని అధికంగా వినియోగించుకొనేట్లు చూడాలని జిల్లా కలెక్టర్ సూచించారు. బర్త్ ప్లానింగ్, కాన్పుల సంఖ్య, ఎన్‌సిడి, టెలి కన్సల్టేషన్ సేవలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పిహెచ్‌సి సెంటర్లలలో వ్యాక్సిన్లు అందుబాటులో ఉంచాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక ఆగస్త్య, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రఘునాథస్వామి ఇతర సంబంధింత అధికారులు పాల్గొన్నారు.

విత్తనాలను ప్రభుత్వం నిర్దేశించిన ధరకే విక్రయించాలి : గోపాల్

ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి : జిల్లాలో ఎలాంటి కం పెనీ విత్తానాలైన నిర్దేశించినకంటే ఎక్కువగా విక్రయించరాదని అన్నారు. విత్తనాల విక్రయాలలో రైతులకు నకిలీ, విడ గా, గుర్తింపు పోందన పత్తి విత్తనాలను విక్రయించరదని అన్నారు. కృత్రిమ కొరత సృష్టించరదని స్టాక్ బోర్డుపై ఎప్పటికప్పుడు నిలువ వివారలను నమోదు చేయాలని అన్నారు. ప్రభుత్వ మర్గదర్శకలను అతిక్రమిస్తే లైసెన్స్ రద్దు చేయడం తో పాటు చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. రైతులు తప్పనిసారిగా గుర్తింపు పోందిన పత్తి విత్తనాలను కొనుగోలు చేయాలని లేబుల్ సం ఖ్య కాలపరిమితి తేదీ తో పాటు జిపిఏస్ సంఖ్య వంటి వివరములతో ఉన్న ప్రతి విత్తనాల ప్యాకెట్‌లను మాత్రమే అధీకృత విత్తన డీలర్ వద్ద విత్తనాలను కొనాలని గోపాల్ అన్నారు. భరత ప్రభుత్వం నిర్దేశించిన ప్రతి విత్తనాల గరిష్టధర బిజి 1కి 635 రుపాయలు ,బిజి2కి 864 రూపాయలు నిర్ధారించడం జరగిందన్నారు. జిల్లాలో విత్తన షాప్ డీలర్లు అందరు తప్పనిసారిగా రైతుల కు అమ్మిన వివరముల రైతు వారిగా రిజిస్టర్‌లో పొందుపరచాలని ,వ్యవసా య శాఖ అధికారులు తనిఖీలకు వచ్చిన తప్పనిసరిగా రిజిస్టర్లు లను తనిఖీ చేయడం జరుగుతుందని అన్నారు. గ్రామల్లో అపరిచిత వ్యక్తులు నకిలీ విత్తనాలను ,లుజ్ ప్రత్తి విత్తనాలను విక్రయిస్తున్నాట్లు తెలిసే మండల వ్యవసాయ అధికారులకు తెలియజేయాలని అన్నారు. నకిలి విత్తనలు అమ్మితే పిడియాక్ట్ కింద చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

గెరిగేంట్ పల్లిలో దారుణం

కర్రతో కొట్టి తలపై తీవ్ర దాడి చేసిన కల్లు వ్యాపారి

ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి : వికారాబాద్ మున్సిపల్ పరధిలోని గెరిగేంటుపల్లిలో పది రూపాయలు ఉన్న కల్లు సీసా ధర, పది హేనుకు పెంచిన వ్యాపారి దాత్తాత్రేయగౌడ్‌ను పెంచిన ధరపై ప్రశ్నించినందుకు గా ను శ్రీనువాస్‌పై దత్తాత్రేయ గౌడ్ అనుచరులతో కలసి శ్రీనువాస్, మరోవ్యాక్తి పై దడిచేశారు. శ్రీనువాస్‌కు తలపై, వొంటిపై తీవ్రంగా గాయాలు అయినయి. అలాగే కులం పేరుతో దౌషించి దాడిచేశారిని శ్రీనివాస్ వికారాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. శ్రీనివాస వికారాబాద్ మున్సిపల్ లో కార్మికుడిగా పని చేస్తారు అలసీపోయి కల్లు తాగడానికి వెల్తే ఇంత దారుణంఆ దాడి చేస్తారా అని అన్నారు. గెలేట్‌పల్లిలో ఒక ఈత చెట్టు లేదు అమ్మేది కల్తీ కల్లు అపై ఇందేంటని అడిగేతే అమాయకులపై దాడి చేస్తున్నారని తెలిపారు. కేసు విషయం వికారాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తుచేస్తున్నామని వికారాబాద్ పోలిస్‌లు తెలిపారు.

పారిశుద్ధ్య కార్మికులకు రక్షణ కల్పించండి

ఎటిటియుసి రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి

ప్రజాపక్షం/జగద్గిరిగుట్ట: మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిధిలోని కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కుత్బుల్లాపూర్ సర్కిల్ డిప్యూటీ ఉప కమిషనర్‌ని శుక్రవారం మున్సిపల్ స్టాప్ అండ్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్‌రెడ్డి కార్మిక నాయకులుతో కలిసి మెమొరండం ఇవ్వడం జరిగింది. ముఖ్యంగా జంట సర్కిల్లో యందు పారిశుద్ధ్య కార్మికులు విధులు పర్యవేక్షిస్తున్న ఎస్ఎఫ్ఐ లు కార్మికులను మానసికంగా, లైంగికంగా వేధింపులకు గురిచేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని, నెలవారి మామూళ్లకు అలవాటుపడి ఇవ్వని వారిపై కక్ష పూరిత చర్యలకు పూనుకుంటున్నారని, తమ పర్యవేక్షణ లేకుండానే మహిళా కార్మికులను నైట్ డ్యూటీలు చేయిస్తున్నారని, తక్షణమే వీరిపై శాఖాపరమైన చర్యలు తీసుకొని అవసరమైతే వేరే సర్కిళ్లకు బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా ప్రతినిధుల ఇండ్లలో పనిచేస్తున్నారని గతంలో ఫిర్యాదు చేయడం జరిగింది. ఎస్ఎఫ్ఐ కక్ష పూరిత చర్యలకు ఆపకపోతే కార్మికులతో పెద్ద ఎత్తున జోనల్ కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడించి పై అధికారుల దృష్టికి సమస్యను తీసుకువెళ్లి కార్మికులకు న్యాయం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ జిల్లా కార్యదర్శి శేఖర్, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు కే.స్వామి, జిల్లా కార్యదర్శి వి.శ్రీనివాసులు, రాష్ట్ర మున్సిపల్ సంగం కోశాధికారి వి.హరినాథ రావు, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

బౌరంపేట భూవివాదంలో మరో ట్విస్ట్

ప్రజాపక్షం/దుండిగల్ : భౌరంపెట్ లోని వ్యవసాయ భూమిని అమ్మనందుకు కిరాయి గుండాలతో తమపై దాడికి యత్నించిన త్రిపుర నిర్మాణ సంస్థ యజమాని సుధాకర్ రెడ్డిని, బిఆర్ఎస్ నాయకుడు మేకల వెంకటేశంను వదిలి పోలీస్‌లు మా వాళ్లపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపుతున్నారని బౌరంపేట వ్యవసాయ బాధిత మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. బౌరంపేటలోని వ్యవసాయ భూమిలో శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. బౌరంపేట గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 187, 188, 189 లో కంసమ్మ,కృష్ణారెడ్డి కుటుంబానికి 2 ఎకరాల 13 గు గుంటల తమ పుర్వీకుల నుండి సంక్రమించిన వ్యవసాయ పొలం ఉందన్నారు. మా పొలాన్ని ఎవరికి అమ్మలేదన్నారు. త్రిపుర ల్యాండ్ మార్క్ యజమాని సుధాకర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకుడు మేకల వెంకటేశం మా పొలాన్ని అమ్మాలని గత ఏడేళ్లుగా వేదిస్తూన్నారని, కార్యాలయాల చుట్టూ తిరిగి తమ పొలంలోకి ఎవరు రావద్దంటు కోర్టు నుండి ఆర్డర్ తెచుకున్నామన్నారు. అవేమి పట్టించుకోని మేకల వెంకటేశం తదితరులు పొలం అమ్మలంటూ హింసిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమవారిపై ఎస్సి, ఎస్టీ లాంటి అక్రమ కేసులు బనాయించారని, తమ వారికి రక్షణ క రువైయ్యిందని ఆందోళన వ్యక్తం చే శారు. వ్యవసాయ భూమిలోకి వ చ్చి పంట నాశనం చేయడమే కా కుండా ఎదురు తిరిగిన వాళ్లపై దాడులకు యత్నిస్తున్నారన్నారు. తరతరాలు గా తాతల నుండి సంక్రమించిన తమ భూమి పై మేకల వెంకటేశం త్రిపుర ల్యాండ్ మార్క్ సంస్థ తో కలిసి కన్నేసారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల విషయంలో చొరవ చూపి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రెండు రోజుల క్రితం జరిగిన సంఘటనలో త్రిపుర నిర్మాణ సంస్థ ఉద్యోగి ఫిర్యాదుతో బాధిత రైతులు సురేష్ రెడ్డి, మాధవ రెడ్డి తోపాటు మరో 7 గురిపై ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి దుండిగల్ పోలీస్ లు శుక్రవారం జైలుకు పంపినట్లు సమాచారం.

రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం సేకరించాలి

ప్రజాపక్షం/శామీర్‌పేట : రైతులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా ధాన్యం సేకరించాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం శామీర్‌పేట మండల కేంద్రంలోని వ్యవసాయ సహకార సంఘంలో నిర్వహిస్తున్న దాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడారు. గన్నీ బ్యాగులు అందుబాటులో ఉంటున్నాయా లేదా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతులు తీసుకవచ్చిన దాన్యాన్ని వెంటనే తూకం వేయాలని తాళు, పొట్టు అంటూ రైతులను ఇబ్బందులకు గురిచేయకూడదని సూచించారు. ఇంకా ఎంత వరకు దాన్యం వస్తుంది అనే విషయాలను సీఈవో నర్సింలును అడిగి తెలుసుకున్నారు. రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని చెప్పారు. ఆర్ఐ కుమార్, సీఈవో నర్సింలు, తదితరులు ఉన్నారు.

నిరుద్యోగులకు గ్రంథాలయలు కొండంత అండ

ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి : వికారాబాద్ జిల్లా గ్రంథాలయలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు గ్రంథాలయాలు కొండంత అండగా నిలుస్తున్నాయి. నిరుద్యోగ యువతకు అవసరమైన పుస్తకాలన్ని అందుబాటులో ఉంచుతున్నారు. వికారాబాద్ జిల్లా కేంద్రంతో పాటు మండలానికి ఒక్కటి చొప్పున 18 శాఖ గ్రంథాలయాలు అందుబాటులో ఉన్నాయి. వీటిలో 12.886మందికి సభ్యత్వ ఉంది .3.20లక్షల పుస్తకాలు ఉండగా 40వేలు పైచిలుకు పుస్తకాలు పోటీ పరీక్షలకు సంబంధించినవే నిధులకొరత కరణంగా ఆశించిన స్తాయిలో పుస్తకాల కొనుగోలు చేయడం లేదని పాఠకులు పేర్కొంటున్నారు. పోటి పరిక్షలకు రెండువేల పైచిలుకు పుస్తకాలను కొనుగోలు చేసి అందుబాటులో ఉంచారు పోటీ పరీక్షలకు అవసరమైన అన్ని రకాల పుస్తకలు ఉన్నట్లు గ్రంథాలయశాఖ పేర్కొన్నాది. నిరుద్యోగులకోసం ప్రత్యేక షెడ్లు ఏర్పాటు చేశారు. అన్ డిమాండ్ బుక్స్ పేరుతో ప్రత్యేక కార్యక్రమం అమలు చేస్తున్నామని అనంతరం పుస్తకాలను కొనుగోలు చేసి అభ్యర్థులకు అందుబాటులో ఉంచుతున్నారు. వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా గ్రంథాలయాలకు పాఠకుల తాకిడి పెరిగింది. ఇందులో ముఖ్యంగా నిరుద్యోగులు ఎక్కువగా వస్తున్నారు. అయితే సిబ్బంది కొరత సమస్యగా మారింది. వికారాబాద్ జిల్లాలో 18 గ్రంథాలయా లకు 38మంది ఉద్యోగులు అవసరం కేవలం ఏడుగురు మాత్రమే రెగ్యులర్ ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారు. మిగిలిన పోస్టులన్నీ ఖాళీ గానే ఉన్నాయి. గ్రంథాలయ సంస్థ జిల్లా సక్రటరీ సురేష్ బాబు ,మరో జిల్లాకు ఇన్‌చార్జీగా ఉన్నారు ఒక్కో ఉద్యోగి రెండు మూడు గ్రంథాలయాలకు ఇన్‌చార్జులుగా వ్యవహరిస్తున్నారు. దనిని దృష్టిలో పేట్టుకోని ప్రభుత్వం కొత్త ఉద్యోగులను నియమించాని కోరుతున్నారు. కొడంగల్ ,దౌల్తాబాద్‌లో రెండు రోజులు తెరుచుకుంటే రెండురోజులు మూతపడుతున్నాయి . ఇక్కడ కుడా ఇన్‌చార్జిలే దిక్కయ్యారు . నిరుద్యోగుల కోసం వికారాబాద్ జిల్లా గ్రంథాయలంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశం అన్నారు. పోటిపరీక్షలకు ఏ పుస్తకం కావాలి అంటే అపుస్తకం అందుబాటులో ఉంచుతున్నాం ,నిరుద్యోగ ,యువత గ్రంథాలయంను సద్వినియోగం .చేసుకోవాలని , జిల్లా గ్రంథాలయ సెక్రటరీ సురేష్‌బాబు తేలిపారు.

విత్తనాల కొనుగోలులో అప్రమత్తం

ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి: వానాకాలం సీజన్ ప్రారంభం కానున్న తరుణంలో వ్యవసాయ నిమిత్తం జిల్లాలోని రైతాంగం తమకు అవసరమయ్యే విత్తనాల కొనుగోలు విషయంలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రేఖమేరి సూచించారు. దీని కోసం తమ శాఖా పరంగా ఈ నెల 28 నుండి ఉ:7. 30 నుండి 11.30వరకు రైతులకు అవగాహనా సదస్సులు నిర్వహించనున్నామని, ఈ సదస్సుల్లో విత్తనాలు కొనుగోలు చేసే ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించనున్నామని, రైతులు పెద్ద సంఖ్యలో హాజరవ్వాలన్నారు. విత్తనాలను వ్యవసాయశాఖ అనుమతిపొందిన అధీకృత డీలర్ల వద్ద మాత్రమే కొనుగోలు చేయాలని, ప్యాకింగ్ మరియు లేబుల్ ఉన్న విత్తనాలు మాత్రమే తీసుకోవాలని, కాల పరిమితి చెల్లిన విత్తనాలను కొనుగోలు చేయవద్దని, అలాంటివి ఎక్కడైనా అమ్మకాలు చేస్తే తమ దృష్టికి తేవాలని, విత్తనాలు కొనుగోలు చేసిన సమయంలో విధిగా బిల్లులను తీసుకొని పంట కాలం పూర్తయ్యే వరకు తమ వద్ద భద్ర పరచుకోవాలని ఆమె రైతులకు సూచించారు.

ప్రజయ్‌హోమ్స్‌లో దొంగల హల్‌చల్

ప్రజాపక్షం/శామీర్‌పేట : రెండిళ్లలో భారీగా చోరికి పాల్పడిన సంఘటన శామీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం తెల్లవారు జామున చోటుచేసుకుంది. బా

క్రీడ

బౌలర్ల దెబ్బకు బెంబేలెత్తిన రాజస్థాన్..

ఫైనల్‌కు దూసుకెళ్లిన హైదరాబాద్

చెన్నై: క్వాలిఫయర్–2లో హైదరాబాద్ అదరగొట్టింది. రాజస్థాన్‌ను 36 పరుగుల తేడాతో ఓడించి ఫైనల్‌కు దూసుకెళ్లింది. దీంతో ఆదివారం కోల్‌కతాహైదరాబాద్ మధ్య తుదిసమరం జరగనుంది. తొలుత బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 175 పరుగులు చేసింది. క్లాసెన్ (50: 34 బంతుల్లో 4 సిక్స్‌లు) అర్ధశతకం చేయగా, త్రిపాఠి (37: 15 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్‌లు) దూకుడుగా ఆడాడు. హెడ్ (34: 28 బంతుల్లో 3 ఫోర్లు, ఒక సిక్స్) పరుగులు చేశాడు. అనంతరం బ్యాటింగ్ చేసిన రాజస్థాన్.. హైదరాబాద్ బౌలర్ల దెబ్బకు 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 139 పరుగులకే పరిమితం అయింది. ధ్రువ్ జురెల్ (56*: 35 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్స్‌లు) అర్ధశతకం చేయగా, యశస్వి జైస్వాల్ (42: 21 బంతుల్లో 4 ఫోర్లు, 3 సి క్స్‌లు) మెరుపులు మెరిపించాడు. కీలక సమయంలో హైదరాబాద్ బౌలర్లు షాబాజ్ అహ్మద్, అభిషేక్ శర్మ చెలరేగడంతో ఆజట్టు 79 పరుగులకే 5 వి కెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ సమయంలో జురెల్ ఆదుకోవడంతో రాజస్థాన్ ఆమాత్రం స్కోరైనా చేసింది. లేకుంటే భారీ తేడాతో చిత్తుగా ఓడిపోయేది.

వివిఎస్ లక్ష్మణ్ రూట్ ఎటు?

న్యూఢిల్లీ : టీమ్ ఇండియా కోచ్ పదవికి అప్లికేషన్ గడువు మే 27 సమీపిస్తోంది. ఈ రోల్‌కు ఎవరు దరఖాస్తు చేసుకున్నారు? ఎవరిని బిసిసిఐ ఎంపిక చేయనుందనే అంశాలపై చాలా ఊహాగానాలు ప్రచారంలో ఉన్నాయి. అయితే ఈ ఏడాది సెప్టెంబర్‌లో ఎన్‌సిఎ 'హెడ్ ఆఫ్ క్రికెట్'గా లక్ష్మణ్ పదవీ కాలం ముగుస్తుంది. దీంతో ఆ తర్వాత అతడిని బిసిసిఐ ఎలా ఉపయోగించుకుంటుందనే విషయంపై క్రికెట్ ప్రియుల్లో ఆసక్తి నెలకొంది. వాస్తవానికి ఎన్‌సిఎలో పని చేస్తున్న లక్ష్మణ్‌కు తాత్కాలిక భారత కోచ్‌గా పని చేసిన అనుభవం కూడా ఉంది. ద్రవిడ్ తర్వాత కోచ్ అయ్యే అర్హత అతనికే ఎక్కువగా ఉంది. కానీ అతడు మాత్రం ఇప్పటి వరకు పోస్ట్ కోసం దరఖాస్తు చేసుకోలేదని తెలుస్తోంది. మరోవైపు అతడి పేరు మాత్రం ఈ హెడ్ కోచ్ పదవికి బాగా ప్రచారం సాగుతోంది.

వివిఎస్ లక్ష్మణ్‌ను ఒప్పిస్తారా?

లక్ష్మణ్ ఒక వేళ దరఖాస్తు చేసుకుంటే అతనికే మొదటి ప్రయారిటీ ఇచ్చే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. బిసిసిఐ కూడా అతడినే కోరుకుంటున్నట్లు సమాచారం. బోర్డు అతడిని ఒప్పించే ప్రయత్నాలు చేస్తుందని క్రికెట్ వర్గాలు అంటున్నాయి. ఒకవేళ నిజంగానే అతడిని ఎంపిక చేసినా మే 27 నుంచి సెప్టెంబర్(ఎన్‌సిఎ హెడ్‌గా లక్ష్మణ్ పదవి కాలం ముగింపు) వరకు ఎలా మేనేజ్ చేస్తారని మరో ఆసక్తికర విషయం. అయితే లక్ష్మణ్ ఎంపికపై బిసిసిఐ మాజీ ఆఫీస్ బేరర్ మాట్లాడుతూ 'ఇది పూర్తిగా జైషాపైనే ఆధారపడి ఉంటుంది. వివిఎస్‌ను పూర్తి స్థాయిలో కాకపోయినా కనీసం ఇండియన్ సెటప్‌లో భాగమయ్యేలా చూడాలి. ఒకవేళ లక్ష్మణ్ అయినా పూర్తి సమయం పనిచేయడానికి ఇష్టపడకపోతే ఈ సంవత్సరం ఆస్ట్రేలియా, వచ్చే ఏడాది ఇంగ్లాండలో భారత్ కీలక రెడ్‌బాల్ సిరీస్‌లు ఆడేటప్పుడు సలహాదారుగా ఉండేలా కోరాలి. మరోవైపు లక్ష్మణ్‌కు ఎన్‌సిఎ పదవీకాలం ముగిసిన తర్వాత ఐపిఎల్ ఫ్రాంచైజీల నుంచి ఆఫర్లు ఎదురు చూస్తుంటాయి. ఎందుకంటే లక్ష్మణ్ కామెంటేటర్ కమ్ అనలిస్ట్‌గా కూడా సేవలు అందించగలడు' అని చెప్పాడు. కాగా, ఇటీవల ముంబయిలో మీడియా ఇంటరాక్షన్ సందర్భంగా జాతీయ జట్టుకు ఒకే ప్రధాన కోచ్ మాత్రమే ఉంటారని షా స్పష్టం చేశాడు. అయితే రెడ్‌బాల్ క్రికెట్‌లో లక్ష్మణ్‌కు ఉన్న నైపుణ్యాన్ని ఉపయోగించుకోవాలనే ఆలోచన ఉన్నట్లు కూడా పేర్కొన్నాడు.

గంభీర్ ఏకగ్రీవం అవుతాడా?

ప్రస్తుతం ఇండియా కోచ్‌గా బిసిసిఐకి ఉన్న బెస్ట్ ఆప్షన్ కోల్‌కతా నైట్ రైడర్స్ మెంటర్ గౌతమ్ గంభీర్ అని కూడా కొంతమంది అభిప్రాయపడుతున్నారు. అయితే గంభీర్‌ను ఏకగ్రీవంగా ఎంపిక చేయడంపై టీమ్ ఇండియా సీనియర్ ప్లేయర్‌లతో బిసిసిఐ సెక్రటరీ జే షా మాట్లాడారా? లేదా? అనే అంశంపై స్పష్టత లేదు.

లక్ష్మణ్ తర్వాత హెడ్ ఆఫ్ క్రికెట్ ఎవరు?

వచ్చే ఏడాది నాటికి ఎన్‌సిఎ ప్రధాన కార్యాలయం బెంగళూరు శివార్లలో మల్టిపుల్ ఫుల్ సైజ్డ్ క్రికెట్ మైదానాలు, అత్యాధునిక వ్యాయామశాల, స్విమ్మింగ్ పూల్, నివాస సముదాయంతో ఓపెన్ కానుంది. లక్ష్మణ్ ఎన్‌సిఎకు వీడ్కోలు పలికిన తర్వాత హెడ్ ఆఫ్ క్రికెట్ పదవికి గట్టి అభ్యర్థి కావాలి. లక్ష్మణ్ తర్వాత ప్రస్తుత జాతీయ జట్టు బ్యాటింగ్ కోచ్ విక్రమ్ రాథోర్‌ను పరిశీలిస్తారని తెలుస్తోంది. రాథోర్ ప్రస్తుతం ఎన్‌సిఎలో బ్యాటింగ్ కోచ్‌గా ఉన్నాడు. నాలుగు సంవత్సరాలు జాతీయ సెలెక్టర్‌గా కూడా పని చేశాడు. గత ఐదు సంవత్సరాలుగా జాతీయ జట్టుతోనే ఉన్నాడు. అయితే అతడి పదవీకాలం కూడా వచ్చే నెల టి20 ప్రపంచ కప్‌తో ముగుస్తుంది.

మిథాలీతో నా పెళ్లి అని రాశారు: శిఖర్ ధావన్

న్యూఢిల్లీ : తనపై వచ్చిన వదంతుల గురించి టీమ్‌ఇండియా క్రికెటర్ శిఖర్ ధావన్ తాజాగా పంచుకున్నాడు. ఒకానొక సమయంలో ఓ మహిళా క్రికెటర్‌తో తన పెళ్లి గురించి కొంతమంది ప్రచారం చేశారని చెప్పాడు. 'ధావన్ కరేంగే' షోలో మాట్లాడుతూ గబ్బర్ నాటి సంగతులను గుర్తుచేసుకున్నాడు. ''నాపై అనేక ప్రచారాలు వచ్చాయి. నేను మహిళా క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్‌ను పెళ్లి చేసుకోబోతున్నట్లు కూడా వదంతులు వచ్చాయి'' అని తెలిపాడు. ఆస్ట్రేలియాకు చెందిన బాక్సర్ ఆయేషా ముఖర్జీని ధావన్ 2012లో వివాహం చేసుకున్నాడు. వీరికి ఓ కుమారుడున్నారు. మనస్పర్థలు రావడంతో కొంతకాలం దూరంగా ఉన్న వీరు తాము విడిపోతున్నట్లు 2021లో ప్రకటించారు. ఈ క్రమంలోనే తన భార్య మానసికంగా వేధిస్తోందని ఆరోపిస్తూ.. ధావన్ దిల్లీలోని ఫ్యామిలీ కోర్టులో విడాకుల కోసం దరఖాస్తు చేసుకున్నాడు. గతేడాది వీరికి విడాకులు మంజూరయ్యాయి. అయితే, తాము విడిపోతున్నట్లు ధావన్ ప్రకటించిన తర్వాత కొన్నాళ్లకు అతడి పెళ్లిపై ఊహాగానాలు వచ్చాయి. ప్రముఖ మహిళా క్రికెటర్‌తో ఆయన ప్రేమాయణం సాగిస్తున్నట్లు వార్తలు చక్కర్లు కొట్టాయి. అప్పట్లో దీనిపై ధావన్ గానీ, మిథాలీ గానీ స్పందించలేదు.

రీల్

నాగార్జున హ్యాట్రిక్ ప్రాజెక్ట్

మన టాలీవుడ్ సీనియర్ హీరోస్ లో ఆల్ టైం మన్మథుడు అక్కినేని నాగార్జున కూడా ఒకరు. మరి రీసెంట్ గానే ఫ్యామిలీ ఎంటర్టైనర్ నా సామిరంగ తో సాలిడ్ హిట్ అందుకున్న తాను నెక్స్ట్ ఇంట్రెస్టింగ్ సినిమాలు చేస్తున్నారు. వాటిలో తమిళ హీరో ధనుష్ తో కుబేర అనే మల్టీస్టారర్ కూడా చేస్తున్నారు. అయితే ఈ చిత్రం తర్వాత తన నుంచి ఓ సాలిడ్ మాస్ చిత్రం పడబోతున్నట్టుగా లేటెస్ట్ బజ్ ఒకటి వినిపిస్తుంది. దీని ప్రకారం మరోసారి అక్కినేని నాగార్జున అలాగే మాస్ దర్శకుడు పూరి జగన్నాథ్ ల కాంబినేషన్ పడబోతోంది అని వినిపిస్తుంది. మరి వీరి నుంచి వచ్చిన శివమణి, సూపర్ చిత్రాలు టాలీవుడ్ లో మంచి ట్రెండ్ సెట్ చేసాయి. మళ్ళీ ఫైనల్ గా ఇన్నేళ్ల తర్వాత హ్యాట్రిక్ ప్రాజెక్ట్ ఈ క్రేజీ కాంబినేషన్ నుంచి పడబోతోంది అంటూ రూమర్స్ మొదలయ్యాయి. మరి ఇందులో ఎంతవరకు నిజముందో కాలమే నిర్ణయించాలి. ప్రస్తుతం పూరీ అయితే డబుల్ ఇస్మార్ట్ సినిమాతో బిజీగా ఉన్నాడు.

'డబుల్ ఇస్మార్ట్' మరో నిర్మాత ఛార్మి

ప్రస్తుతం ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని హీరోగా కావ్య థాపర్ హీరోయిన్ గా మాస్ దర్శకుడు పూరి జగన్నాథ్ తెరకెక్కిస్తున్న భారీ చిత్రం డబుల్ ఇస్మార్ట్ కోసం అందరికీ తెలిసిందే. మరి ఈ చిత్రానికి పూరి దర్శకత్వంతో పాటుగా నిర్మాతగా కూడా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. మరి ఈ తనతో పాటుగా ఛార్మి కూడా మరో నిర్మాతగా చేస్తుంది. అయితే ఈమె లేటెస్ట్ గా తనకి గిఫ్ట్ గా వచ్చిన రెండు కుక్క పిల్లలు ఫొటోస్ షేర్ చేసి ఆనందం వ్యక్తం చేసింది. అయితే తన పెట్స్‌కి ఆమె పెట్టిన పేర్లు మాత్రం మంచి వింతగా ఉన్నాయి. ఆ రెండిట్లో ఒకదానికి 'ఐటెం రాజా' అలాగే ఇంకోదానికి 'బంగారం' అని పూరి మార్క్ పేర్లనే పెట్టారు. అలాగే వాటికి తమ పూరి కనెక్ట్స్ ఫ్యామిలీలోకి వెల్కమ్ చెబుతున్నామని తెలిపింది. ఇక మరో పక్క డబుల్ ఇస్మార్ట్ షూటింగ్ ఇప్పుడు భారీ షెడ్యూల్ శరవేగంగా కంప్లీట్ అవుతుండగా మేకర్స్ ఈ ఏడాదిలోనే పాన్ ఇండియా రిలీజ్ కి తీసుకొచ్చే సన్నాహాలు చేస్తున్నారు.

బెల్లంకొండ శ్రీనివాస్ 'టైసన్ నాయుడు' షెడ్యూల్ రాజస్థాన్‌లో ప్రారంభం

ప్రామెసింగ్ యంగ్ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ కథానాయకుడిగా సాగర్ కె చంద్ర దర్శకత్వంలో రూపొందుతున్న యూనిక్ యాక్షన్ ఎంటర్టైనర్ను 14 రీల్స్ ప్లస్ నిర్మిస్తోంది. బెల్లంకొండ శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా రివిల్ చేసిన ఈ సినిమా టైటిల్ 'టైసన్ నాయుడు' గ్లింప్స్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది.ఈరోజు, మేకర్స్ రాజస్థాన్లో సినిమాకు కీలకమైన 2 వారాల షెడ్యూల్ను ప్రారంభించారు. స్టన్ శివ పర్యవేక్షణలో రాజస్థాన్ కోటలలో పది రాత్రులు సినిమాకు సంబంధించిన బ్రెత్ టేబెత్ యాక్షన్ బ్లాక్ను టీమ్ షూట్ చేస్తోంది. ఇది సినిమాలో మెయిన్ హైలైట్లలో ఒకటి. ఈ 2 వారాల లెన్త్ షెడ్యూల్లో మేకర్స్ కొంత టాకీ పార్ట్ కూడా షూట్ చేయనున్నారు. ఈ సబ్జెక్టులు టీమ్ సూపర్ కాన్ఫిడెంట్గా ఉండటంతో రాజీపడకుండా సినిమాను రూపొందిస్తున్నారు. గ్లింప్స్లో చూపిన విధంగా, బెల్లంకొండ సినిమాలో మాస్ లుక్లో ఉన్నారు. పోలీస్ గా మునుపెన్నడూ చూడని యాక్షన్ ప్యాక్ క్యారెక్టర్ లో ప్రెజెంట్ చేస్తున్నారు సాగర్ కె చంద్ర. టాప్ టెక్నీషియన్లు ఈ సినిమాకు పని చేస్తున్నారు. ముఖేష్ జ్ఞానేష్/అనిత్ డీవోపీ వ్యవహరిస్తుండగా, సెన్సేషనల్ కంపోజర్ భీమ్స్ సిసిరోలియో సంగీతాన్ని అందిస్తున్నారు. ఈ చిత్రానికి కోటగిరి వెంకటేశ్వరరావు ఎడిటర్గా, అవినాష్ కొల్లా ఆర్ట్ డైరెక్టర్లుగా వ్యవహరిస్తున్నారు. స్టన్ శివ, విజయ్, వెంకట్, రియల్ సతీష్ సినిమా యాక్షన్ పార్ట్ను పర్యవేక్షిస్తున్నారు.

'ఇండియా' అధికారంలోకి రావడం కల: మోదీ

శిమ్లా/నహాన్: దేశాభివద్ధికి పాటుపడే వారికే ప్రజల మద్దతు ఎప్పుడూ ఉంటుందని ప్రధాని మోదీ ఉద్ఘాటించారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన శుక్రవారం హిమాచల్ ప్రదేశ్‌లో పర్యటించారు. శిమ్లా సభలో మోదీ మాట్లాడుతూ... 'హిమాచల్‌లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ రాష్ట్రాభివద్ధిని పట్టించుకోవట్లేదు. వారికెప్పుడు వారసత్వ రాజకీయాలు, అవినీతి, అక్రమాలు చేయడంపైనే ధ్యాస ఉంటుంది. శిమ్లాకు రావడం నాకు ఎప్పుడూ ప్రత్యేకమే. అభివద్ధి జరగాలనుకునే వారు తప్పకుండా బీజేపీకి మద్దతు ఇస్తారు. లోక్ సభ ఎన్నికల్లో గతంతో పోల్చితే ఎక్కువ స్థానాల్లోనే బీజేపీ గెలుపొందుతుంది. ప్రతిపక్ష ఇండియా కూటమి ఎన్ని కుట్రలు చేసినా వారు అధికారంలోకి రావడం కల. కూటమి అధికారంలోకి వస్తే ఏడాదికో ప్రధాని మారుతారు' అని మోదీ అన్నారు. సిర్మౌర్ జిల్లా నహాన్‌లో జరిగిన ఎన్నికల సభలో ప్రధాని ప్రసంగిస్తూ... స్టాఫ్ సెలక్షన్ కమిషన్‌ను మూసివేసినందుకు హిమాచల్ ప్రదేశ్‌లోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం ''తాలాబాజ్ సర్కార్'' అంటూ విమర్శించారు. అయోధ్య లోని రామ మందిరానికి 'తాలా' (తాళం) వేయాలని కూడా ఆ పార్టీ భావిస్తోందని ఆరోపించారు. షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీలు), షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీలు), ఇతర వెనుకబడిన తరగతుల (ఓబీసీలు) రిజర్వేషన్లను లాక్కొని ముస్లింలకు ఇవ్వడానికి కుట్ర జరుగుతోందని పేర్కొన్నారు. కర్నాటకలో కాంగ్రెస్ ఇప్పటికే ఆపని చేసిందన్నారు. అగ్రవర్ణాల్లోనూ పేదలు ఉన్నారని... అందుకే తమ ప్రభుత్వం వారికి 10 శాతం కోటా కల్పించిందని, ఏ ఇతర కులం వారి రిజర్వేషన్లు లాక్కోలేదన్నారు. నహాన్‌గానీ, సిర్మౌర్‌గానీ తనకు కొత్త కాదు కానీ నహాన్‌లో ఇంతటి భారీ జనసందోహాన్ని ఎప్పుడూ చూడలేదు కాబట్టి నేటి వాతావరణం కొత్తగా ఉందన్నారు. 'నేను బీజేపీని మూడవసారి అధికారంలోకి తెచ్చేందుకు మీ ఆశీర్వాదం కోసం ఇక్కడకు వచ్చాను. నా కోసం లేదా నా కుటుంబం కోసం కాదు. అభివద్ధి చెందిన దేశం, అభివద్ధి చెందిన హిమాచల్ కోసం' అని ఆయన అన్నారు. హిమాచల్ ప్రదేశ్ ప్రజలు సరిహద్దు వెంబడి జీవిస్తున్నారని, వారికి బలమైన దేశం విలువ తెలుసునని మోదీ అన్నారు. 'మీకు ఎలాంటి హాని జరగనివ్వమని నేను మీకు భరోసా ఇస్తున్నాను' మోదీ తెలిపారు. కేవలం దాని ఓటు బ్యాంకును ప్రసన్నం చేసుకోడానికే కాంగ్రెస్ అయోధ్యలో రామమందిర ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాన్ని బహిష్కరించిందని... లోక్‌సభ ఎన్నికల్లో ఆ పార్టీ గెలిస్తే అయోధ్య లోని రామమందిరానికి తాళం వేసి రామ్‌లల్లాను మళ్లీ టెంట్‌లోకి మార్చేందుకు కుట్ర జరుగుతోందని కాంగ్రెస్ అగ్రనేత సన్నిహితుడు చెప్పినట్లు మోదీ ఆరోపించారు.

కేజ్రీవాల్ సహాయకుడు

బిభవ్‌కు నాలుగు రోజులు కస్టడీ

న్యూఢిల్లీ : ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సహాయకుడు బిభవ్ కుమార్‌కు ఢిల్లీ కోర్టు శుక్రవారంనాడు నాలుగు రోజులు జ్యుడీషియల్ కస్టడీ విధించింది. ఆమ్ ఆద్మీపార్టీ రాజ్యసభ సభ్యురాలు స్వాతీ మలివాల్‌పై దాడి కేసులో బిభవ్ కుమార్‌కు ఈ కస్టడీ విధించారు. కేజ్రీవాల్‌కు బిభవ్ కుమార్ వ్యక్తిగత సహాయకుడు. ఈనెల 13న కేజ్రీవాల్ అధికార నివాసం వద్దకు స్వాతి మలివాల్ వెళ్ళినప్పుడు ఆమెపై దాడి జరిగింది. ఈ కేసులోబిభవ్‌ను కోర్టు జ్యుడీషియల్ కస్టడీకి పంపింది. ఆయనను ఈనెల 18న పోలీసులు అరెస్టు చేశారు.

బంగ్లాదేశ్ ఎంపిని ముక్కలుగా నరికి...

కోల్‌కతాలో పలుచోట్ల విసిరేశారు!

కోల్‌కతా : చికిత్సపేరుతో కోల్‌కతా వచ్చి పది రోజులుగా కనిపించకుండా పోయిన బంగ్లాదేశ్ అవామీలీగ్ పార్టీ ఎంపి అన్వరుల్ అజీమ్ అన్వర్ దారుణహత్యకు గురయ్యాక పోలీస్ విచారణలో భయంకరమైన వాస్తవాలు వెల్లడయ్యాయి. ఇద్దరు వ్యక్తులు ఆయనను చంపి ముక్కలు చేసి క్యారీ బ్యాగుల్లో పెట్టి తీసుకుపోయారు. ఈ కేసులో అరెస్టు అయిన ఒక వ్యక్తి చెప్పిన సమాచారం ప్రకారం ఎంపి అన్వర్‌ను చర్మం ఒలిచి మాంసం కోసి ముక్కలుగా చేసి ఎవరూ గుర్తుపట్టకుండా చిన్న చిన్న ముక్కలను క్యారీ బ్యాగుల్లో వేసి కోల్‌కతా నగరంలో అనేకచోట్ల వెదజల్లేశారు. ఆయన సిలాస్తి రెహ్మాన్ అనే ఒక మహిళ ఉచ్చులో చిక్కుకుని హత్యకు గురైనట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఆమెను బంగ్లాదేశ్ పోలీసులు ఢాకాలో అదుపవులోకి తీసుకున్నారు. ఈ కేసులో అపార్ట్‌మెంట్ బయట ఉన్న సి సి టివిని పోలీసులు పరిశీలించారు. దాని ఆధారంగా చూడగా ఇద్దరు వ్యక్తులు ఎంపి బసచేసిన కోల్‌కతా న్యూ టౌన్‌లోని అపార్ట్‌మెంట్ నుండి పెద్ద సూట్‌కేసుతోనూ, అనేక క్యారీబ్యాగ్‌లు పట్టుకుని వెళ్ళిపోయినట్లు కనిపించింది. మే 15,17 తేదీలలో ఇద్దరు వ్యక్తులు, ఒక మహిళ ఈ అపార్ట్‌మెంటు లోపలికీ బయటకూ వెళ్ళారుగానీ, ఆ ఎంపీ మాత్రం అపార్ట్‌మెంట్ లోంచి బయటకు రాలేదు. సదరు ఎంపి హానీ ట్రాప్‌లో (ఒక ప్రయోజనంకోసం ఆడవాళ్ళను ఎరగావేయడం)లో పడ్డాడని పోలీసులు భావిస్తున్నారు. కేసు దర్యాప్తు ముమ్మరంగా జరుగుతోంది. బంగ్లాదేశ్ నుండి కోల్‌కతాకు వచ్చిన రెండు రోజుల తర్వాత ఆయన జాడ తెలియకుండా పోయారు. బంగ్లాదేశ్ నుండి అక్రమంగా కోల్‌కతాకు వలస వచ్చిన జీహద్ హౌలాదర్ అనేవ్యక్తిని ఈ కేసులో అరెస్టు చేశారు. అతడు చెప్పిన సమాచారం పోలీసులను దిగ్భ్రాంత పరచింది. ఎంపిని హత్య చేసిన ముక్కలుముక్కలుగా కోసి అనేక క్యారీ బ్యాగ్స్‌లో వేసుకుని వేరు వేరు చోట్ల వాటిని విసిరేశారు. ఈ హత్యను రెండు దేశాల ప్రభుత్వాలు చాలా తీవ్రంగా పరిగణిస్తున్నాయి. మే 12వ తేదీన ఎంపి అన్వర్ కోల్‌కతాలో బారానగర్‌లో పరిచయస్థుడైన గోపాల్ బిశ్వాస్ ఇంట్లో దిగారు. డాక్టర్ అపాయింట్‌మెంట్ కోసం ఆయన మే 13న బయటకు వెళ్ళారు. ఎంతకూ రాలేదు. అత్యవసరంగా ఢిల్లీ వెళ్ళానని వాట్సాప్ మెసేజ్‌లు వచ్చాయి. 17వ తేదీ వరకూ ఆయన నుండి తర్వాత కమ్యూనికేషన్ లేదు. దాంతో గోపాల్ బిశ్వాస్ 18వ తేదీన పోలీసులకు ఫిర్యాదు చేశారు.

అదానీ బొగ్గు దిగుమతి కేసుపై సిజెఐకి 21 అంతర్జాతీయ సంఘాల విజ్ఞప్తి

న్యూఢిల్లీ : ఎక్కువ ధరకు నాసిరకం బొగ్గు దిగుమతులపై అదానీగ్రూపు సంస్థలకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో అపరిష్కృతంగా ఉన్న కేసును సత్వరం, శరవేగంగా పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకకోవాలని కనీసం 21 అంతర్జాతీయ సంస్థలు భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్‌కు లిఖితపూర్వక విజ్ఞప్తి చేశాయి. అదానీ గ్రూపు సంస్థలు ఇండోనేసియా నుండి దిగుమతి చేసుకున్న బొగ్గుకు చాలా ఎక్కువ ఖరీదు కట్టారన్న ఆరోపణలపై సుప్రీం కోర్టు పిటిషన్ దాఖలైంది ఈ పిటిషన్ చాలాకాలంగా అపరిష్కృతంగా ఉండిపోయింది. ఈ కేసును శరవేగంగా పరిష్కరించాలని 21 అంతర్జాతీయ సంస్థలూ శుక్రవారంనాడు లిఖిత విజ్ఞప్తి చేశాయి. చాలా నాసిరకం బొగ్గును ఎక్కువ ధరకు అదానీ గ్రూపు 2013లో కొనుగోలు చేసిన మోసాన్ని ప్రస్తావించిన జార్జి సోరోస్ మద్దతుగల ఆర్గనైజ్డ్ క్రైమ్–కరప్షన్ రిపోర్టింగ్ ప్రాజెక్టు (ఓసిసిఆర్‌పి) నుండి తీసుకున్న పత్రాలను ఉటంకిస్తూ, లండన్ కేంద్రంగా పనిచేసే ''ఫైనాన్సియల్ టైమ్స్'' ఒక నివేదిక వెలువరించిన పూర్వరంగంలో ఈ 21 అంతర్జాతీయ సంస్థలూ సిజెఐకి లేఖ రాశాయి. తమిళనాడుకు చెందిన 'టాంజెడ్‌కో'తో చేసిన లావాదేవీలలో అదానీ గ్రూపు అత్యంత ఖరీదైన నాణ్యతాప్రమాణాలతో ఉండే ఇంధనంతో సమానంగా నాసిరకం బొగ్గు ధర నిర్ణయించిందన్న సాక్ష్యాధారాలను 'ఫైనాన్సియల్ ఎక్స్‌ప్రెస్' తన నివేదికలో సమకూర్చిందని ఈ సంస్థలు తమ లేఖలో భారత ప్రధాన న్యాయమూర్తికి తెలియజేశాయి. ఆస్ట్రేలియా సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ జస్టిస్, బ్యాంక్ ట్రాక్, బాబ్ బ్రౌన్ ఫౌండేషన్, కల్చరల్ అన్‌స్టెయిన్డ్, ఎకో, ఎక్స్‌టింక్షన్ రెబెల్లియన్, ఫ్రెండ్స్ ఆఫ్ ద ఎర్త్ ఆస్ట్రేలియా, లండన్ మైనింగ్ నెట్‌వర్క్, మాక్ కే కన్జర్వేషన్ గ్రూప్, మార్కెట్ ఫోర్సెస్, మనీ రెబెల్లియన్, మూవ్ బియాండ్ కోల్, సీనియర్స్ ఫర్ క్లైమేట్ యాక్షన్ నౌ, స్టాండ్ ఎర్త్, స్టాప్ అదానీ, సన్‌రైజ్ మూమెంట్, ట్రిప్పింగ్ పాయింట్, టాక్సిక్ బాండ్స్, ట్రాన్‌పరెన్సీ ఇంటర్నేషనల్ ఆస్ట్రేలియా, డబ్ల్యు అండ్ జె నగన యార్బైన్ కల్చరల్ కస్టోడియన్స్, క్వీన్స్‌లాండ్ కన్జర్వేషన్ కౌన్సిల్ అనే సంస్థలు ఈ లేఖరాశాయి. అదేసమయంలో అదానీ గ్రూపు ఈ ఆరోపణలను తిరస్కరించింది. ఈ వార్తాకథనం ప్రతిపక్షంలో ఉన్న నాయకులు రాహుల్‌గాంధీని ఉటంకించిందనీ, ఈ విషయంపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ దర్యాప్తు జరపాలని ఆయన డిమాండ్ చేశారని పేర్కొంది. అదానీ గ్రూపు తరపున ఒక అధికార ప్రతినిధి మాట్లాడుతూ, ఈ బొగ్గు క్వాలిటీపై లోడింగ్ చేసే చోట, దిగుమతి చేసేచోటా, అదేవిధంగా తమిళనాడు టాన్‌జెడ్‌కో అధికారులు, కస్టమ్స్ అధికారులవద్ద కూడా తనిఖీలు జరుగుతాయన్నారు.

అన్నిచోట్లా ఓడే పార్టీకి 400 సీట్లు ఎలా?

ప్రధాని '400 పార్' నినాదం హాస్యాస్పదం

కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే

కలబురగి (కర్నాటక): లోక్‌సభ ఎన్నికల్లో నాలుగు వందలకు పైగా స్థానాలు గెలవబోతున్నామన్న ప్రధాని నరేంద్రమోదీ వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. తన పార్టీ అన్ని చోట్లా ఓడిపోతుంటే... మోదీ 400 సీట్లకు పైగా గెలుస్తామనే నినాదాన్ని ఎలా లేవనెత్తారని ఖర్గే ఆశ్చర్యం వెలిబుచ్చారు. లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమి మెజారిటీ స్థానాలు కైవసం చేసుకోవడం ఖాయమని పునరుద్ఘాటించారు. శుక్రవారం ఆయన తన స్వస్థలం కలబురగిలో మీడియా ప్రతినిధుతో మాట్లాడారు. ఇప్పటివరకు జరిగిన ఎన్నికల్లో ఇండియా కూటమికి అనుకూలంగా ప్రజలు స్పందించారన్నారు. ఇవి ప్రజలకు, ప్రధాని మోదీకి మధ్య జరుగుతున్న ఎన్నికలని చెబుతూ... ప్రత్యేకించి ధరల పెరుగుదల, అధిక నిరుద్యోగం కారణంగా ప్రజలు తీవ్ర నిరాశ, నిస్పృహలోకి వెళ్లిపోయారన్నారు. బిజెపి పాలనలో ప్రజాస్వామ్యం, భారత రాజ్యాంగంపై పెద్ద దాడి జరుగుతోందని కాంగ్రెస్ అధ్యక్షుడు అన్నారు. స్వయంప్రతిపత్తి కలిగిన దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తూ బిజెపి నిరంకుశంగా పరిపాలన సాగిస్తోందన్నారు. దీంతో ప్రజలు కలత చెందారని... కాషాయ పార్టీకి ఎన్నికల్లో గుణపాఠం నేర్పబోతున్నారని, ఇండియా కూటమికి మద్దతునిస్తున్నారని ఆయన చెప్పారు. అందుకే ఇండియా కూటమికి మెజారిటీ వచ్చే అన్ని అవకాశాలు ఉన్నాయన్నారు. బిజెపిని అధికారంలోకి రాకుండా అడ్డుకునే సత్తా ఇండియా కూటమికి ఉందని ఖర్గే అన్నారు. ప్రజలు జూన్ 4 వరకు వేచి ఉండాలని, ఎన్నికల ఫలితాల ఆధారంగా తదుపరి కార్యాచరణను నిర్ణయిస్తామని ఒక ప్రశ్నకు సమాధానంగా ఆయన బదులిచ్చారు. ఇండియా కూటమికి ఎన్ని సీట్లు వస్తాయని అడగ్గా... కచ్చితమైన సంఖ్యను చెప్పలేనని ఖర్గే అన్నారు. గత ఎన్నికలతో పోలిస్తే బిజెపి మాత్రం అన్ని రాష్ట్రాల్లో సీట్లు కోల్పోతోందన్నారు. అన్ని చోట్లా ఓడిపోతుంటే (బిజెపి) 400 సీట్లకు పైగా వస్తుందని ప్రధాని నరేంద్ర మోదీకి ఎలా తెలిసింది? ఆయన ప్రశ్నించారు. 'ఉదాహరణకు కర్నాటకలో మాకు ఒక సీటు వచ్చింది (2019లో). ఇప్పుడు మాకు ఒకటి లేదా అంతకంటే ఎక్కువ సీట్లు లభిస్తాయో లేదో మీరు మాకు చెప్పాలి. కాంగ్రెస్ నాలుగు సీట్లు గెలుస్తుందని ప్రహ్లాద్ జోషి అన్నారు. ఇది మా పెరుగుద కాదా? వారి తగ్గుదల కాదా?' అ